ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

9-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 9 పేజీలు: 12 వెల: 6.50


5 జిల్లాలకు కేన్సర్ కేర్ సెంటర్లు 3లో

నాకు స్ఫూర్తి ప్రదాత మన్మోహన్‌జీ: ప్రధాని 9లో






# సాగుకు సోలార్ విద్యుత్తు



- ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం
- 10వేల మె.వా ప్లాంట్ల ఏర్పాటు
- ఉత్పత్తికి ముందుకు వస్తున్న జాతీయ, అంతర్జాతీయ సంస్థలు

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగానికి అవసరమైన విద్యుత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏపీలో భారీ సూర్యరశ్మి ఆధారిత సోలార్ ఎనర్జీ ఉత్పాదక ప్లాంట్లును ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా 10వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేస్తుంది. అంతేకాకుండా జాతీయ,అంతర్జాతీయ స్థాయి ఉత్పాదక పరిశ్రమలకు రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశం కల్పిస్తుంది. ఆ దిశలో ముందుకు వస్తున్న పలు కంపెనీలతో ఒప్పందదాలు చేసుకుంది. దీంతో పాటు గాలి ఆధారిత విద్యుత్తు ఉత్పాదక ప్రాజెక్టుల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తుంది. ప్రభుత్వం వ్యవసాయరంగానికి తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును నిరాటంకంగా అందజేస్తోంది. ఈ క్రమంలో విద్యుత్తు ఉత్పతికి అవసరమైన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్ ప్రకటించారు. ఇదే సందర్భంలో డోమెస్టిక్ అవసరాలకు విద్యుత్తు అందించడానికి ప్రత్యామ్నయ మార్గాలను వినియోగించుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దు తామని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. విద్యుత్తు సరఫరాతో పాటుగా వ్యవసాయరంగానికి పలు సదుపాయాలు, రైతులకు అవసరతలకు అనుగుణంగా చర్యలు తీసుకుం టున్నామన్నారు. రైతు భరోసాకేంద్రాలతో పాటుగా వారికి మార్కెటింగ్, యాంత్రీకరణ అంశాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రైతులం దరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు. ఉచిత విద్యుత్తు, మోటార్లు బిగింపు, రైతులకు అవగాహన తదితరంశాలపై సిఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యో గులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు. మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాల న్నారు. వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రంచేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కూడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు,.ఆ తరువాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు. ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారంపడ దన్నారు. ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఆ మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పోస్ట ర్లు తప్పని సరిగా ప్రదర్శించాలనా న్నరు. నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్ధమయ్యే విధంగా చెప్పాలన్నారు. ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ, మండల, డివిజన్. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు >>2



గురువారం అసెంబ్లీ ఎదుట టిడిపి సభ్యుల ఆందోళన దృశ్యం


## ఉద్యోగులు, మహిళా రక్షణ కోసం అసెంబ్లీ వద్ద టిడిపి సభ్యుల ఆందోళన

### చివరి రోజు సమావేశాలను బహిష్కరించిన టిడిపి

**విజయవాడ, ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** నిరుద్యోగ సమస్యల పరిష్కారం, మహిళలకు రక్షణ కల్పించాలంటూ గురువారం తెలుగుదేశం ఎంఎల్ఎలు, ఎంఎల్సీలు అసెంబ్లీ ఎదుట ఆందోళన చేసారు. సచివాలయం అగ్నిమాపక కేంద్రం వద్ద వారు ఈ ఆందోళన చేసారు. ఉపాధి లేక నిరుద్యోగులు ఆకలికేకలు, రక్షణ లేక మహిళల ఆర్తనాదాలుఅంటూ వారు ప్లకార్డులు ప్రదర్శించారు. జాబ్ క్యాలెండరు హామీ ఏమైందని ప్రశ్నిస్తూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా టిడిపి ఎపి విభాగం అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రానికి వైకాంగ్రెస్‌పార్టీ రూపంలో పట్టిన శని నేటితో వదిలిపోతుం దన్నారు. గత అయిదేళ్లుగా చేసిన ప్రతి చట్టం రాష్ట్ర వినాశనం కోసమేనన్నారు. యాత్ర-2 సినిమా కోసం అసెంబ్లీని రెండుగంటలు వాయిదా వేయడం దారుణమన్నారు. నిరుద్యోగ సమస్య ఎపి లోనేఅత్యధికంగాఉందన్నారు. రాష్ట్రంలో >>2

## అసెంబ్లీ నిరవధిక వాయిదా 2లో

# పొత్తు కుదిరినట్లేనా?




### ఢిల్లీలో బిజెపి అగ్రనేతలతో చర్చలు జరిపి వచ్చిన చంద్రబాబు
### పవన్ కూడా ఢిల్లీ పయనం!
### సీట్ల పంపకంపై తేలని లెక్కలు

**విజయవాడ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాజకీయ పరిణాలు వేగంగా మారుతున్నాయి. అధికార పార్టీపై జనసేన, టిడిపి కలిసి పొత్తులో వెళ్లానకుంటున్నాయి. అయితే తమతో పాటు బిజెపి కుడా కలిసి వస్తే మరింత శక్తివంతంగా వైకాంగ్రెస్ ఢీకొన కలగవనే అభిప్రాయానికి ఆ పార్టీలు వచ్చాయి. ఈ క్రమంలో చంద్రబాబు బుధవారం ఢిల్లీ వెళ్లారు అక్కడ అర్ధరాత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాను ఆయన అర్ధగంట పాటు కలుసుకున్నారు.

ఈ భేటీకి జనసేన నేత పవన్ మార్గం సుగమం చేసారంటున్నారు. బిజెపితో కలిసి వచ్చే ఎన్నికల్లో ముందుకు వెళ్లాలనే అభిప్రాయాన్ని నడ్డాకు వివరించారు. ఆ పార్టీ అడిగిన ఎంపి సీట్లు ఇస్తామని వారు ఆయనకు చెప్పినట్లు సామాజిక మాధ్యమాల కథనాలు తప్పించి ఏమీ జరిగిందనే వాస్తవం వెల్లడి కాలేదు. అయితే చంద్రబాబు పట్ల తీవ్ర వ్యతిరేకత్తో ఉన్న మోడీతో సంప్రదించి విషయం వెల్లడిస్తామని, త్వరలో మరో సారి భేటీ అవుదామని నడ్డా అన్నారంటున్నారు.

ఇదంతా బుధవారం జరిగిన విషయంకాగా చంద్రబాబు గురువారం సాయంత్రం వరకు టిడిపి పార్లమెంటు సభ్యులుతో అంతర్గత సమావేశమయ్యారు. ఒక దశలో ఆయన మనం జనసేనతో కలిసే ముందుకు వెళ్లాల్సివస్తుందని వ్యాఖ్యానించినట్లు సమాచారం.. ఈ క్రమంలో ఈ సాయంత్రం హైదారాబాద్ వచ్చిన చంద్రబాబు పవన్ కలుస్తారంటున్నారు. ఢిల్లీ అంశాలు విన్న తరువాత పవన్ బిజెపి నేతలతో సంప్రదింపులకు ఢిల్లీ వెళ్తారనే ప్రచారం జరుగుతుంది. ఇక బిజెపితో పొత్తుల చర్చలో ఎంపీ, ఎంఎల్ఏ సీట్లు విషయంలో అమిత్‌షా, నడ్డా భేటీ కాలేదంటున్నారు.

## వైఎస్ షర్మిలకు భద్రత పెంపు

### భద్రతా ప్రమాణాల మేరకే పెంచాం: జిల్లా ఎస్పీ

**కడప క్రైం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల అభ్యర్ధన మేరకు రాష్ట్ర డిజిపి ఉత్తర్వుల ప్రకారం ఆమెకు భద్రతను పెంచినట్లు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పేర్కొన్నారు. ప్రస్తుతం షర్మిలకు ఉన్న 1 ప్లస్ 1 సెక్యూరిటీ నుంచి 2 ప్లస్ 2గా పెంచడం జరిగిందని ఎస్పీ ఒకప్రకటనలో తెలిపారు. భద్రతా ప్రమాణాల నిబంధ >>2

## రాజ్యసభకు వైఎస్సార్సీ అభ్యర్థులు



సిఎం జగన్‌తో రాజ్యసభ అధికార పార్టీ అభ్యర్థులు

**విజయవాడ.ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ నుంచి పోటీ చేసే పార్టీ రాజ్యసభ అభ్యర్ధులను వైకాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది. సుదీర్ఘ కసరత్తు >>2

## నేడు ప్రధాని మోడీతో సిఎం జగన్ కీలక భేటీ 2లో

# ఇచ్ఛాపురం నుంచి 'శంఖారావం'

### ప్రభుత్వం తీరుపై 11 నుంచి లోకేష్ పర్యటన
### రోజుకు 3 నియోజకవర్గాల్లో కేడర్‌తో సమావేశాలు

**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వం పాలన తీరును ఖండిస్తూ 'యువగళం' చేపట్టిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 11 నుంచి శంఖారావం పేరతోమరో యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు.. రానున్న ఎన్నికలకు పార్టీ కేడర్‌ను కార్యోన్ముఖులను చేసే లక్ష్యంతో ఈసారి లోకేష్ పర్యటన సాగనుంది.. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభం కానున్న శంఖారావం యాత్ర ప్రతిరోజు 3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగనుందని పార్టీ అధిష్ఠానంపేర్కొంది. 11 రోజులపాటు 31 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ఈయాత్ర సాగుతుందని తెలిపారు.. వార్డు స్థాయి నుంచి నియోజకవర్గస్థాయి వరకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో రానున్న ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలు, దోపిడీ విధానాలను ప్రజల్లో ఎండగడటారని తెలిపారు.. అదే సమయంలో వివిధ వర్గాలకు భరోసా కల్పిస్తూ అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాలపై ప్రజలను చైతన్య వంతం చేయటం, రానున్న ఎన్నికల్లో అధికారపార్టీ తీరుపై ఏవిధంగా ఎదుర్కోవాలనే అంశాలపై లోకేష్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు. నిర్ణీత రూట్ మ్యాప్ ప్రకారం ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం లోకేష్ ఆయా నియోజకవర్గ కేంద్రాలకువెళ్లి కేడర్‌తో సమావేశమవు >>2






గురువారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఆచార్య ప్రభుపాదజీకి పుష్పాంజలి ఘటిస్తున్న ప్రధాని మోడీ

# అసెంబ్లీ నిరవధిక వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాలు గురువారం నిరవధికంగా వాయిదా పడ్డాయి.ప్రస్తుత ప్రభుత్వంలో చివరి అసెంబ్లీ సమావేశాలుగా అభిప్రాయపడుతున్న ఈ సమావేశాలు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కీలకంగా సాగాయి. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాల్లో చివరి రోజున ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తో పాటు 9 ప్రాధాన్యత్తో కూడిన బిల్లులను వాయిదా వేసారు.ఆఖరి రోజు సమావేశంలో తెలుగుదేశం పార్టీ నిరుద్యోగ సమస్య,మహిళలకు భద్రతపై స్పీకరు తమ్మినేని సీతారామ్‌ను వాయిదా తీర్మానాన్ని కోరారు.అందుకు స్పీకరు తమ్మినేని సీతారామ్ అంగీకరించక పోవడంతో టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి గందరగోళం చేసారు.ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాలను కొద్ది సేపు వాయిదా వేసారు.ఈ క్రమంలో ప్రభుత్వ విధానాలు పూర్తి ప్రజా వ్యతిరేక విధానాల నశించాలంటూ నినాదాలు చేసారు.ఈ రోజు అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజు అని వారు వ్యాఖ్యానించారు.సభ తిరిగి ప్రారంభమైన తరువాత అసెంబ్లీలో పలు అంశాలపై చర్చ జరిగింది. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేసారన్నారు. మేం మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చామన్నారు. హామీలు నెరవేర్చని చంద్రబాబును వామ పక్షాలు ఎందుకు ప్రశ్నించలేదన్నారు.నిరుద్యోగభృతిపై చేతులెత్తేసిన చంద్రబాబును ఎందుకు ప్రశ్నించ లేదన్నారు. మేంచేసిన అప్పులతో సంక్షేమం పథకాలు అందించామన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులు ఎక్కడికి పోయాయి.గత ప్రభుత్వం చేసిన అప్పులతో ప్రజలకు ఏ మంచి పనైనా జరిగిందా? అప్పులపై టిడిపి గ్లోబెల్స్ ప్రచారం చేస్తోందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులతో పోలిస్తే మేంచేసింది తక్కువేనన్నారు. సమావేశంలో ప్రైవేటు యూనివర్శిటీ సవరణ బిల్లుకి అసెంబ్లీ ఆమోదం తెలిపింది.ఎన్నికల నేపథ్యంలో 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ నుంచి ఏప్రిల్- జూలై వరకు నాలుగునెలలపాటు వ్యయానికి రూ.88,215 కోట్లు పద్దును అసెంబ్లీ ఆమోదానికి ప్రతిపాదించారు. దీనికి ఆమోదం తెలుపునుంది.ఆర్జేయేకూటి విశ్వవిద్యాలయం సవరణ బిల్లు. ఎపి అసైన్డ్ భూముల సవరణ బిల్లు, ప్రభుత్వ సేవలలో నియామకాల క్రమబద్ధీకరణ, సిబ్బంది తీరు,వేతన వ్యవస్థ, హేతు బద్ధీకరణ సవరణ బిల్లులకి సభలో ఆమోదం లభించింది.సమావేశం ప్రారంభ అధికార,విపక్షాల నాయకులు స్పీకరు తమ్మినేని సీతారామ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## భద్రత పెంపు

>> నల మేరకు భద్రత కల్పించడం జరిగిందన్నారు. ఎవరైనా వ్యక్తుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని వారికి గన్‌మెన్లను కేటాయించాలని ఇంటలిజెన్స్ విభాగం వారు ఇచ్చే నివేదిక మేరకు గన్‌మెన్లను కేటాయించడం జరుగుతుందని వివరించారు. కాగా షర్మిల రెండు రోజుల క్రితం తనకు భద్రత కల్పించాలని బహిరంగంగానే డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో షర్మిల రాష్ట్ర వ్యాప్తంగా పిసిసి అధ్యక్షురాలుహోదాలో పర్యటిస్తున్నారు. దీంతో స్థానికంగా ప్రోటోకాల్ అంశాలను పరిగణలోకి తీసుకొని భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు భద్రత పెంచినట్లు ఎస్‌పి వెల్లడించారు.

# సాగుకు సోలార్ విద్యుత్తు

>> ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలకు ముఖ్యంగా రైతులకు మెసెజ్ క్లియరుగా ఉండాలన్నారు.ఎక్కడా అపోహలకు అవకాశం ఇవ్వకూడదన్నారు. ట్రాన్స్ ఫార్మర్లు, మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. రైతులు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కల్పించాలన్నారు.అదే విధంగా కెపాసిటర్లు కూడా ఐఎస్ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.వ్యవసాయరంగానికి అపరిమితంగా నిధులు కేటాయించే దిశలో ఎపి ప్రభుత్వం కీలక కార్యచరణ చేపట్టింది.పంటల సాగుకు పెట్టుబడిని పెట్టడంతో పాటు,వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వమే గిట్టుబాటు ధరను కల్పిస్తోంది.ఆ దిశలో రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడిని మూడు విడుతల అందిస్తు ప్రభుత్వం ఆర్బీకేల ద్వారా పలు సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వచ్చింది.ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలకా సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు.చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తుకు ఇబ్బందిలేకుండా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు, మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు. ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది. అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు.గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా ఈ విషయమై అధికారులు నిరంతరం దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో గాలి ఆధారితంగా విద్యుత్తు ఉత్పత్తి చేసే దిశలోను చర్యలు ముందుకు సాగుతాయని తెలిపారు.రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయాలు ఉండాలన్నదనే ప్రభుత్వ లక్ష్యమని సీఎం జగన్ స్పష్టం చేసారు.

# నేడు ప్రధాని మోడీతో సిఎం జగన్ కీలక భేటీ

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ భారత ప్రధాని నరేంద్రమోడీతో నేడు సమావేశం కానున్నారు.ఇందు కోసం సిఎం జగన్ గురువారం సాయంత్రం విజయవాడ విమానాశ్రయం నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.ఈ రాత్రికి ఢిల్లీ జనపథ్‌లోని తన నివాసగృహంలో ఆయన బసచేస్తారు.పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులతో ఆయన సమావేశమవుతారు.రేపు అంట శుక్రవారం ఉదయం 10గంటల తరువాత ఆయన ప్రధాని నరేంద్రమోడీని కలుసుకుంటారు.ఆ మేరకు ఆయనకు ప్రధాని అపాయింట్‌మెంట్ ఇచ్చినట్లు సమాచారం.

ప్రధానితో భేటీలో ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా,స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల, పోలవరం నిధులు త్వరిగతిన విడుదలకు ఆదేశాలు,పోలవరం ప్రాజెక్టు పూర్తి నిర్మాణ వ్యయంకు సంబంధించిన ఆమోదం,కేంద్ర జలశక్తి శాఖ పరిశీలనలో ఉన్న అంశాల పరిశీలన,2014 జూన్ నుంచి 2017 జూన్ వరకు తెలంగాణా రాష్ట్రానికి సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించిన బకాయిల క్లియరెన్స్, కేంద్రవాటా నుంచి ఏపీకి రావాల్సిన చెల్లింపులు. జాతీయ ఆహర భద్రతాచట్టంకింద ఆంధ్రప్రదేశ్ ఎక్కువ కేటాయింపులు,ఎపీ కన్నా ఆర్థికంగా ముందు వరుసలో ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక,గుజరాత్ రాష్ట్రాలకు సమానంగా వాటా. దీని వలన రాష్ట్రంలో 56లక్షల కుటుంబాలకు కేంద్రం రేషన్ దక్కే అవకాశం,విభజన సమయంలో ఇచ్చిన హామీలు,కొత్త జిల్లాలో ఏర్పాటవుతున్న వైద్యకళాశాలలు, ఎపీఎండీసీ కింద ఏర్పడే ఉక్కు ప్లాంట్‌కు ముడిఖనిజం ఇచ్చే విధంగా కేంద్ర గనుల శాఖకు ఆదేశాలు, ఏపీ పౌరసరఫరా శాఖ దీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న రాయితీల పరిష్కారం తదితరంశాలపై సీఎం జగన్ చర్చించే అవకాశం ఉంది.

## రాష్ట్రంలో టిడిపి- జనసేన- బిజెపి పొత్తుల పంచాయితీ

**విజయవాడ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో టిడిపి -జనసేన- బిజెపి సీట్ల సర్దుబాటు అంశం కీలకదశకు చేరుకుంది. నిన్న బిజెపి పెద్దలతో చంద్రబాబు జరిపిన చర్చల ప్రతిపాదనలను ఆపార్టీ నేతలు పవన్ కల్యాణ్ ముందు ఉంచే అవకాశం ఉంది.పొత్తులో భాగంగా బిజెపికి,జనసేనకు కలిపి తాను 30 అసెంబ్లీ సీట్లు,6 పార్లమెంటు సీట్లు ఇవ్వగలనని కమలనాధులకు చంద్రబాబు చెప్పినట్లు సామాజిక మాధ్యమాల కథనం,బిజెపి రాష్ట్రచీఫ్ పురందేశ్వరి ఈ విషయం తమకు తెలియనట్లు వ్యాఖ్యానించారు.మాజీ సుజనా చౌదరి పొత్తు ఒక్క పట్టాన తెలే అంశం కాదని పరోక్షంగా స్పష్టం చేసారు.ఈ ప్రతిపాదనలపైనే పవన్ కల్యాణ్‌తో బిజెపి హైకమాండ్ చర్చించే అవకాశం ఉంది.

## సభ్యుల ఆందోళన

>> నిరుద్యోగం, మహిళల భద్రత ప్రధాన సమస్యలుగా ఉన్నాయన్నారు. 27వేల ఖాళీలతో మెగా డిఎస్సీ ఇస్తామని యువతను మోసగించారని మండిపడ్డారు.కౌరవ సభను మళ్లీ గౌరవ సభగా మారుస్తామని చెప్పారు.శాసనసభను సైతం గత అయిదేళ్లుగా వైఎస్సార్సీ కార్యాలయంగా నడిపారన్నారు.భారతీయ జనతా పార్టీ కాళ్లపై పడటం, మొక్కడం వైఎస్సార్సీ సంస్కృతి అన్నారు. తెలుగుదేశానికి ఆ అవసరం లేదని అచ్చెన్నాయుడు అన్నారు. అనేక కేసుల్లో ఏ1 ముద్దాయిగా జగనే అలా చేస్తారంటూ దుయ్యబట్టారు.వైకాంగ్రెస్ చంద్రబాబు,అమిత్‌షాలపై పెట్టిన ఫేక్‌పోస్టులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పిలుపు మేరకే తమ అధినేత చంద్రబాబు ఢిల్లీ వెళ్లారని స్పష్టం చేసారు. చంద్రబాబు దేనిపైన ఏకపక్ష నిర్ణయం తీసుకోరన్నారు. అక్కడి పరిణామాలపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటారన్నారు. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా,అది రాష్ట్ర ప్రయోజనాల కోసమేనన్నారు. నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ అసెంబ్లీ చివరిరోజు సమావేశాలను బ్లాక్‌డేగా అభివర్ణించారు. అందుకే బహిష్కరించామన్నారు.

## వైఎస్సార్సీ అభ్యర్థులు

>> అనంతరం సిఎం జగన్ వీరిని ఎంపిక చేసారు. వైవీ సుబ్బారెడ్డి, గొల్లబాబురావు, మేడా రఘునాథ్‌రెడ్డిలను రాజ్యసభకు పోటీ చేసే అభ్యర్థులుగా వైకాంగ్రెస్‌పార్టీ అధికారికంగా వెల్లడించింది.ఈ నెల 27న రాజ్యసభ ఎంపీలకు పోలింగ్ జరుగుతుంది. నేటి నుంచి రాజ్యసభకు పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్లు స్వీకరిస్తారు.ఇక రాజ్యసభకు అభ్యర్థులుగా ఎన్నికయిన ముగ్గురు వైవీ సుబ్బారెడ్డి, గొల్లబాబురావు.మేడా రఘునాథ్ రెడ్డిలను సిఎం జగన్ అభినందించారు.వారు గురువారం మధ్యాహ్నం జగన్‌ను కలుసుకుని తమను అభ్యర్థులుగా ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ముగ్గురు విజయం ఖాయమని సిఎం జగన్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభలో ప్రస్తుతంఉన్న సంఖ్యాబలంతో మూడుస్థానాలను అధికార వైఎస్సార్సీ గెలుచుకునే అవకాశం ఉంది. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా భంగపాటు తప్పదు అన్నారు. రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయింది.నేటి నుంచి నామినేషన్‌ను స్వీకరిస్తారు. వీటిని అసెంబ్లీ కార్యదర్శికి అందించాల్సి ఉంది. ప్రస్తుత అసెంబ్లీలో అధికారికంగా వైకాంగ్రెస్‌కు 151,తెలుగుదేశంకు 22,జనసేనకు1,ఖాళీగా 1 ఉన్నాయి.

## కోడి కత్తి కేసు నిందితుడు శ్రీనివాస్‌కు బెయిల్

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** కోడికత్తి కేసులో నిందితుడిగా ఉన్న జనిపల్లి శ్రీనివాస్ బెయిల్ లభించింది.అతడికి హైకోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ..25వేల పూచీకత్తుతో రెండూ ష్యూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. ప్రతి ఆదివారం ముమ్మిడివరం పిఎస్‌లో హాజరు కావాలని స్పష్టంచేసింది. కేసుగురించి మీడియాతో మాట్లాడవద్దని శ్రీనివాస్‌ను హైకోర్టు ఆదేశించింది.2018 అక్టోబర్25న విశాఖ విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్షనేతగా ఉన్న నేటి సీఎం జగన్‌పై దాడికేసులో శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేసారు.ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ నిందితుడు ఎన్ఐఎ కోర్టులో పిటిషన్ దాఖలు చేసాడు. న్యాయస్థానం నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించాడు,దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది.జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పకుండా విచారణ ప్రక్రియ ఆలస్యం అయ్యేలా చేస్తున్నారని, దీంతో నిందితుడు జైలులోనే మగ్గుతున్నాడని పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. హత్యాయత్నం కేసులో ఆరోపణ ఎదుర్కొంటున్న వ్యక్తి ఇంతకాలం జైల్లో ఉంచడం సరికాదని కోర్టుకు వివరించారు. వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం ఇటీవల తీర్పును రిజర్వు చేసింది,ఇక ఇప్పుడు కోడి కత్తి శ్రీనివాస్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

SINGAM NOIL VIOLET THURSDAY
DrawDate on:08/02/24

DAY - SINGAM SERIES Dr No:225 | DAY - NOIL SERIES Dr No:225

1st Prize Rs.100000/- 339257 | 1st Prize Rs.100000/- 323180
2nd Prize Rs.7000/- 63064 | 2nd Prize Rs.7000/- 27180
3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/-
[illegible]

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:08/02/24

DAY - ROSA SERIES Dr No:225 | DAY - DEAR SERIES Dr No:225

1st Prize Rs.100000/- 203381 | 1st Prize Rs.100000/- 873412
2nd Prize Rs.7000/- 19553 | 2nd Prize Rs.7000/- 94152
3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/-
[illegible]

TANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:08/02/24
[illegible]

MALLAIKAM MANI GAME THURSDAY
DrawDate on:08/02/24
[illegible]

KUBERAN VISHNU FIRE THURSDAY
DrawDate on:08/02/24
[illegible]

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:08/02/24
[illegible]



గురువారం పార్లమెంటు భవనంవద్ద ఎదురుపడిన రక్షణమంత్రి రాజ్‌నాథ్, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## 'శంఖారావం'

>> తారు. 58 నెలలుగా ఉత్తరాంధ్రలో ప్రభుత్వ విధ్వంసం, ఆయా నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి అధికారంలోకి వచ్చాక చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో చర్చిస్తారని తెలిపారు. శంఖారావం యాత్ర సందర్భంగా, వైఎస్సార్సీ పాలనలో తప్పుడు కేసులు, వేధింపులకు గురైనకార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలకు లోకేష్ భరోస్తా కల్పిస్తారని తెలిపారు. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో యువగళం పాదయాత్ర కొనసాగకపోవటంతో ఆ ప్రాంత ప్రజలు, కార్యకర్తలకు భరోసా కల్పించేందుకు శంఖారావం పేరుతో నియోజవర్గాల వారీగా పర్యటనలుచేస్తారని తెలిపారు.. శంఖారావం మొదటి మూడు రోజుల వివరాలు ఇలా ఉన్నాయి. 11న ఇచ్ఛాపురం, పలాస,టెకనకలి, 12న నరసన్నపేట, శ్రీకాకుళం, ఆముదాలవలస, 13న పాతపట్నం, పాలకొండ, కురుపాం నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరగనుంది.

# ఓ వర్సిటీ కులపతిగా సిఎం

### చట్ట సవరణ చేసిన ప్రభుత్వం

**విజయవాడ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్‌లో ఓ యునివర్సిటీకి ముఖ్యమంత్రి చాన్సలర్‌గా వ్యవహరించేలా చట్టానికి సవరణలు చేశారు. రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్‌జీయూకేటీ) ఛాన్సలర్‌గా సీఎం వ్యవహరించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లుకు బుధవారం అసెంబ్లీ ఆమోదం తెలిపింది. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. యూనివర్సిటీలకు సాధారణంగా గవర్నర్లు కులపతులుగా వ్యవహరిస్తారన్న విషయం తెలిసిందే. అయితే, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో అక్కడి గవర్నర్లు, ప్రభుత్వాలకూ మధ్య విభేధాలు తలెత్తడంతో అన్ని వర్సిటీలకు సిఎంలే ఛాన్సలర్లుగా ఉండేలా చట్టానికి సవరణలు చేశారు. ఏపీలో ట్రిపుల్ ఐటీల కోసం ఏర్పాటు చేసిన ఆర్‌జీయూకేటీకి ముఖ్యమంత్రి కులపతిగా ఉండేలా చట్టాన్ని సవరించారు.

### సిఎం పాలనలో దేవాదాయ, ధర్మాదాయ శాఖలో

# విప్లవాత్మక మార్పులు

### ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో దేవదాయ,ధర్మాదాయ శాఖలో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకుని వచ్చారు.,ఇవి దేవదాయ శాఖలో ఒక సువర్ణాధ్యాయం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రికొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు.వెలగపూడి సచివాలయంలో మంత్రి ఛాంబరులో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.గడిచిన ఐదేళ్ళ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సమర్ధవంతంగా జరిగిందని,అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరిందని అన్నారు.ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేసిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శించడం భాదాకరమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అనేక దేవాలయాలను కూల్చేయగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వాటిన్నంటిని పునరుద్ధరించడమే కాకుండా 4500 కొత్త ఆలయాలను నిర్మించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1600కోట్ల వ్యయంతో ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు.శ్రీశైలం దేవాలయంలో భక్తులకు సౌకర్యం కల్పించే దిశగా సాలమండపాలు నిర్మాణాలను త్వరలో ప్రారంభించనున్నామని తెలిపారు.విజయవాడలో ఇటీవల జరిగిన మహాలక్ష్మి యజ్ఞం ఫలితంగా కేంద్రం నుంచి నిధులు వరదల్లా పారాయన్నారు.2018 వరకు 1621 దేవాలయాలకు మాత్రమే ధూపదీప నైవేధ్యాల సౌకర్యం ఉందేదని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10వేల దేవాలయాల వరకు ధూపదీప నైవేధ్యాలు జరిగేలా నిర్ణయం తీసుకున్నామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 09-02-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, బహుళపక్షం
చతుర్దశి ఉ.8.03, అమావాస్య తె.4.28
శ్రవణం రా.11.28, వ.రా.2.59- తె.4.24
దు.ఉ.9.04-9.50
2) మ.12.53-1.39, ధనిష్ఠ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** విలువైన డాక్యుమెంట్స్ వస్తువులు భద్రపరిచే విషయంలో మెళకువలు అవసరం.

**వృషభం :** మానసికమైన స్థలం లేక గృహాల కొనుగోలు రాదాపూగా కాయమవుతుంది.

**మిథునం :** వాయిదా చెల్లింపులను క్రమపద్ధతిలో సక్రమంగా చెల్లించగలుగుతారు.

**కర్కాటకం :** కుటుంబ బాధ్యతలను నిర్లక్ష్యం చేయరు. నూతన ఋణ ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**సింహం :** వృత్తి ఉద్యోగాల పరంగా అనుకూల ఫలితాలను సాధించగలుగుతారు.

**కన్య :** ప్రణాళికలను అమలు చేయడంలో పూర్తి స్థాయి విజయాన్ని సాధిస్తారు.

**తుల :** విదేశాలకు వెళ్ళాలనే ఆలోచనలు బలపడతాయి. ఆదాయపరంగా లోటు ఉండదు.

**వృశ్చికం :** కుటుంబ సభ్యులు మీకు అండగా నిలుస్తారు. వృత్తి ఉద్యోగాల పరంగా మీ స్థాయి పెరుగుతుంది.

**ధనుస్సు :** ఏది ఏమైనా చెప్పుకోదగిన స్థాయిలో ఇబ్బందులు మాత్రం ఏర్పడవు.

**మకరం :** వస్తు వాహన వాడించే సూచనలున్నాయి. మీ ఆలోచనలకు కార్యరూపాన్ని ఇస్తారు.

**కుంభం :** సంతాన క్షేమము మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. కొత్తకొత్త ఆలోచనలు చేస్తారు.

**మీనం :** ఆదాయానికిచ్చిన ప్రాముఖ్యత ఆరోగ్యానికి ఇవ్వరు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి మరుగంటి శివజ్యోతి, హైదరాబాద్

# ప్రజాస్వామ్య వ్యతిరేక చీకటి జిఒలు

- సినిమా కోసం సభ వాయిదా సిగ్గుచేటు
- అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ తంతు అపహాస్యం
- ప్రజాస్వామ్య విరుద్ధ ఘటనలకు వేదికగా శాసనసభ
- టిడిపి సభ్యుల ధ్వజం
- అసెంబ్లీ ఆవరణలో పలు జిఒల నకళ్లు దహనం



ఉదయం 9.10 గంటల సమయంలో కూడ అధికార పార్టీ ఎమ్మెల్యేలు సభకు రాలేదని చెబుతున్న అచ్చెన్నాయుడు



**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** కేవలం సినిమా కోసం సభను వాయిదా వేయటం సరైన పద్ధతికాదని నిరసిస్తూ టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గురువారం శాసను సభను బహిష్కరించారు.. వైకాపాప్రభుత్వం అయిదేళ్లలో తీసుకొచ్చిన జీవోలన్నీ ప్రజాస్వామ్య వ్యతిరేక జీవోలంటూ దుయ్యబట్టారు, ఈసందర్బంగా ప్రభుత్వం చేసిన పలు జీవో నకళ్లను అసెంబ్లీ ప్రాంగణంలో టిడిపి సభ్యులు దహనం చేశారు.. ఈసందర్భంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఉదయం 9 గంటలకు సభ ప్రారంభమవుతుందని చెప్పి,. చివరకు సరిపడా సభ్యుల కోరం లేక సభను వాయిదా వేశారని అన్నారు. యాత్ర 2 సినిమా కోసం శాసనసభను వాయిదా వేయించటం జగన్‌రెడ్డికే చెల్లిందన్నారు. చివరి అసెంబ్లీ సమావేశాలను, బడ్జెట్ తతంగాన్ని వైకాపా ప్రభుత్వం అపహాస్యం చేసిందన్నారు. ఉదయం టిడిపి చేసిన నిరసనలో ఈ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పు బట్టామన్నారు. శాసన సభ ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందనిచెప్పారని, కానీ 9.15 వరకు సభలో కోరం లేకపోవటంతో సభను వాయిదా వేశారన్నారు. నేడుయాత్ర2 సినిఆ విడుదల అవుతోందని చెప్పి, జగన్‌రెడ్డి కోరిక మేరకు స్పీకర్ సభను వాయిదా వేశారన్నారు. తిరిగి 11 గంటల వరకు సభను సమావేశ పర్చలేదన్నారు. అందుకే టిడిపి శాసన సభాపక్షం ప్రభుత్వం తీరుపై తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేస్తూ సభ్యులందరం బయటకు రావటం జరిగిందని తెలిపారు. పేదల బతుకులు బాగు చేయటం గురించి, సామాన్య ప్రజల జీవన స్థితిగతుల గురించి, మహిళలు, యువత, రైతుల సంక్షేమం గురించి ఒక్కచట్టం కూడ ఈ ప్రభుత్వం తీసుకురాలేదన్నారు. అందుకే బడ్జెట్ సమాశాల చివరి రోజున ఈప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజావ్యతిరేక చీకటి జీవోల కాపీలను దహనం చేశామని తెలిపారు.

ప్రజాస్వామ్య విరుద్ధ ఘటనలకు వేదికగా శాసనసభ: టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు.

బూతులు తిట్టటం, దాడులు చేయటం, మహిళల గౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని కించపరచటం, ప్రతిపక్ష సభ్యుల గొంతు నొక్కటం వంటి ప్రజాస్వామ్య విరుద్ధ ఘటనలకు వేదికగా శాసనసభను వైకాపా ప్రభుత్వం నిలిపిందని టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచినేటి వరకు ప్రజాస్వామ్య చరిత్రలో ఉమ్మడి రాష్ట్రంలోగానీ, విభజనానంతర రాష్ట్రంలో కానీ శాసనసభ జరిగిన తీరు ఒకెత్తయితే, 4ఏళ్ల 10 నెలల జగన్‌రెడ్డి దుర్మార్గపు పాలనలో జరిగింది ఒక ఎత్తని అన్నారు. జగన్ పాలనలో శాససభ నిర్వహించిన రోజులన్నీ బ్లాక్‌డేస్ అనేచెప్పాలన్నారు. నిండు సభ సాక్షిగా వైకాపా సభ్యులతో ప్రతిపక్ష సభ్యులపై దాడులుచేయించిందన్నారు. ఈసభలోనే , వైకాపా ఎమ్మెల్యేలు మంత్రులు బూతులతో ప్రతిపక్ష సభ్యులపై విరిచుకుపడ్డారన్నారు.. ఈసభలోనే ప్రజస్వామ్యంలో అధికారపక్షానికి, ప్రతిపక్షానికి సమాన అవకాశం ఇవ్వాల్సిన తరుణంలో ప్రతిపక్ష సభ్యులు నోరెతనతకుండా వారి గొంతులు నొక్కేసిందన్నారు.. ఈసభలోనే మహిళ ఆత్మాభిమానాన్ని, గౌరవాన్ని కించపరిచేలా జగన్‌రెడ్డి ప్రభుత్వం ఈ శాసనసభను కౌరవసభగా మార్చిందన్నారు. ఇలాంటి అనేక దుశ్చర్యలకు ప్రజాస్వామ్య హనన చర్యలకు వేదికగా నిలిచిన ఈసభలో చేసిన అనేక ప్రజావ్యతిరేక చట్టాలకు సంబంధించిన జీవోలను తగలబెట్టామన్నారు. జీఓనెంబర్లు 2430, 217, 159, 98, 99, 96, 22, 464, 90, 512కు సంబంధించి కాపీలను దహనం చేశామన్నారు. ఇలాంటి చీకటి జీవోలను ఈ ఐదేళ్లలో జగన్‌రెడ్డి ప్రభుత్వం 240కు పైగా తీసుకొచ్చిందన్నారు. రాష్ట్ర శాసనసభను జగన్‌రెడ్డి కౌరవ సభగా మార్చారని నిలదీశారు.. చంద్రబాబు -పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో గౌరవసభగా మారాకే తిరిగి టిడిపి సభ్యులందరం, సభలో అడుగుపెడతామని రామానాయుడు పేర్కొన్నారు వైకాపా సభ్యులకు సినిమాలే ముఖ్యమయ్యాయి: ఎమ్మెల్యే డోలా

**బాలవీరాంజనేయస్వామి:** తెలుగు మహిళల్ని కించపరిచి, వారి ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని రోడ్డున పడేసిన ఈ శాసనసభ కార్యకలాపాలు నేటితో ముగిశాయని ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి అన్నారు.. సభలోనిసభ్యులపై చరిత్రలో మొదటిసారి భౌతిక దాడులు జరిగాయన్నారు.. ఈసభలోనే స్పీకర్‌కు మైక్ ఇవ్వకుండా సభానిర్వహణకు స్పీకర్‌కు అధికారం లేకుండా చేసిందన్నారు.

ఈసభలోనే చివరకు కోరం లేక ఆలస్యంగా సభ ప్రారంభమైంది కూడ ఇక్కడే అన్నారు. సభకు రాకుండా వైకాపా సభ్యులు సినిమాలకు వెళ్లటాన్ని ఏమనాలి? అని నిలదీశారు.. ప్రజల బాధలు, రాష్ట్ర సమస్యల కంటే ఈసిఎంకు ,వైకాపా సభ్యులకు సినిమాలే ముఖ్యమయ్యాయని అన్నారు.

## రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు: ఎంపి సిఎం రమేష్

- టిడిపి, బిజెపి పొత్తుపై సంచలన వ్యాఖ్యలు

**విజయవాడ ఫిబ్రవరి 08 ప్రభాతవార్త ప్రతినిధి** :కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో టీడీపీ అధినేత చంద్రబాబు భేటీ కావడంతో ఏపీ రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి. పాత మిత్రులు మళ్లీ ఒకటి కాబోతున్నారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్ స్పందిస్తూ. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరని అన్నారు. త్వరలోనే ఏపీలో పొత్తులపై పూర్తి క్లారిటీ వస్తుందని చెప్పారు. అమిత్ షాను తాను కలిసినప్పుడు కూడా ఏపీ రాజకీయాలు చర్చకు వచ్చాయని సీఎం రమేశ్ తెలిపారు. ఏపీలో సీఎం జగన్ ను గద్దె దింపేందుకు ప్రజలు కంకణం కట్టుకున్నారని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా ఏపీకి మేలు జరగాలంటే. బీజేపీ అధికారంలోకి రావాలని అన్నారు. ప్రజలకు మేలు చేసే చట్టాలు చేసేందుకు గతంలో కేంద్ర ప్రభుత్వానికి టీడీపీ మద్దతుగా నిలిచిందని మోదీ ప్రభుత్వం మంచి పనులు చేసిందని,పార్టీ ఆదేశిస్తే లోక్ సభ కు పోటీ చేసేందుకు తాను సిద్ధమని చెప్పారు.

## సమస్యకు సమ్మె పరిష్కారం కాదు : హైకోర్టు


**విజయవాడ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం, అనుబంధ పిటిషన్లపై అతికించేందుకు తెచ్చిన రూ.20 వెల్ఫేర్ స్టాంప్, తదితర అంశాలపై రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు విధులను బహిష్కరించి సమ్మె చేయడంపై హైకోర్టు తీవ్ర అభ్యంతరం తెలిపింది. సమస్యలకు సమ్మె పరిష్కారం కాదని, న్యాయస్థానాల్లో పోరాడాలని వ్యాఖ్యానించింది. సమ్మె విరమింప జేసేందుకు ఇప్పటి వరకు ఏమి చర్యలు తీసుకున్నారని ఏపీ బార్ కౌన్సిల్ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ను ప్రశ్నించింది. చర్చలు జరిపి సమ్మె విరమింపచేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. అప్పటికి విరమించకపోతే సంబంధిత న్యాయవాదులపై ఏం చర్యలు తీసుకున్నారో తెలపాలంది. సమ్మె పేరుతో వ్యవస్థను స్తంభింపజేయడం సరికాదంది. వ్యవస్థను నడిపించాల్సిన బాధ్యత తమపై ఉందని. వ్యాఖ్యానించింది. టైటిలింగ్ చట్టం విషయంలో న్యాయవాదుల ప్రయోజనాలను కాపాడుతూ ఇప్పటికే మధ్యంతర ఉత్తర్వులిచ్చామని గుర్తుచేసింది. వివరాలతో కౌంటర్ వేసేందుకు విచారణను ఈ నెల 14కు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ ఆర్ రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. కోర్టు విధులు బహిష్కరించడానికి వీల్లేదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా రాష్ట్రంలోని వివిధ బార్ అసోసియేషన్లు విధులకు దూరంగా ఉండాలంటూ తీర్మానం చేయడాన్ని సవాల్ చేస్తూ న్యాయవాది తాండవ యోగేశ్ హైకోర్టులో పిల్ వేశారు. బుధవారం జరిగిన విచారణలో వాదనలు వినిపిస్తూ నాలుగు నెలలుగా దిగువ కోర్టుల్లో న్యాయవాదులు సమ్మె చేస్తున్నారని తెలిపారు. వివిధ కోర్టుల్లో 8.64లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని. సమ్మె వల్ల కొంతమంది న్యాయవాదులు, కక్షిదారులు తీవ్ర ఇబ్బందులకు గుదవుతన్నారని తెలిపారు. ధర్మాసనం స్పందిసూనత సమ్మెను విరమింపచేసేందుకు ఏం చర్యలు తీసుకున్నారని ఏపీ బార్ కౌన్సిల్ తరపు న్యాయవాది జి వెంకటరెడ్డిని ప్రశ్నించింది. పలుమార్లు సర్క్యులర్ పంపి సమ్మెను విరమించాలని కోరినట్లు ఆయన బదులిచ్చారు. చర్చలు జరపగా ఏకాభిప్రాయం కుదరలేదన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తరపున న్యాయవాది కుంచెం మహేశ్వరరావు వాదనలు వినిపిస్తూ. సమ్మె విరమించకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఏపీ బార్ కౌన్సిల్‌పై ఉందని. అక్కడ చర్యలు తీసుకోకపోతే తాము తీసుకోవలసి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ న్యాయవాది (జీపీ) మహేశ్వరరెడ్డి వాదనలు వినిపిసూనత రూ.20 వెల్ఫేర్ స్టాంప్ విషయంలో ప్రభుత్వం చట్ట సవరణ చేసి జీవో ఇచ్చిందని తెలిపారు. టైటిలింగ్ యాక్ట వ్యవహారం హైకోర్టులో పెండింగ్‌లో ఉందని చెప్పారు.

## జనసేనకు గాజుగ్లాసు గుర్తు

### కేటాయించడంపై వ్యాజ్యం

**విజయవాడ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి** :తమ పార్టీ దరఖాస్తును పట్టించుకోకుండా ఎన్నికల కమిషన్ (ఈసీ) గాజు గ్లాసు గుర్తును జనసేనకు కేటాయించిందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్(సెక్యులర్) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాజమండ్రికి చెందిన ఎం శ్రీనివాస్ బుధవారం హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. ఈసీ కార్యదర్శి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ అధికారులు. హైదరాబాద్‌లోని జనసేన పార్టీ అధ్యక్ష/కార్యదర్శిని వ్యాజ్యంలో ప్రతివాదులుగా పేర్కొన్నారు. గురువారం హైకోర్టు ఈ వ్యాజ్యంపై విచారణ జరపనుంది. గాజు గ్లాసును ఫ్రీ సింబల్‌గా 2023లో ఈసీ ప్రకటించిన వెంటనే ఆ గుర్తు కోసం మొదటగా దరఖాసునత చేశానని పిటిషనర్ పేర్కొన్నారు. దానిని పట్టించుకోకుండా జనసేనకు పార్టీ గుర్తు కేటాయిస్తూ 2023 ఆగస్టు 18, ఈ ఏడాది జనవరి 24న ఈసీ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. తమ పార్టీకి గాజు గ్లాసు గుర్తును కేటాయించేలా ఆదేశించాలని కోరారు.

## తమ్మినేని సీతారామ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్



**విజయవాడ.ఫిబ్రవరి8.ప్రభాతవార్తప్రతినిధి:**స్పీకరు తమ్మినేని సీతారామ్ జన్మదిన శుభాకాంక్షలను సీఎం జగన్ స్వయంగా తెలిపారు. నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని సీఎం జగన్ స్పీకరు తమ్మినేని సీతారామ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఆకాంక్షించారు. శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు స్పీకరు తమ్మినేని సీతారామ్‌కు విపక్షనేత అచ్చెన్నాయుడు, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, మంత్రులు ఆర్కే రోజా,ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ, ఉషాశ్రీచరణ్,జోగి రమేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు

## సమాచార కమిషనర్లు, లోకాయుక్త పోస్టులపై రాని స్పష్టత

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఖాళీగా ఉన్న మూడు సమాచార కమిషనర్ల పోస్టులు,ఉపలోకాయుత పోస్టులను భర్తీ చేసేందుకు గురువారం నిర్దేశించిన సమావేశంపై ఒక స్పష్టత రాలేదు.ఈ సమావేశం ఉదయం 11గంటలకు జరుగాల్సివుండగా ఎంపిక కమిటీలో ఉన్న సీఎం జగన్‌గాని,విపక్షనేత చంద్రబాబుగాని ఈ సమావేశానికి హాజరుకాలేదు.నిర్దేశిత కమిటీ సమావేశాలకు రావాలంటూ పంపిన లేఖ తనకు ఒక రోజు ముందు మాత్రము అందిందని, ముందే నిర్ణయించుకున్న కార్యక్రమాల్లో బీజీగా ఉన్నందున ఈ సమావేశాలకు రాలేనని చంద్రబాబు నిర్దేశిత ఎంపిక కమిటీకి స్పష్టం చేసారు.సాధారణ పరిపాలనశాఖకు ఆయన లేఖ పంపారు..కనీసం రెండు వారాల ముందు సమాచారం ఇస్తేనే అర్ధవంతమైన చర్చలకు ఆస్కారం ఉంటుందని తెలిపారు.

# 100 రోజుల్లో రాష్ట్రంలో రామరాజ్యం

## దేవాలయం లాంటి అసెంబ్లీని పార్టీ కార్యాలయంగా మార్చేశారు

- టిడిపి, జనసేన ప్రభుత్వం రాగానే వైఎస్సార్సీ సోషల్‌మీడియా ఆట కట్టిస్తాం
- అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



గురువారం ప్రభుత్వం తీరుని నిరసిస్తూ ప్లకార్డులతో పాదయాత్రగా సభకు వస్తున్న అచ్చెన్నాయుడు, పార్టీ ఎమ్మెల్యేలు

**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** శాసన సభలో బడ్జెట్ సమావేశాల చివరి రోజైన గురువారం ఉభయ సభలకు వెళ్లే ముందు సచివాలయ అగ్నిమాపక కేంద్రం వద్ద తెదేపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు.. నిరసనలో భాగంగా 'పుపాధి లేక నిరుద్యోగుల ఆకలి కేకలు', 'రక్షణ లేక మహిళల ఆర్తనాదాలు', 'అసమర్థ సిఎం : అధోగతి పాలైన రాష్ట్రం' అని పేర్కొంటూ బ్యానర్లు, ప్లకార్డులతో పాదయాత్రగా అసెంబ్లీ హాలులోకి చేరుకున్నారు. తొలుత రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, 5 ఏళ్లపాటు 5 కోట్ల ప్రజల తరపున ప్రధాన ప్రతిపక్షం విన్పించే గొంతుని జగన్‌రెడ్డి ప్రభుత్వం తొక్కేసిందన్నారు. మరో 100 రోజుల్లో రాష్ట్రంలో రామరాజ్యం తీసుకొస్తామన్నారు.. రాష్ట్ర శాసన సభ అయిదు కోట్ల ప్రజలకు దేవాలయం వంటిదన్నారు. అలాంటి సభలో పాలకులు తీసుకునే ప్రతినిర్ణయం ప్రజలకు ఉపయోగపడలా ఉండాలన్నారు. ప్రజలకు మంచి చేయటానికి శాసనసభ వేదికగా, ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కానీ పవిత్రమైన సభను జగన్‌రెడ్డి తన సొంత పార్టీ కార్యాలయంగా మార్చారన్నారు. వైకాపా ప్రభుత్వం , జగన్‌రెడ్డి తీసుకొచ్చిన ప్రతిచట్టం రాష్ట్ర వినాశనానికి పాటుపడిందన్నారు. ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడింది లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రబుత్వం ఎంత అవసరమో, ప్రజల పక్షాన మాట్లాడటానికి ప్రతిపక్షం కూడ అంతే ముఖ్యమన్నారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో శాసనసభలో ప్రతిపక్షం గొంతును దారుణంగా నొక్కేశారన్నారు.. ఇవాళ బడ్జెటన సమావేశాల్లో నాలుగో రోజు సభ నిర్వహణకు చివరి రోజని అన్నారు. ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతుంటూ, వారి తరుపున టిడిపి రోజుకో అంశంపై వాయిదా తీర్మానం ఇస్తుంటే మా గోడు అంటే ప్రజల గోడు పట్టించుకోకుండా ప్రభుత్వం దారుణాతి దారుణంగా టిడిపి సభ్యుల్ని సస్పెండన చేయటం దారుణమన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడక ముందు సిఎం యువతకు అనేక హామీలిచ్చారని, అధికారంలోకి వచ్చాక మెగా డిఎస్సీ ప్రకటిస్తామని, ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తామని చెప్పుకొచ్చారన్నారు.. చంద్రబాబు యువతకు అబద్ధాలు చెబుతున్నారన్నారు.

## న్యాయవ్యవస్థపై ప్రజలకున్న నమ్మకం మరింత పెరిగింది

### -'కోడికత్తి' శ్రీనుకు బెయిల్ మంజూరుపట్ల అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** కోడికత్తి శ్రీనుకి బెయిల్ మంజూరు చేయటం నిజంగా అభినందనీయమని, చట్టాలపై ప్రజలకు ఉన్న గౌరవం మరింత పెరుగుతుందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు గురువారం వ్యాఖ్యానించారు. శ్రీనివాస్‌కు బెయిల్ రావటంతో న్యాయవ్యవస్థపై ప్రజలకున్న గౌరవం మరింత పెరిగిందన్నారు. తొలినుంచీ జగన్‌రెడ్డి తన స్వార్థానికి దళిత యువకుడు శ్రీనివాస్‌ను, అతని కుటుంబాన్ని బలిచేశాడని మేం చెబుతూనే ఉన్నామన్నారు. మూర్ఖుడైన జగన్‌రెడ్డి అన్యాయంగా దళితబిడ్డను జైల్లో మగ్గిపోయేలా చేశారన్నారు. కోడికత్తితో చంద్రబాబే తను పొడిపించాడని ప్రతిపక్షంలో ఉన్నపుడు జగన్‌రెడ్డి దుష్ప్రచారం చేశారన్నారు.. జగన్ కోరితేనే,, ఎన్ఐఏ కోడికత్తి కేసుపై విచారణ జరిపిందన్నారు.. తర్వాత ఆ వ్యవహారంలో ఎలాంటి రాజకీయ కుట్ర లేదని తేల్చిందన్నారు. చట్టంలోని లొసుగుల్ని అడ్డుపెట్టుకుని జగన్‌రరెడ్డి కోడికత్తి శ్రీనివాస్‌ను దారుణంగా జైల్లో మగ్గిపోయేలా చేశారని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

# తిరుమల సమాచారం

## టిటిడి జెఇఒ సదాభార్గవి బదిలీ

### - రాష్ట్ర గురుకులాల కార్యదర్శిగా నియామకం



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిది:** తిరుమలతిరుపతిదేవస్థానం తిరుపతి జెఇఒ (విద్య,వైద్యవిభాగాలు)సదాభార్గవి బదిలీ అనివార్యమైంది. ఆమె పదవి గత ఏడాది ఏడాదికాలం పొడిగింపు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆమోను టిటిడి నుండి బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడించింది. ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్‌సొసైటీ (గురుకులాల) కార్యదర్శిగా నియమించారు. 2015 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన సదాభార్గవి టిటిడి జెఇఒగా 3సంవత్సరాలు 8నెలలుపాటు సమర్ధవంతంగా విధులు నిర్వహించారు. ఆమెను టిటిడిలో విద్య,వైద్యవిభాగాల జెఇఒగా తన పాలన అందరికీ ఆమోదయోగ్యంగా పనిచేసి ఉన్నతాధికారుల నుండి మన్ననలు అందుకున్నారు. విద్యాసంస్థలకు ఏ గ్రేడ్ రావడం, మెరుగైన ఫలితాలు, విద్యార్థుల్లో మేథోశక్తి వెలికితీతకు ఎంతగానో ఆమె చేసిన కృషి అభినందనీయంగా మారింది. శుక్రవారం ఆమె టిటిడి జెఇఒ పోస్టు నుండి రిలీవ్ కానున్నారు. ఈ స్థానంలో ప్రభుత్వం ఎవరినీ నియమించలేదు.

## 11న అయోధ్యకాండ 7వ విడత అఖండపారాయణం



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం కలియుగవైకుంఠం తిరుమలక్షేత్రంలోని నాదనీరాజనం వేదికపై 11వతేదీ ఆదివారం ఉదయం 7వ విడత అయోధ్యకాండ అఖండపారాయణం జరగనుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు జరిగే ఈ కార్యక్రమం ఎస్వీబిసి ప్రత్యక్షప్రసారం చేయనుంది. అయోధ్యకాండలోని 22నుండి 25వ సర్గవరకు నాలుగు సర్గాల్లో 155 శ్లోకాలు, యోగవాశిష్టం.ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 180 శ్లోకాలను పారాయణం చేస్తారు. ఎస్వీ వేదవిజ్ఞానపీఠం,ఎస్వి వేదవిశ్వవిద్యాలయం, టిటిడి వేదపండితులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.


## నామసంకీర్తన భగవంతునికి ప్రీతికరం

### -విద్యాప్రసన్నతీర్థస్వామి



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** మానవ జీవితం సమస్యల వలయమని, వీటి నుండి బయటపడాలంటే నవవిధ భక్తిమార్గాల్లో నామసంకీర్తనకు విశేష ప్రాధాన్యం ఉందని బెంగుళూరు కుక్కేసుబ్రమణ్య మఠాధిపతి విద్యాప్రసన్నతీర్థస్వామి ఉద్ఘాటించారు. శ్రీవారి పరమభక్తుడు, కర్నాటక సంగీత పితామహుడు పురందరదాసు ఆరాధన మహోత్సవాలులో భాగంగా గురువారం తిరుమల ఆస్థానమండపంలో కార్యక్రమం జరిగింది. విద్యాప్రసన్నతీర్థస్వామి మంగళశాసనాలు అందిస్తూ భగవంతుని చేరాలంటే ముందు ఆయన పరమభక్తుల అనుగ్రహం అవసరమని పురాణాలు పేర్కొంటున్నాయని, ఈ కోవకు చెందిన పరమభక్తుడు పురందరదాసు అన్నారు. నేడు వేలాదిమందిభక్తులు పురందరదాసు రచించిన లక్షలాది కీర్తనలు ఆలపిస్తూ స్వామివారి కృపకు పాత్రులవుతున్నారన్నారు. కలియుగంలో నామసంకీర్తనకున్న వైశిష్ట్యం గొప్పదన్నారు. టిటిడి దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు మాట్లాడుతూ 4.75లక్షల సంకీర్తనలు రచించడం దైవాంశ సంభూతుడు ,సాక్షాత్తు నారదస్వరూపులైన పురందరదాసుకే సాధ్యమైందన్నారు. మానవాళికి పురందరదాసు జీవితసారమే ఆదర్శప్రాయమన్నారు. అనంతరం విద్యాప్రసన్నతీర్థస్వామిని దుశ్శాలువ, శ్రీవారి ప్రసాదంతో సన్మానించారు. అంతకుముందు ఉదయం సుప్రభాతం, ధ్యానం, సామూహిక భజన, నగరసంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. దాస సంకీర్తనలను భజనమండళ్ళ దాససాహిత్యకళాకారులు ఆలపించారు.

## తిరుచానూరు పద్మావతిఅమ్మవారికి మంత్రి చెల్లుబోయిన తులాభారం మొక్కు



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సమాచార,బిసి సంక్షేమశాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ గురువారం సాయంత్రం తిరుచానూరు పద్మావతిఅమ్మవారికి తులాభారం మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం తిరుచానూరు అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్రమంత్రి వేణుగోపాలకృష్ణకు తిరుపతి జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయ సూపరింటెండెంట్ వాణి, శేషగిరి అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న మంత్రి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆలయంలోపల తులాభారం మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి తిరుమలకు చేరుకున్నారు. నేటి తెల్లవారుజామున శ్రీవారిని దర్శించుకోనున్నారు.

## 5 జిల్లాలకు కేన్సర్ కేర్ సెంటర్‌లు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** వెనుకబడిన ఉత్తరాంధ్ర మన్యం జిల్లా పార్వతిపురంలో మెడికల్ కాలేజి ఏర్పాటుకు ముందడుగు పడింది. 419.47 కోట్లు నిధుల కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యసేవలు, మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ గురువారం పార్వతిపురంలో మెడికల్ కాలేజి ఏర్పాటుకు టెండర్లను ఆహ్వానించింది. అలాగే ఏలూరు జిల్లాలో న్యూజివీడు ఏరియా ఆసుపత్రి స్థాయి పెంపుతో పాటు అభివృద్ధి పనులు చేపట్టేందుకు 3.09 కోట్లు నిధులు కేటాయించింది. ఈ పనులకు కూడా టెండర్లు పిలిచింది. ఇదిలా ఉండగా నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో ముఖ్యమైన జిల్లా కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో క్యాన్సర్‌కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. యూనిట్ల ఏర్పాట్లలో భాగంగా వైద్య పరికరాలు అనుమతులు మంజూరు చేసింది.

వార్త

ఏ విషయమైనా కొత్తగా ఉన్నప్పుడే బాగుంటుంది. కాని స్నేహం మాత్రం పాతబడిన కొద్దీ బాగుంటుంది.

- మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# పొంచి ఉన్న మంచినీటి సమస్య!

జలం జీవనాధారం. నీరు ఎక్కడ ఉంటేఅక్కడ జీవం ఉంటుంది. అందుకే 'ఎప్పుడు ఎడ తెగక పారుయేరు...' ఉన్న చోటే ఎంపిక చేసుకొని ఉండమన్నారు సుమతీశతకకారుడు. బర్రెపోతే కానీ పాడిసంగతి తెలియదంటారు. అలాగే బావి ఎండిపోతేకానీ నీటి విలువ సంగతి తెలియదంటారు. వేసవి కాలం వస్తుందంటే మంచినీటికి కటకటలాడాల్సిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ప్రజలు ఆందోళనచెందడం సర్వసాధారణమైపోతున్నది. పాలకుల అసమర్థత, కొందరు అధికారుల అవినీతి, అవగాహనరాహిత్యం, ప్రకృతి సహాయనిరాకరణ తోడుకావడంతో తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మంది ప్రజలు గుక్కెడు మంచినీటి కోసం పడరానిపాట్లు పడకతప్పడం లేదు. దాహం తీర్చుకునేందుకు అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాలబారిన పడుతున్నారు. దాదాపు ముప్పైఆరు రకాల రోగాలు కేవలం జలకాలుష్యం వల్లనే వస్తున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు మంచినీటి సమస్య దేశవ్యాప్తంగా తీవ్రంగానే ఉన్నట్లు చెప్పొచ్చు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా అది సాధించాం, ఇది సాధించాం అని గొప్పలు చెప్పుకుంటున్నా ఇప్పటికీ ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన మంచినీరు అందించలేని దురదృష్టపు పరిస్థితుల్లోనే ఉన్నాం. అలాని మంచినీటి కోసం ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని చెప్పడంలేదు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది అధికారులు పనిచేస్తున్నారు. కానీ వ్యయం చేస్తున్న నిధులు ఏమేరకు కింది స్థాయి వరకు వెళ్లి ప్రజలకు ఉపయోగపడుతున్నాయనేదే ప్రశ్న. కరవుల్లోనేకాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన సంవత్సరాల్లో అనేక ప్రాంతాల్లో మంచినీటి సమస్య తీవ్రంగానే ఉంటుంది. బోరుబావులపై ఆధారపడాల్సిన పరిస్థితులు అంతకంతకు పెరిగిపోతున్నాయి. యేటా తెలుగు రాష్ట్రాల్లోనే పరిశీలించినా వేలాదిబావులు కొత్తగా పుట్టుకొస్తున్నాయి. భూగర్భజలాల వినియోగం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. అదేస్థాయిలో నీటి వృధా పెరిగిపోతున్నది. ముఖ్యంగా వ్యవసాయరంగంలో ఉచితవిద్యుత్ కూడా ఈ నీటివృధాను పెంచుతున్నదనే చెప్పొచ్చు. తగ్గిపోతున్న భూగర్భజలాల భర్తీకి అవసరం మేరకు ప్రయత్నాలు జరగకపోవడంతో దేశంలో అనేక రాష్ట్రాల్లో నీటి మట్టాలు పడిపోతున్నాయి. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్‌లో యేటా 250ఘనపు కిలోమీటర్ల మేర భూగర్భజలాలు వినియోగిస్తున్నారు. దీనిపైఏదో నామమాత్రపు నిబంధనలు ఉన్నా పట్టించుకోకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. వాస్తవంగా దేశంలో ఆరువేల ఐదువందల డెబ్బైరెండు భూగర్భజలాల బ్లాకులు ఉండగా వాటిల్లో మూడోవంతు బ్లాకుల్లో అవసరానికి మించి భూగర్భజలాలు వాడుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగర్భజలాలు పూర్తిగా అంతమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చునని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. బోరుబావులసంఖ్య యాభైయేళ్లలో 120 రెట్లు పెరిగి దాదాపు మూడు కోట్లకుపైగా బోరుబావులు చేరుకున్నాయి. ఇటీవల సన్నకారు, చిన్నకారు, మధ్యతరగతి రైతులు కొంతమేరకు లాభపడిన మాటవాస్తవమే అయినా నానాటికీ బోరుబావుల మీదనే ఆధారపడే పరిస్థితి పెరిగిపోతే ఇది అనేక అనర్థాలకు దారితీస్తుంది. దేశంలో భూగర్భజలాల వినియోగం మూడింతలు పెరగడం నీటినియమాలు నీరుగారిపోతున్నాయనేందుకు సజీవసాక్ష్యాలుగా పేర్కొనవచ్చు. పంజాబ్‌లో 75శాతం, రాజస్థాన్‌లో 60శాతం, కర్ణాటక, తమిళనాడులో 40శాతం అధికంగా భూగర్భజలాలు వాడుకుంటున్నట్లు అనధికార అంచనాలే చెబుతున్నాయి. దేశరాజధాని ఢిల్లీతోసహా పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లో యేటా యాభైనాలుగు లక్షల కోట్ల లీటర్ల మేర భూగర్భజలాలు తోడేస్తున్నారు. దేశంలో మూడోవంతు జిల్లాల్లో అనేకప్రాంతాల్లో భూగర్భజలాలు తాగుయోగ్యమైనవి కావని కేంద్రమే గతంలో ప్రకటించింది. పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంగా దేశంలోని 250 జిల్లాల్లో ఇనుము, 228 జిల్లాల్లో ఫ్లోరైడ్, 169 జిల్లాల్లో క్షారత, 39 జిల్లాల్లో భూగర్భజలాలు పాషాణ స్థాయికి అధికంగా ఉన్నాయని కేంద్రమే అంగీకరించింది. ముఖ్యంగారాజస్థాన్, గుజరాత్, కర్ణాటక పరిస్థితి తీవ్రస్థాయిలో ఉంది. పాతాళం లోతులోకి దిగజారిపోతున్న జలాలను పైకి తోడడానికి అటు విద్యుత్‌కానీ, ఇటు డీజిల్ కానీ వాడకం పెరిగిపోతున్నది. మంచినీటి కొరతను ఆసరా చేసుకొని కొందరు దళారులు మంచినీటి వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా నీటి వ్యాపారం కోట్లల్లోకి చేరుకున్నది. వేసవి వస్తుందంటే తెలుగు రాష్ట్రాల్లో కూడా అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా నగరాలు, పట్టణాల్లో మంచినీటి వ్యాపారానికి అదుపు లేకుండాపోతున్నది. ఈ వ్యాపారం ఇప్పుడు నగరాలు, పట్టణాలకే కాక మండల, కేంద్రాలు, గ్రామాలు, శివారు ప్రాంతాలకు కూడా విస్తరించింది. ఏ కోణంలో చూసినా మంచినీటి పరిస్థితి రానురాను క్లిష్టంగా మారుతున్నది. భూగర్భజల మట్టాలు తగ్గిపోవడం మానవాళికి ఏమాత్రం క్షేమం కాదు. మరోక పక్క లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల ద్వారా పొంగిపొర్లి యేటా వృధాగా సముద్రం పాలవుతున్నది. పాలకులు చిత్తశుద్ధితో నీటి దుర్వినియోగాన్ని కూడా అరికట్టాల్సిన అవసరం ఉంది. ప్రజల్లో అవగాహన లోపించిన ఫలితంగానే భూగర్భజలాల సమస్య రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. మంచినీటి సమస్య పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికపై చర్యలుచేపట్టాలి.

గొప్ప లక్ష్యాన్ని సాధించాలని ప్రయత్నించి విఫలం కావడం నేరం కాదు, గొప్ప లక్ష్యం లేకపోవడం నేరం.



లోవెల్

కాలం డబ్బుతో సమానం అంటుంటారు. కాదు అది అంతకంటే విలువైనదే.



నెపోలియన్

# ప్రజావాక్కు



## ప్రత్యక్ష దైవాలు తల్లిదండ్రులు

**తల్లిదండ్రులు** అమృత హృదయులు. మన పుట్టుకకు తల్లిదండ్రులే సృష్టికర్తలు. వారు మనల్ని ఎంత చక్కగా సంరక్షించారో అంతకంటే ఎక్కువగా వృద్ధాప్యంలో వారిని నిర్లక్ష్యంచేయకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలి. జన్మనిచ్చిన వారు ప్రత్యక్ష దైవాలు. వారిని కంటికి రెప్పలా కాపాడుకోవడం మన ధర్మం. వారు జీవించినంత కాలం కంటతడిపెట్టే పరిస్థితి కల్పించకూడదు. వారిని బాధపెట్టడం ఇంటికి అంత క్షేమం కాదు. మన జీవితం వారిచ్చిన భిక్షేనని మరవద్దు. మనం ఇలా జీవిస్తున్నామంటే అది వారి దయవల్లనే. ఇప్పుడు మనంఅనుభవిస్తున్న సిరిసంపదలు వారి పుణ్యఫలాలేనని గుర్తుంచుకోవాలి. వారి రుణం తీర్చుకోవడానికి ఈ జన్మ సరిపోదు. తల్లిదండ్రులను పుజ్యునీయులుగా చూడలేని వారు దైవారాధన చేయడం శుద్ధ దండగ. వృద్ధులు ఉన్న ఇల్లు వృద్ధి చెందును అన్న సూక్తిని మరవద్దు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## వాతావరణంలో మార్పులు

**అదేమి** కాలధర్మమో గాని ప్రతికూల పరిస్థితులో గాని ఇదివరకటి చలికాలాలు మనల్ని గజగజ వణికించేవి. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. చలికాలాలు మనుషులను గజగజగ వణికించడం అటుంచితే ఇప్పుడవి చిరుచెమటలు పట్టిస్తున్నాయి. అనేమాట సత్యదూరం కాదు. ఈ దెబ్బకు చలికాలంలో స్వెటర్లు, మఫ్లర్లు, శాలువాలు అమ్మే దుకాణాలు సైతం గిరాకీ లేక వెలవెలబోతున్నాయి. అంటే పరిస్థితి ఎలాతయారు అయిందో ఊహించుకోవచ్చు. ఒక విధంగా భూతాపం పెరుగుదల కారణంగానే చలికాలాల్లో చలి తీవ్రత క్రమంగా తగ్గుతూ వస్తున్నది.

-బి. మధుపాళి, బేతంచెర్ల

## ఉచిత ప్రయాణంతో ఇబ్బందులు!

కొత్త ప్రభుత్వం మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీబస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందిస్తుంది. మహిళలకు చేయూతనివ్వడం మంచిదే కానీ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకాన్ని అందించనవసరం లేదు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం అప్పులోఉంది. ఇలాంటి సందర్భంలో ఎలాంటి నిబంధనలు లేకుండా ఈ పథకాన్ని కొనసాగించడం ప్రజాధనాన్నిదుర్వినియోగం చేయడమే.

-ఎం. సాగర్, సిద్ధిపేట జిల్లా

## ఆర్థిక అసమానతలు తొలిగేదెలా?

గ్రామస్వరాజ్యమని, సర్వమానవ సమానత్వమని సంవత్సరాలుగా వింటూనే ఉన్నాం. పేదరికం అడుక్కునే స్థాయి నుండి ఆందోళనలు చేసేస్థాయికి చేరుకున్నా సమాజంలో సమతుల్యమనేది కరవై ప్రపంచం నలుమూలలా విస్తరించిపోయింది. ఒక నిరక్షరాస్యుడైన నిరుపేద, అక్షరాస్యుడైన నిరుద్యోగి, ఆరుగాలం శ్రమించే అన్నదాత, తక్కువ జీతంతో బతికే సామాన్యుడు వీరంతా సమాజంలో గౌరవంగా బతకాలంటే పాలకులు మాత్రమే ఈపరిస్థితిని చక్కదిద్దగలరు. తుఫాను లాంటి విపత్తులు ఏర్పడినప్పుడు ఈనాటికి పునరావాసాల్లో ఆహారం కోసం అర్రులు చాస్తున్న స్థితి ఆర్థిక అసమానతలను మన కళ్లకు కడుతోంది. ఎందరో ధనవంతులుగాను, మరెందరో కనీసం తిండికిలేని వారుగాను ఉండడం వాతావరణ సమతుల్యానికి మించిన విపత్తు. ఆకలి ప్రమాదకరస్థాయిలో ఉన్న 40 దేశాల సరసన భారతదేశం కూడా చేరడం అభివృద్ధి గణాంకాలకు అంతుచిక్కని విషయం.

-జి.వేణుగోపాల్, హైదరాబాద్

## చరిత్ర సృష్టించిన బుమ్రా

**టీం ఇండియా** స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా టెస్ట్ క్రికెట్లో చరిత్ర సృష్టించాడు. ఐసీసీ టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా అగ్రస్థానాన్ని చేరుకోవడం యువ క్రికెటర్లకు స్ఫూర్తినిస్తోంది. భారత దిగ్గజ ఫాస్ట్ బౌలర్లు కపిల్ దేవ్, జవగళ్ శ్రీనాథ్, జహీర్‌ఖాన్‌లకు కూడా అగ్రస్థానంఅందని ద్రాక్షలా మిగిలిపోయింది. బుమ్రా 881 పాయింట్లతో అగ్రస్థానం చేరుకొని ఈ ఘనత సాధించిన తొలి భారత బౌలర్‌గా రికార్డు సృష్టించడం విశేషంగా చెప్పవచ్చు. టెస్ట్‌క్రికెట్ ప్రారంభం నుంచి వెస్టిండీస్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్ల ఫాస్ట్ బౌలర్లు తమ సత్తా చాటేవారు. స్వదేశంలో స్పిన్‌కు అనుకూలించే మైదానాలలో సైతంబుమ్రా విశేషంగారాణిస్తూవికెట్లు పడగొడుతున్నాడు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఉపాధి కల్పించడమే మంచిది

**అర్హులైన** నిరుద్యోగులకు వారి ప్రతిభను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించాలి. కూర్చుండి తింటే గుట్టలు కూడా కరిగిపోతాయి. పని చేయకుండా ఫలితం ఆశించడం సరికాదు. ఆర్థికంగా కుంటుపడిన వ్యవస్థను గాడిలో పెట్టడానికి కొత్త ప్రభుత్వం ప్రయత్నిస్తూనే నిరుద్యోగభృతిఇవ్వడం శుభపరిమాణం. ఉపాధి కల్పిస్తే వారికాళ్లపైవారేనిలబడతారు. ఖర్చులు తగ్గుతాయి.

-పి.నారాయణ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సామాన్యుడి విశ్వాసం నాయకుడికి ముఖ్యం

***కనుచూపుమేర ప్రధాని మోడీని ఎదురించి నెగ్గే నాయకుడు కనపడటం లేదు. అది నిజమే కానీ ప్రజలు విస్మయపరిచే రీతిలో ఒక్కొక్కప్పుడు ఓటు ఆయుధాన్ని దిమ్మ తిరిగే రీతిలో వినియోగిస్తారు. తెలంగాణాలో అదేచేసి రేవంత్ రెడ్డిని గద్దెనెక్కించారు. ప్రధానమంత్రి నాయకత్వం వహిస్తున్న యన్.డి.ఏ కూటమి 370 సీట్లపైగా తెచ్చుకోవాలంటే ప్రజల విశ్వాసాన్ని దేశమంతటా మొదట గెలవగలగాలి! ఒక్కొక్కప్పుడు వాపు బలంగా కనపడుతుంది. అది జరగకుండా వుండాలని దానికి తగ్గరీతిలో ప్రజాదరణ కలిగిన నాయకుడు మోడీ కొన్నిమార్పులు ప్రభుత్వపరంగా ప్రజలను ఎన్నికల ముందేకాకుండా, గెలిచిన తర్వాత కూడా ఆకట్టుకొనే విధంగా తేవాలని సామాన్య ఓటరు కోరుకోవడం తప్పులేదు! అలా కోరుకోవటం అవసరం కూడా!***



రావులపాటి సీతారాం రావు

జార్ఖండ్ ఉదంతం మరో రాజకీయ డ్రామాకు తెరతీసింది. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను మనీ లాండరింగ్ అభియోగాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారించి అరెస్టు చేయటంతో, ఆయనకు రాజీనామా చేయక తప్పిందికాదు. ఆయన స్థానంలో జె.ఎం.ఎం (జార్ఖండ్ ముక్తి మోర్చా) చాంపై సోరెన్‌ను విశ్వాస పరీక్షలో నెగ్గి ముఖ్యమంత్రిగా ఎన్నుకుంది. జంప్ జిలానీల రాజు బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఈ ప్రక్రియలో తన ప్రజ్ఞాపాటవాలను మరోసారి ప్రదర్శించారు. ఈ విధమైన సిద్ధాంత మార్పిడి ఆయనకు ఎన్నోసారో చెప్పలేం! బిజెపికి ఆయన పరమ మిత్రుడు-పరమ శత్రువుగా, ఆయన అవసరాలూ, బిజెపి అవసరాలను బట్టి మారుతుంటారు! అధికార దాహం నితీష్ కుమార్ ప్రదర్శించిన ప్రతిసారీ కన్నార్పకుండా తన నిజాయితీని పదేపదే ప్రజలకు వివరిస్తూ, ఆవిధంగా చేయటం ఎంత అనివార్యమో తెలియజెప్పి తనను తానేసంతృప్తి పర్చుకుంటూ ప్రజలను సంతృప్తి పరిచాననుకుంటారు! 'ఛస్తే బిజెపి నితీష్‌తో జత కట్టదు అని అమిత్‌షా లాంటి వారు చెబుతూనేవుంటారు కానీ కావాల్సిన కార్యం ప్రతిసారి గంధర్వుల్లా-ఇరుపక్షలవారూ తీర్చుకుంటూనే వుంటారు. కొత్తపార్టీ పేరుతో విజయ్ అనే ప్రసిద్ధ నటుడు తమిళనాడులో రాజకీయాల్లోకి ప్రవేశిస్తాననిప్రకటన ఇవ్వటంతో 2026లో జరగాల్సిన అసెంబ్లీ ఎన్నికల హడావిడి అప్పుడే అక్కడ మొదలయింది. ఈ ప్రసిద్ధ నటుడు తాడో పేడో తేల్చుకునే ఉంటారా (రాజకీయాల్లో)తేల్చాల్సిన విషయం. నిస్సందేహంగా ప్రస్తుత ముఖ్యమంత్రి స్టాలిన్‌ను బలహీనపర్చటానికి వేసిన ఎత్తుగడగానే భావించవచ్చు. కర్ణాటకలో లౌకిక సిద్ధాంతానికి చాలా సంవత్సరాలు కట్టుబడి అదృష్టవశాత్తు ప్రధానమంత్రిగా కొన్నాళ్లు వున్న దేవగౌడ ఇప్పుడు మోడీపంచన చేరటంతో కర్ణాటక రాజకీయాలు రంజును పుంజుకున్నాయి. వ్యక్తులూ, సిద్ధాంతాల కంటే 'అధికారం' ముఖ్యమన్న విషయం సర్వత్రా రాజకీయాల్లో అంటూజాఢ్యంలా ప్రబలింది. ప్రజాస్వామ్యాన్ని రక్షించే ప్రజాస్వామ్యవాదులున్న పార్టీలే ఈ వలలో పడుతుంటే ఎవరైనా చేసేది చాలా తక్కువ అన్న భావన ఎవరికైనా కలగటం సహజం! కానీ ప్రజాస్వామ్యం బలహీనపడినా, ఏదోవిధంగా బలోపేతం చేయటం, లొసుగులు తొలగించటం తక్షణ కర్తవ్యంగా భావించినప్పుడే పక్కదేశాల ఒరవడిలోకి పోకుండా మనదేశం ప్రత్యేకతను నిలబెట్టుకొనే అవకాశం కోల్పోదు. రానున్న సార్వత్రిక ఎన్నికలు భారతదేశ ఎన్నికల చరిత్రలో ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోయే అవకాశం వుందని చాలామంది భావిస్తున్నారు. దానికి కారణాలు అనేకమున్నా ముఖ్యంగా రెండు మూడు కొట్టొచ్చేట్లు కనపడుతున్నాయి. మతపరమైన విభజన అత్యంత స్పష్టంగా ఏర్పడుతుందేమోనన్నది ఒక ముఖ్యకారణంగా దేశ పరిస్థితుల మీద నిశిత పరిశీలన చేసేవారు భావిస్తున్నారు. రెండవది- ఉత్తర -దక్షిణ భాగాలుగా ఈ దేశం భౌగోళికంగా గుర్తించబడుతున్నప్పటికినీ, ఉత్తర ప్రాంతాల రాజకీయాలు దక్షిణ ప్రాంతాల రాజకీయాలలో కొట్టొచ్చే తేడాలు చోటు చేసుకొని ఎన్నికల ఫలితాలను ఆ విధంగా ప్రభావితం చేయొచ్చు అన్నది మరోకారణం. ఏక పార్టీ పాలన సంభవించి, స్వాతంత్ర్యం తదుపరి కొన్నేళ్ల ఏకపక్ష పాలన పునరావృతం అవుతుందేమోనన్నది మరో కారణంగా పరిశీలకులకు



కనబడుతున్నది. అయితే అప్పటి కాలంనాటి పరిస్థితులకూ ఇప్పటి కాలంనాటి పరిస్థితులకూ పొంతన లేకపోగా, సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, సిద్ధాంత పరంగా, వైవిధ్యాలు స్పష్టంగా కనపడుతున్నాయి. ఆలోచనాపరులు ఎక్కువయ్యారు. కానీ సామజిక బాధ్యతలను ఇంతకు మునుపు మాదిరి భుజాన వేసుకోవటం లేదు. సాంఘిక సంస్కర్తలు దేశంలో, రాష్ట్రాలలో జరుగుతున్న మార్పులు, ప్రభావాలూ, పరిణామాలు గమనిస్తున్నా సమాజం మీద ప్రభావం పడేంతగా మంచి చెడులు విశ్లేషించి మార్గదర్శకంగా నిలవటం లేదని ఒకఅభిప్రాయం. ఎన్నికలనేవి అయిదు సంవత్సరాల పాటు ఏపార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజారంజకంగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగించాలి! కానీ ఆ అయిదు సంవత్సరాల కాలాన్ని మరోఅయిదు సంవత్సరాల పాటు అధికారంలో వుండటానికి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం అంటూ ఊదరగొట్టూ, సంపదను సృష్టించకుండా అప్పుల మీదనే కాలక్షేపం చేస్తాం అన్నవిధానంతో కులమతాల పేరిట ప్రజలను విభజించి పాలించటం అనేది దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ పార్టీలకు అతీతంగా జరుగుతున్న తంతును ఎంతకాలం ప్రజలు సహించాలి? వెస్ట్ బెంగాల్‌లో మమతా బెనర్జీ ఎన్.డి.ఏ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని ఆరోపిస్తారు. కానీ అదేపని ఆమెప్రభుత్వం కూడా చేస్తున్నదంటే ఒప్పుకోరు. ఢిల్లీలోని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నిజంగానే ఎన్.డి.ఏ తీవ్ర ఒత్తిడి ఇ.డి లాంటి సంస్థల వల్ల ఎదుర్కొంటున్నారు. ప్రధాన మంత్రే దానికికారణం అని బాహాటంగా విమర్శిస్తున్నారు. కానీ ఇండియా ప్రయోగ ఫలితాలుపొందటానికి సహకరించే దాఖలాలు చేతల ద్వారా వ్యక్తపర్చటం లేదు. మాయా మంత్ర జాలం యు.పిలోనే కాదు ఇతర రాష్ట్రాలలో(అంతకు మునుపు కొంత పట్టు ప్రదర్శించిన )కూడా కనుమరుగయింది. ఆమె మేనల్లుడు వారసుడని ప్రకటించినా పెద్దగా ప్రభావం కనబడటంలేదు. ఒరిస్సాలోని నవీన్‌పట్నాయక్‌ఎప్పుడూ ఒంటరిగానే పోటీ చేస్తారు-గెలుస్తారు-జతకట్టే ఆలోచన లేదు- ఇకముందు కూడా వుండకపోవచ్చు! అయితే 'నొప్పింపక, తానొవ్వక' రీతిలోఒరిస్సాలో ప్రభుత్వాన్ని నడపటంలో విజయాన్ని సాధిస్తునేవున్నారు. బలాన్ని పెంచుకుంటున్న మోడీ ప్రభుత్వం రానున్న రోజుల్లో ఆయన ప్రకటించినట్లుగానే 370 సీట్లపైనే బిజెపి గెల్చుకోవచ్చు! 400పైనే ఎన్‌డియే సాధించి విజయ దుందుభిమ్రోగించవచ్చు! కానీ దేశంలో సామరస్య పూరిత వాతావరణం క్రమేపీతగ్గిపోతున్నది ఎన్.డి.యే హర్షాతిరేకాలా మధ్య గమనంలోకి తీసుకోపోకపోవచ్చు! ప్రజలు మాత్రం చోవాలాగా తమను ఆకట్టుకున్న మోడీ ఎప్పుడు ఒకప్పుడు దేశాన్ని, ప్రజలనూ సంఘటిత ధోరణిలో ప్రగతిపథంలోకి తీసుకొని పోగలరని బలంగా నమ్ముతున్నారు. వారి ఆశలు అడియాసలుకాకుండా వుండాలంటే కనీసం మళ్లీ 2024లో కేంద్రప్రభుత్వ పీఠాన్ని అధిష్టించిన తర్వాతనైనా కొన్నాళ్లయినా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, డీజిల్ లాంటి ఆయిల్ ధరలను అదుపులోకి తేవటం(ఎన్నికల కోసం చేసేవిధానం వదలేసి) సామరస్యమత వాతావరణాన్ని పెంపొందించటం చేయగలుగుతే పదిహేను ఏళ్లువున్నా, అంతకుమించి ఎన్ని సంవత్సరాలు పదవిలో వున్నా ఆమోదం సాధ్యమవుతుంది. అంతర్జాతీయంగా పేరున్నదని- చెప్పుకోవటం విదేశీ పర్యటనలకోసం ఎవరైనా చేయొచ్చు కనీసం పక్కనన్నున్న దేశాల స్వచ్ఛంద సహకారం లభ్యమయినప్పుడే దౌత్యపరంగా విజయాలు సాధించిన వారవుతాము! కనుచూపుమేర ప్రధాని మోడీని ఎదురించి నెగ్గే నాయకుడు కనపడటం లేదు. అది నిజమే కానీ ప్రజలు విస్మయపరిచేరీతిలో ఒక్కొక్కప్పుడు ఓటుఆయుధాన్ని దిమ్మ తిరిగే రీతిలో వినియోగిస్తారు. తెలంగాణాలో అదేచేసిరేవంత్ రెడ్డిని గద్దెనెక్కించారు. ప్రధానమంత్రి నాయకత్వం వహిస్తున్న యన్.డి.ఏ కూటమి 370 సీట్లపైగా తెచ్చుకోవాలంటే ప్రజల విశ్వాసాన్ని దేశమంతటా మొదట గెలవగలగాలి! ఒక్కొక్కప్పుడు వాపు బలంగా కనపడుతుంది. అది జరగకుండావుండాలని దానికి తగ్గరీతిలో ప్రజాదరణ కలిగిన నాయకుడు మోడీ కొన్నిమార్పులు ప్రభుత్వపరంగా ప్రజలను ఎన్నికల ముందే కాకుండా, గెలిచిన తర్వాత గూడా ఆకట్టుకొనే విధంగా తేవాలని సామాన్య ఓటరు కోరుకోవడం తప్పులేదు! అలా కోరుకోవటం అవసరం కూడా! •

# 'వాక్ స్వాతంత్ర్యం' అంటే తిట్ల దండకమా?

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

సృష్టిలో ఏ జీవరాశికి లేనివరం మనిషికి ఉంది. అదే ఇతరులకు అర్థమయ్యే భాష. మాట్లాడే వరం. ఈ మాటలు ఎదుటి వారిని నొప్పించకుండా మాట్లాడాలి. ఎదుటివారు అర్థం చేసుకోకుండా అదేపనిగా మాట్లాడుతూ, మొండివాదనకు దిగుతూ ఉంటేవారిపట్ల మౌనంవహించడం మంచిది. మౌనం కూడా భాషే. మౌనం అనేది ఎదుటి మనిషిపై నిరసనతెలిపే పదునైన ఆయుధం. కొన్నిసార్లు అనేకమాటలలో వ్యక్తం చేయలేని భావోద్రేకాలను సైతం మౌనవ్రతంతో కనుచూపుతో వ్యక్తం చేయవచ్చు. పరుషంగా చెప్పవలసిన కఠినమైన సత్యాన్ని కూడా ప్రియంగా చెప్పాలని పెద్దలంటారు. మనిషి సమాజంలో బతుకుతున్నప్పుడు అనునిత్యం ఎదురయ్యే సంఘర్షణాయుత సందర్భాలలో సైతం భావోద్రేకాలను అదుపులో ఉంచుకుని శాంతంగా ప్రవర్తించడం. ప్రియంగా సంభాషించడం నిజంగా కత్తి మీద సామే. ఇక్కడ ఈ ప్రస్తావన ఎందుకంటే మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారు మాటల విలువల గురించి ఒక సభలో చెప్పారు. శాసనసభల్లోనూ, బయటా ప్రజాజీవితంలో ఉండే నాయకులు ఆచితూచి మాట్లాడాలని చెప్పారు. ఇప్పుడు ప్రతిచోటా అధికార, ప్రతిపక్షాల వారు మాట్లాడవలసిన విషయాన్ని వదిలేసి, అనవసరపు మాటలు మాట్లాడుతూ రాయలేని విధంగా వ్యక్తిగతదూషణలకు దిగుతున్నారని చెప్పారు. ఇది నిజంగా శోచనీయం. మన వెనుకటితరం ప్రజాప్రతినిధులు శాసనసభల్లో మాట్లేడేటప్పుడు విషయ ప్రధానంగా మాట్లాడేవారు. గణాంక వివరాలతో, బలంగా తమ వాదన వినిపించేవారు. మాట్లాడవలసిన విషయంపై 'హోంవర్క్' చేసి సభకువచ్చేవారు. చెప్పవలసినవిషయాన్ని సూటిగా, స్పష్టంగా ఆసక్తిదాయకంగా చెప్పేవారు. వారిమాటల్లో పొదుపు అదుపు ఉండేది. విషయం ఏదైనా వినసొంపుగా 'నస' లేకుండా ప్రసంగించడంఒక కళ. వారు ఉపన్యాస కళలో మంచి 'తర్ఫీదు' పొందారు. జనరంజకంగా ప్రసంగించేవారు. చట్టసభల్లో వారుమాట్లాడేటప్పుడు అధికార ప్రతిపక్షం పరస్పరం చలోక్తులోత, సరస సంభాషణలతో సున్నిత వ్యంగ్యంతో తమ వాదనలను వినిపించేవారు. ఇప్పుడు శాసనసభలోనూ, బయటా, బహిరంగ సభల్లోనూ నాయకులు తిట్ల పురాణంతోనే సంభాషణ మొదలవుతుంది. ఎక్కడ చూసినా వ్యక్తిగత దూషణలే వినిపిస్తాయి. చట్టసభల్లో కూడా నువ్వెంత? అంటే నువ్వెంత అనేవరకు పోయింది. సభలో లేని కుటుంబ సభ్యులను, వారి వ్యక్తిగత జీవితాలను తివ్వితీస్తూ దూషణ పర్వం మొదలైంది. చెప్పులు చూపిస్తూ ముఖ్యమంత్రిని నిందించే స్థాయికి యువ నాయకులు తయారయ్యారు. సభాగౌరవం, విలువలు దారుణంగా పడిపోయాయి. అలాగే ముఖ్యమంత్రి కూడా తన స్థాయి మరచి మాజీ ముఖ్యమంత్రిపై మాటలు తూలటం ఎవరికీ మంచిదికాదు. ఆ సీటు గౌరవం కాపాడాలి. ఒకరిని చూసి మరొకరు రెచ్చిపోవడం మంచిదికాదు. నేడు మనం ఉన్నది డిజిటల్ ఎలక్ట్రానిక్ మీడియా యుగంలో అని మరచిపోరాదు. ప్రతిమాట, కదలిక రికార్డు అవుతుంది. సోషల్ మీడియా ద్వారా ఆ విషయం చిలువలు పలువలు చేరి చిన్న విషయం కూడా రచ్చరచ్చ అవుతుంది. సీనియర్ శాసనసభ సభ్యులు, మంత్రులు నూతనంగా ఎన్నికై శాసనసభ్యులుగా వచ్చిన వారికి తమ మంచి నడవడిక ద్వారా విలువలు, శిక్షణ, నడవడి ఇవ్వాలి. తిరిగి పూర్వ వైభవంతో మన శాసనసభలు, పార్టీ అంతర్గత సభలు, బహిరంగ సభలు గౌరవపదంగా మంచి ఉపన్యాసాలతో, సంయమనంతో, మంచి భాషతో లోతైన అవగాహనతో, పార్టీ సిద్ధాంతాల పూనికతో, అర్థవంతమైన విమర్శలతో పరిధి దాటకుండా వారి ప్రవర్తన ఉండాలి. సభల్లో మర్యాదక పూర్వకంగా ప్రవర్తించాలి. •

# ప్లాస్టిక్‌తో పెరుగుతున్న కాలుష్యం



యోగి

పర్యావరణానికి ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ మానవాళిని వదిలివెళ్లడం లేదు. ఏదో ఒక రూపంలో అంటిపెట్టుకునే ఉంటోంది. ఓ పక్క భయం, ఆందోళన ఉన్నప్పటికీ వాడకం తప్పడం లేదు. అత్యంత చౌక, సులువుగా జేబులోనో, చేతిలోనో మడత పెట్టుకోగలమన్న ఆలోచనతో ప్లాస్టిక్ కవర్ల వినియోగానికి ఎదురులేకుండాపోయింది. ఎటు చూసినా వ్యర్థ పదార్థాలతో కూడిన కవర్లు దర్శనమిస్తున్నాయి. వీటి కారణంగా కాలువలు మూసుకుపోతున్నాయి. మురుగునీరు పారే అవకాశం లేక నిల్వ ఉండిపోయి దుర్వాసన తప్పడంలేదు. పారిశుధ్య కార్మికులు చెత్త తీసి మళ్లీ ఆ పక్కనే కుప్పలుగా పోస్తున్నారు. దీనివల్ల పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారవుతోంది. చిన్నచిన్న కుప్పలు కొన్నాళ్లకు పెద్దవిగా మారి, కొన్నిచోట్ల కొండల మాదిరిగా తయారవుతున్నాయి. వాటిని ఎత్తి వేరే చోటికి తరలించే అవకాశం లేక ఎక్కడికక్కడ కాల్చే పని మొదలు పెట్టారు. పొగ కాలుష్యం కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. వాస్తవానికి ప్లాస్టిక్ అద్భుత రసాయన మిశ్రమ పదార్థం. అందమైన వస్తువులు తయారు చేసే అవకాశం ఉంది. దీంతో అతివేగంగా ప్రచారంలోకి వచ్చేసింది. పాల ప్యాకెట్‌తో మొదలయ్యే రోజువారీ అనుబంధం జీవనవిధానంలో భాగమైపోయింది. విచక్షణ లేకుండా ప్లాస్టిక్ వస్తువులను వినియోగించడంవల్లపర్యావరణ సమస్యలు నానాటికీ పెరిగిపోతున్నాయి. అనారోగ్యం చుట్టుముడుతుందని తెలిసినా వినియోగం నానాటికీ పెరుగుతోంది తప్ప తగ్గుతున్న ఆనవాళ్లు కనిపించడం లేదు. చివరికి కేన్సర్‌వంటి ప్రమాదం పొంచి ఉందన్న హెచ్చరికను కూడా పట్టించుకోవడం లేదు. మిగిలిపోయిన ఆహారాన్ని మూటకట్టి దాన్ని మరో ప్లాస్టిక్ కవర్లో ఉంచి ఎక్కడో ఓ చోట విసిరికొట్టి చేతులుదులుపుకుంటున్న సంఘటనలు అనేకం చోటుచేసుకుంటున్నాయి. రహదారుల పక్కన ఉన్న ప్లాస్టిక్ కవర్లు తిని మూగజీవులు వాటిని జీర్ణం చేసుకోలేక పడుతున్న ఇబ్బందులు కోకొల్లలు. భూగర్భజలాల సమస్య తీవ్రతరం అవుతుందని నిపుణులు చెబుతున్న మాట నీటిమూటగానే మిగిలిపోతోంది. ఓ పక్క ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ఆశించిన స్థాయిలో ఫలితాలను ఇవ్వడం లేదు. ప్లాస్టిక్ లేకపోతే కాలుష్యంలేదు. భూమిని రక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకోవాలని వాడకాన్ని పరిమితం చేసి భూమిని ఎక్కువ ప్రేమించాలని, ఇంకా ఇలాంటి ఎన్నోనినాదాలు వినడానికి తప్ప మరెందకూ పనికిరావడం లేదు. మందులేనివ్యాధిగా వ్యాపితం అవుతున్న ప్లాస్టిక్ వినియోగాన్నివీలైనంతమేరకు తగ్గించవలసిన సమయం దగ్గరపడింది. మానవాళి మీదపడుతున్న ఇబ్బందులను ఇప్పటికైనా గ్రహించకపోతే ముప్పు తప్పదు. మానవ జాతిని, వన్యప్రాణులు,



జలచరాలతో సహామొత్తం భూమిని ప్రభావితం చేస్తున్న ప్లాస్టిక్ వైరస్‌ను అరికడితే తప్ప ఉపయోగం ఉండదు. ప్రపంచ సమస్యగా మారిన ఈప్లాస్టిక్ సహజంగా విచ్ఛిన్నం అయ్యే అవకాశాలు లేవు. నదులు, మహాసముద్ర తీరాలు కలుషితం అయిపోతున్నాయి. పర్యావరణ సమతుల్యతపరంగా అత్యంత ఆందోళనకర పరిణామ అంశంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా యేటా బిలియన్ల కొద్దీ ప్లాస్టిక్ కవర్ల వినియోగం యథేచ్ఛగా సాగుతోంది. పర్యావరణం దెబ్బతినడానికి ఇంతకన్నా మరో రుజువు అవసరం లేదన్నమాట అక్షర సత్యం. ఎప్పుడో 30 సంవత్సరాల క్రితం దేశంలో పది నుంచి పదిహేను వేలయూనిట్ల పాలిథిన్ ఉత్పత్తి అయ్యేది. ఇప్పుడు ఇది మూడు నుంచి నాలుగు లక్షల యూనిట్లకు చేరుకుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. భవిష్యత్తుకు అరిష్ట సంకేతంగా మారినప్లాస్టిక్ వినియోగానికి చరమగీతం పాడకపోతే మానవాళి చివరి అంకానికి చేరక తప్పదు. అందుకే ప్రపంచదేశాలన్నీ ప్లాస్టిక్ కాలుష్యకారక సమస్యలపైపోరాటం చేస్తున్నాయి. దీని వ్యర్థపదార్థాలు విష వాయువులు ఉత్పత్తికి దారితీయడాన్ని గమనించి నిషేధంవైపు దృష్టిపెట్టాయి. అయితే ఆధునిక నాగరికతలో ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గకపోగా పెద్ద సమస్యలే సృష్టిస్తున్నాయి. పాలిథిన్ కారణంగా ఏర్పడే కాలుష్యాన్ని అరికట్టి సాధారణ జీవన విధానం తీసుకురావడం ప్రభుత్వాల వల్ల అయ్యేపనికాదు. ప్రజలే ముందుకు రావాలి. ప్లాస్టిక్ నివారణలో భాగం కావాలి. భూమిమీద ప్లాస్టిక్ ఎంతతగ్గితే సముద్రంలో అంత తక్కువగా చేరుతుంది. ఇందులో సందేహం ఇసుమంతయినా లేదు. ఒకప్పుడు పట్టణాల్లో మాత్రమే కనిపించిన ప్లాస్టిక్ వస్తువులు రానురానూ మారుమూల ప్రాంతాలమధ్య తిరుగాడుతూ ప్రజలను బానిసల మాదిరిగా చేశాయి. ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్‌వ్యర్థాల ఉత్పత్తిలో తొలిమూడు స్థానాల్లో సింగపూర్, ఆస్ట్రేలియా, ఒమన్ దేశాలు ఉన్నాయి. ఇతర దేశాలతో పోలిస్తే మనం కొంతదిగువన ఉన్నా, చుట్టూ ఉన్న పరిసరాలను చూస్తే సమస్య పెనుభూతంలా కనిపించకమానదు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని భావిస్తే ఉత్పత్తి తగ్గించాలి. అందుకు ప్రభుత్వాలు ధైర్యం చేయవు. దానికి కారణాలు అనేకం. ఇప్పటి ఆంక్షలు ప్లాస్టిక్ వినియోగానికి అడ్డువచ్చినట్టు కనిపిస్తాయే తప్ప ఆ పని చేయలేవు. చేష్టలుడిగి చూస్తున్న వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వాలు భవిష్యత్తులో భారీమూల్యం చెల్లించుకోవాల్సిన అవసరం వస్తుంది. ఎంతకాలమైనా భూమిలో కలిసిపోని ప్లాస్టిక్ కవర్ల నిషేధం ఆజ్ఞలు నీరుకారిపోతున్నాయి. ప్లాస్టిక్ వాడకం మీద విమర్శలు ఎదుర్కొంటున్న వేళ వాడిపారబోసిన వ్యర్థ పదార్థాలకు అర్థాన్ని, ప్రయోజనాన్ని కల్పించే ప్రయత్నం చేస్తున్నారు ఆంధ్రరాష్ట్ర అధికారులు. ప్లాస్టిక్ రహదారుల నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్న దశ కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ తరహా పనులు మొదలుపెట్టింది. పొరుగు రాష్ట్రం కర్ణాటకలో ప్లాస్టిక్ వ్యర్థాలతో టైల్స్ తయారు చేయడం మొదలు పెట్టారు. ప్లాస్టిక్ కవర్లను రీసైకిల్ చేయడం ద్వారా పర్యావరణహిత టైల్స్ తయారు చేస్తున్నట్లు సదరు సంస్థ ప్రకటించింది. చట్టం చేసినా ప్రయోజనం అంతంత మాత్రం. అవగాహన ఫలితం కూడా అంతే. దాని ప్రభావం అతిస్వల్పంగానే ఉంటోంది. అందరూ పూర్తి భాగస్వాములైతే తప్ప ప్రయోజనం ఉండదు. అయితే ప్లాస్టిక్ నిషేధం చుట్టూ రాజకీయ కాలుష్యం ఉన్నంతవరకూ ఈ పీడ పోదు. భయాందోళన కూడా పోదు. ప్లాస్టిక్ భూతం మానవాళిని మింగేసే పనిలో ఉంది. ఆదమరిస్తే అమాంతం నోట్లో వేసుకోడానికి, మింగేయడానికి సిద్ధంగా ఉంది. •

## నందిగామలో ఆశా వర్కర్ల నిర్బంధం

నందిగామ , ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8వ తేదీన విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న ఆశా వర్కర్లను వెళ్ళనివ్వకుండా ఇళ్ల దగ్గరికి వెళ్లి డ్యూటీ చేసి దగ్గరికి వెళ్లి ముందస్తు నోటీసులు ఇవ్వడం బెదిరించడం



ఇళ్ల దగ్గర మగ పోలీసులతో హౌస్ అరెస్ట్ చేయడం చాలా దుర్మార్గం అని సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ డిమాండ్ చేశారు. గురువారం నందిగామ పోలీసులు ఆశా వర్కర్ల అరెస్టు చేసి నందిగామ పోలీస్ స్టేషన్‌కు తరలించి నిర్బంధించారు. పోలీసులు దౌర్జన్యమును ఆశా వర్కర్స్ ఖండించారు. సిఐటియూ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యల్ని పరిష్కరించవలసిన ప్రభుత్వాలు పరిష్కరించకపోగా, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపాలని ప్రయత్నం చేయటం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల కోసం ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించుకున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోకపోగా విజయవాడలో జరిగే ధర్నాని విచ్చిన్నం చేయాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయటం చాలా దుర్మార్గమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు తిరుమల దేవి, మార్తమ్మ, అమృత, సుజాత, ప్రేమీల, కవిత తదితరులు పాల్గొన్నారు.

## దేవినేని చంద్రశేఖర్‌కు ఘననివాళి



కంచికచర్ల, ఫిబ్రవరి 8 ప్రభాత వార్త : మాజీ మంత్రి దేవుని ఉమామహేశ్వరరావు సోదరుడు దేవినేని చంద్రశేఖర రావు గురువారం తెల్లవారు జామున అనారోగ్యంతో హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ నందు మృతి చెందారు. వారి పార్థిన దేహాన్ని కంచికచర్లలోని వారి స్వగృహామునకు తరలించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ పార్థివదేహాన్ని స్థానిక తెదేపా నేతల తోపాటు జనసేన, వైసిపి నాయకులు కూడా సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కేశినేనిశివనాథ్ (చిన్ని) నెట్టెం రఘురాం జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య శ్రావణ్ కుమార్ నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక ఆరుణ్ కుమార్ విజయవాడ మైలవరం ఎమ్మెల్యేలు దేవినేని అవినాష్ వసంత కృష్ణ ప్రసాద్ నందిగామ జనసేన పార్టీ కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవి కంచికచర్ల మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు పలువురు దేశం నాయకులు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.

## సచివాలయాల పరిధిలో 'నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు'

నందిగామ, ఫిబ్రవరి 8 ప్రభాత వార్త : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరక శ్రీయుత జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ వారి సూచనల మేరకు నందిగామ పట్టణ పరిధిలో గల అన్ని సచివాలయాల



పరిధిలో నవరత్నాలు - పేదలందరికీ ఇల్లు కార్యక్రమము క్రింద లబ్ధిదారులకు మంజూరు కాబడిన లబ్దిదారుల సచివాలయాల నందు ప్రభుత్వం వారు మంజూరు చేసిన స్థలం రిజిస్ట్రేషన్ చేయించుకోవలసినదిగా కోరడమైనది. అదేవిధంగా ఈ రోజు 5వ సచివాలయ పరిధిలో 9వ వార్డు నందు చావల భాగ్యమ్మ, వయస్సు 72 సంవత్సరాలు అర్జీ దారునికి వారి యొక వేలిముద్రలు, కంటి ఐరిష్ లు సాంకేతిక పరమైన లోపం కారణం తోసుకోలేకపోయినందున నందిగామ సబ్ రిజిస్ట్రార్ సహకారంతో వారి యొక్క నవరత్నాలు పేదలందరికీ ఇల్లు క్రింద వార్కి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయడమైనది. పట్టణములో సచివాలయం నందు కుల గణన మరియు నవరత్నాలు పేదలందరికీ ఇండ్లను సచివాలయల ద్వారా రిజిస్ట్రేషన్ చేయి ప్రక్రియను తనిఖి చేయడం జరిగినది. కావున నందిగామ పట్టణ ప్రజలందరు ఈ గొప్ప సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోనవలసిదిగా కోరుకోనుచున్నాము. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సవాలకు స్వామివారి రథం ముస్తాబయ్యేనా?

నందిగామ, ఫిబ్రవరి 8 ప్రభాత వార్త : వేలకోట్ల రూపాయలు ఆస్తులు ఉన్న రామలింగేశ్వర స్వామి ఎప్పుడు చూసినా ఉత్సవాల సమయంలో ప్రజల డబ్బుతోనే మమ అంటూ అధికారులు ప్రయత్నం చేస్తున్నారని హిందూ సంఘాలు ఆరోపించినా దేవాలయ అధికారులకు చీమకుట్టినట్లైన ఉండట్లేదని



బిజెపి నియోజవర్గ కన్వీనర్ శ్రీ సీతారామయ్య అన్నారు. గురువారం స్థానిక రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద రేపు 23వ తేదీ జరగబోవు రథం తిరణాలకు ఇవాల్టి వరకు రధమును రిపేర్ చేయించుకోవటం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికి ఆర్యవైశ్య నాయకులు నకరికంటి నరేష్ కుమార్ మాట్లాడుతూ క్రిందటి సంవత్సరం కూడా పది రోజుల ముందు 30 లక్షలు ఖర్చుపెట్టి తీసుకొచ్చిన కొత్త రథం మూడు గంటల్లోనే విరిగి కూర్చోని ప్రజలను భక్తులను భయభ్రాంతులకు గురి చేసిందని అయినా నేడు అధికారులకు విషయం తెలిసిన తిరిగి అదే పద్ధతిలో ఇంకొక మూడు రోజుల్లో రథం తయారవుతుందని చెప్పటం పట్ల ప్రజలు భక్తులు ఆగ్రహం వ్యక్త పరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో క్రమంలో ఎన్టీఆర్ జిల్లా స్పోక్స్ పర్సన్ కేదార్నాథ్ శర్మ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీ కొత్త సాంబశివరావు దళిత మోర్చా నాయకులు కటుకూరి సుందర్రావు మహిళ మోర్చ నాయకులు కటుకూరి సుందర్రావు మహిళా మోర్చ నాయకురాలు శ్రీదామ కృష్ణకుమారి సీనియర్ నాయకులు మొక్కపాటి నరసింహారావు మున్నంగి కామేశ్వరరావు బుర్ర వెంకట్రావు తుటారి కృష్ణ లక్ష్మణ్మా మహంకాళి కోటేశ్వరరావు అనుముల నరేంద్ర ఊటుకూరి సత్యనార్యాణ గుప్తా కరెంటు పంతులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ ఎంపీపీగా ఆకుల హనుమంతురావు

నందిగామ ,ఫిబ్రవరి 8 ప్రభాత వార్త : నందిగామ మండల పరిషత్ ఎంపీపీగా ఆకుల హనుమంతరావు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పదవి బాధ్యతలను చేపట్టారు.



ప్రస్తుతం ఎంపీటీసీగా, మండల పరిషత్ వైస్ ఛైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్న ఆకుల హనుమంతరావు అలియాస్ రంగా ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంపీపీగా పనిచేసిన అరిగేల సుందరమ్మ అనారోగ్య కారణంగా రాజీనామా చేసిన సంగతి నందిగామ మండల పుర ప్రజలకు విదితమే, ఎంపీడీవో వి విశ్వనాథం మండల పరిషత్ సిబ్బంది పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిని ఆకుల హనుమంతరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీపీగా పదవి బాధ్యతలు చేపట్టిన ఆకుల హనుమంతరావు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను వేఱ వెంటనే పరిష్కరిస్తానని, ప్రజా సంక్షేమానికి ప్రజలకు అండదండగా ఉంటానని హనుమంతరావు అలియాస్ రంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నాయకులు నెలకుదిటి శివ నాగేశ్వరావు, ఐతవరం సర్పంచ్ నాయుడు ఉదయలక్ష్మి, రాఘవపురం ఎంపీటీసీ పెసరమల్లి రామాదేవి, గ్రామ నాయకులు పెసరమల్లి సురా కొండ, తదితరులు పాల్గొన్నారు.

## టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్‌గా వెంకటాచలం

గుంటూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కొత్త ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్‌గా వెంకటాచలం హెచ్ నియమితులయ్యారని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటాచలం లైఫ్ ఇన్సూరెన్స్, అసెట్ మేనేజ్‌మెంట్, కస్టోడియల్ సర్వీసెస్‌లో 27 సంవత్సరాల అనుభవం వుందన్నారు. సేల్స్, డిస్ట్రిబ్యూషన్, స్ట్రాటజీ, బిజినెస్ అండ్ ప్రాసెస్ డెవలెప్‌మెంట్, కీ అకౌంట్ మేనేజ్‌మెంట్లో నైపుణ్యం కలిగివున్నారన్నారు.

## భార్యపై హత్యాయత్నం



నందిగామ, ఫిబ్రవరి 8 ప్రభాత వార్త : భార్యపై భర్త హత్యాయత్నం చేసిన ఘటన మండల పరిధిలోని అనాసాగరం మారుతి నగర్‌లో ఉన్న మామిడి తోటలో గురువారం జరిగినది. సేకరించిన సమాచారం మేరకు కామా మరియమ్మ అనే వివాహిత మహిళను తన భర్త రాజేష్ గొంతు నిలిపి హత్య చేయబోతుండగా భార్య మరియమనమ పెద్ద పెద్దగా కేకలు వేయటంతో చుట్టుపక్కల వారు రావడంతో అక్కడి నుంచి భర్త రాజేష్ పరారైనారు. ఆమె మెరకు గాయం అవ్వటంతో అక్కడే నున్న స్థానికులు సహాయంతో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భర్త రాజేష్ స్వగ్రామం చందర్లపాడు మండలం కోనయపాలెం గ్రామం తెలిసినది. అయితే తన భార్య మరియమ్మ కొంతకాలంగా కాపురానికి రాకుండా ఉండటంతో ఇలాంటి ఘటనకు పాల్పడినట్లుగా సమాచారం తెలియ వచ్చినది.పోలీసులు విచారణ చేపట్టారు.

## కైనెటిక్ గ్రీన్ నూతన ఆవిష్కరణ

విజయవాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కైనెటిక్ సంస్థ గ్రీన్ ఈ లూనాను మార్కెట్లో ప్రవేశపెట్టినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర రోడ్ల రవాణా మంత్రి నితిన్‌గడ్కరి, భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి డా హనీఫ్ ఖురేషీతో కలిసి ఆవిష్కరించారు. ఉద్గార రహిత రైడ్‌ను అందిస్తుందని గడ్కరి ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం సంస్థ సిఇఒ సులజ్జ ఫిరోడియా మొత్వాని మాట్లాడుతూ కైనెటిక్ ఈ లూనా ఎలక్ట్రిక్ మొబిలిటి యొక్క రంగంలో ముందంజలో నిలుస్తుందన్నారు.

# విజయవాడ వార్త



## 'డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి'



కంచికచర్ల, ఫిబ్రవరి8 ప్రభాత వార్త : కంచికచర్ల పోలీస్ స్టేషన్లో ఆశా కార్యకర్తల ఆందోళన చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ఛలో విజయవాడకు తరలివెళ్తున్న వారిని మండలంలోని దొనబండ చెక్ పోస్ట్ వద్ద గురువారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. ఛలో విజయవాడ కార్యక్రమానికి అనుమతి లేదంటూ, పోలీసులు నిలువరించి వారిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రభుత్వం తీరును, పోలీసులు అక్రమ అరెస్టును ఆశా కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వంకు వ్యతిరేకంగా పోలీస్ స్టేషన్లో ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నిరంతరం మంచినీటి సరఫరా : మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త: మంచినీటి సరఫరాలో ఎటువంటి ఆలస్యం ఉండకూడదని నిరంతరం మంచినీటిని ప్రజలకు అందించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి,కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లు గురువారం క్షేత్రస్థాయిలో 31వ డివిజన్‌లో పర్యటించి డివిజన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూసుకోవాలన్నారు.నిరంతరం పారిశుద్ధ్య నిర్వహణ జరుగుతూ ఉండాలని, కాలువల్లో పూడికలు నిరంతరం తీస్తూ ఉండాలని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి సమస్యలు,వర్షపు నీరు వెళ్ళే కాలువలను పరిశీలించి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ కొత్త పైపులైన్ల కోసం తవ్విన రోడ్డును నాణ్యతా ప్రమాణాలతో ఎప్పటికప్పుడు పునరుద్ధీకరిస్తూ ఉండాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు దోమల సమస్య దూరం చూసేందుకు జరుగుతున్న యాంటీ లార్వా ఆపరేషన్స్ నిరంతరం తీవ్ర స్థాయిలో జరిపించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. అనధికార ఆక్రమణలను తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూసుకోవాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పెనుమత్స శిరీష,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ రామకోటేశ్వరరావు,సూపరింటెండెంట్ ఇంజనీర్ రామో మ్రహనరావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-2 శ్రీనివాస్,బయాలజిస్ట్ సూర్యనాయక్,టౌన్ ప్లానింగ్ సిబ్బంది,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## 'వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం' సబ్సిడీలు వెంటనే విడుదల చేయాలి

### - ఏపిఎస్ ఆర్టీసీ హైర్‌బస్ ఓనర్స్ అసోసియేషన్

విజయవాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాసం సబ్సిడీలు వెంటనే విడుదల చేయాలని ఏపిఎస్ ఆర్టిసి బస్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సర్వేష్ కోరారు. గురువారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతు 26 జిల్లాల్లో సుమారు 10వేలమంది ఎంఎస్ఎంఇ యూనిట్లు కలిగి ప్రత్యక్షంగా , పరోక్షంగా వేలాదిమందికి ఉపాధి




కల్పిస్తున్నారన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు నెలకొల్పిన ఎస్సి, ఎస్టీ యువతకు జగనన్న ప్రభుత్వం 2021లో రు.1124కోట్లు మొదటి విడత రాయితీలు విడుదల చేసిందన్నారు. ఆ తదుపరి సంక్షేమ క్యాలండర్‌లో పొందుపరిచిన విధంగా 6నెలల ఒకాకె విడుదల చేయాల్సి వుండగగా నేటివరకు విడుదల చేయకపోవడంతో బ్యాంకులోన్లు కట్టలేక చాలామంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సేవారంగంలో ఆర్టిసి హైర్‌బస్సులు పొందుతున్న లబ్దిదారులు రాయితీలు అందక బస్సులు నడపలేని పరిస్థితి నెలకొందన్నారు. కాబట్టి వెంటనే ప్రభుత్వం ఈ సబ్సిడీలను సహృదయంతో స్పందించి విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి పి బాలయ్య, కోశాధికారి జి రాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిప్రపత్తులతో షబేమేరాజ్



ఎ కొండూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: ఎ కొండూరు మండలంలో ముస్లీం సోదరులు షబేమేరాజ్ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. మండలంలోని చీమలపాడు మదీనా మస్జీద్‌లో ఇమామ్ ఎండి బషీర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. షబేమేరాజ్ ప్రాముఖ్యతను బషీర్ వివరించారు. ఎ కొండూరు, కంభంపాడు, కృష్ణారావుపాలెం తదితర గ్రామాల్లో షబేమేరాజ్‌ను ముస్లీం సోదరులు జరిపారు. అనంతరం మిఠాయిలు స్వీట్లు పంపిణీ చేశారు.

## నూతన నియామకం



ఎ కొండూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : ఉమ్మడి కృష్ణాజిల్లాల సమాచార హక్కు చట్ట న్యాయ పోరాట సమన్వయ కమిటీ ఇన్‌చార్జ్‌గా ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం గ్రామానికి చెందిన కె.రత్నారావును కృష్ణాజిల్లా అధ్యక్షుడు కె.రాంబాబు ఎంపిక చేశారు. ఈ మేరకు సమాచార హక్కు చట్టం ద్వారా పరిపాలన అంశాలను ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యవంతులు చేయడానికి తనవంతు కృషి చేస్తానని రత్నారావు గురువారం మీడియా సమావేశంలో తెలిపారు.

## వ్యవసాయ రంగానికి రాష్ట్రప్రభుత్వం పెద్దపీట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త : ప్రకృతిలో మానవ మనుగడలో భూమిపాత్ర కీలకం,భూమికి మానువులకు విడదీయరాని బంధం నెలకొందని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ పేర్కొన్నారు.భారతదేశ వ్యవసాయ రంగంలో అధునాటన సాంకేతికత సవాళ్ళు మరియు వ్యూహాలు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక సూచన అంశంపై రెండు రోజుల




జాతీయ సదస్సు గురువారం డైక్‌మెన్ ఆడిటోరియంలోని వేణుగోపాలరెడ్డి సెమినార్ హాల్లో ఘనంగా ప్రారంబ మైంది.ప్రారంభానికి ఎకనామిక్స్ విభాగ సీనియర్ అధ్యాపకులు ఆచార్య సిఎస్ఎన్ రాజు అధ్యక్షత వహించారు. ముంబైలోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్,స్కూల్ ఆఫ్ డెవలప్‌మెంట్ స్టడీస్,సెంటర్ ఫర్ పబ్లిక్ పాలసీ డైరెక్టర్ అబ్దుల్ షబాన్ కీలక ఉపన్యాసం అందించారు.ఎకనామిక్స్ విభాగాధిపతి,జాతీయ సదస్సు డైరెక్టర్,ప్రొఫెసర్ కడిమి మధుబాబు, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ,సోషల్ సైన్స్ ఫ్యాకల్టీ డీన్ ఆచార్య ఎం.త్రిమూర్తిరావు,ఆర్ట్స్ కామర్స్ అండ్ లా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ స్వరూపరాణి లు వ్యవసాయరంగం ఆధునికత అంశంపై సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం సదస్సు సావనీరు,పుస్తకాలను ఆవిష్కరించారు.

## యు డిజర్వ్ మోర్ కాంపెయిన్

విజయవాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : జియో-బిపి (రిలయన్స్ బిపి మొబిలిటి లిమిటెడ్ యొక్క ఆపరేటింగ్ బ్రాండ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ మరియు బిపి యొక్క ఫ్యూయల్ రిటైలింగ్ ఆపరేటింగ్ బ్రాండ్ యొక్క ఉమ్మడి వాణిజ్యం) ప్రయాణాలకు ఒక ప్రముఖ సొల్యూషన్ ప్రొవైడర్, భారతదేశపు ఫ్యూయలింగ్ అనుభవాన్ని పెంచే తమ విలక్షణమైన ప్రతిపాదనలను చూపించే తమ యు డిజర్వ్ మోర్ కాంపైను విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.

## వెల్డింగ్ సిలిండర్ పేలి ఒకరికి గాయాలు



చందర్లపాడు ,ఫిబ్రవరి 8 ప్రభాత వార్త : చందర్లపాడు మండల పరిధిలోని ముప్పాళ్ళ గ్రామంలో వీర వెంకట రాఘవేంద్ర వుడ్ ప్రోడక్ట్ ఫ్యాక్టరీలో ప్రమాదం గురువారం చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు ఆర్క్ వెల్లింగ్ సిలిండర్ పేలడంతో జితేందర్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైదనయ చికిత్స కోసం విజయవాడకు తరలించారు.

## బూంబాక్స్ రెండో ఎడిషన్ ప్రారంభం

విజయవాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : లివింగఖ ఇటఖ లార్జ్ స్ఫూర్తిని పురస్కరించుకుని రెండవ ఎడిషన్ ది ఒరిజినల్ సౌండ్ ఆఫ్ జనరేషన్ లార్జ్‌ను ప్రారంభిస్తున్నట్లు సీగ్రామ్స్ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంగీత ఉత్సవంలో బాలివుడ్‌లో అత్యంత ఇష్టపడే మెలోడీలు హిప్‌హాప్ పల్సటింగ్ బీట్లను కలుస్తాయన్నారు. ఈనెల 7న ముంబైలో జరిగిన ప్రత్యేక ప్రివ్యూలో, బ్రాండ్ రాయల్‌స్టాగ్ బూమ్‌బాక్స్ రెండవ ఎడిషన్‌లో స్టోర్‌లో వాటిని ఆవిష్కరించామన్నారు

## కేశినేని చిన్నికి నేతల ఘనస్వాగతం



నందిగామ, ఫిబ్రవరి 8 ప్రభాత వార్త : నందిగామ మండలంలోని రామిరెడ్డి పల్లి శివారు గుమ్మడిదూరు క్రాస్ రోడ్డు వద్ద కేశినేని ఫౌండేషన్ అధినేత టీడీపీ నాయకుడు కేశినేని శివనాద్ (చిన్ని) జగ్గయ్యపేట టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరామ్ రాజగోపాల్‌ను ఏటిపట్టు గ్రామాల నాయకులు ఘన స్వాగతం పలికారు, పెనుగంచిప్రోలు పర్యటనకు వెళుతున్న కేశినేని చిన్న శ్రీరామ్ తాతయ్యలను ఏటి పట్టు టీడీపీ నాయకులు మన్నే కళావతి, తోటనాగమల్లేశ్వరావు, సిహెచ్ శేషగిరిరావు పలు గ్రామాల నాయకులు కలిశారు. కొంతసేపు నాయకులతో రాబోయే ఎన్నికల నేపథ్యంలో పలు గ్రామాలలో పర్యటనలపై మాట్లాడం జరిగినది.

## పోలీసుల నిఘాలో ఆశ వర్కర్లు

ఎ కొండూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : తమ డిమాండ్ల సాధనకై ఆశవర్కర్లు ఛలో విజయవాడ పిలుపు మేరకు విజయవాడ వెళ్లే ఆశవర్కర్లపై పోలీసులు బుధవారం నుండి నిఘాపెట్టి బస్సుల్లో ఆటోల్లో వెళ్లే ఆశవర్కర్లను బుధవారం ఉదయం విజయవాడ తిరువూరు జాతీయ రహదారి ఎ



కొండూరు మండలం చీమలపాడు జంక్షన్‌లో తిరువూరు సిఐ ఎస్‌కె అబ్దుల్ నబి, తిరువూరు సెక్టార్-2 ఎస్సై జివివి సత్యనారాయణ గంపలగూడెం ఎస్సై బి.శ్రీను ఎ కొండూరు ఎస్సై లక్ష్మి సిబ్బందితో సిఐ బస్సులు, ఆటోలు కార్లను తనిఖీ చేస్తున్నారు. గురువారం ఉదయం ఎపిలోని ముంపు గ్రామాలు రంపచోడవరం, ఏటపాకకు చెందిన 12మంది ఆశవర్కర్లను ఆటోలో అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ చీమలపాడు జంక్షన్‌లో సిఐ అబ్దుల్ నబీ ఆధ్వర్యంలో ఎస్సైలు సత్యనారాయణ శ్రీను, ఎస్సై శ్రీను, ఎఎస్సై లక్ష్మి, సిబ్బంది ఆకాష్, బాషా తదితరులు టెంట్లు వేసి నిఘా ముమ్మరం చేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు.

## భారీగా తరలివెళ్లిన టిడిపి ఎస్సీ సెల్ శ్రేణులు

ఎ కొండూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ ఆటోనగర్‌లోని టిడిపి కార్యాలయంలో విజయవాడ పార్లమెంట్ టిడిపి నాయకుడు కేశినేని శివనాథ్ (చిన్ని) జిల్లా పార్టీ



అధ్యక్షుడు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ సెల్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొనేందుకు ఎ కొండూరు మండలం చీమలపాడు నుండి తిరువూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మేకల రామారావు (జాన్) నాయకత్వంలో విజయవాడకు కార్లలో బయలుదేరిన వీరిని మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి జెండా ఊపి సాగనంపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు, పి.గిరిబాబు, చెంచయ్య, స్టాలిన్, మండల బిసి సెల్ నాయకుడు బెజవాడ శంకర్, మైనార్టీ నాయకుడు ఎస్‌కె కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## హిస్టరీ విభాగంలో పిహెచ్‌డి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త : వర్సిటిలోని హిస్టరీ విభాగంలో పరిశోధన చేసినందుకు ఎమ్ఎస్‌కే కృష్ణజ్యోతికి పిహచ్ డి ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తెలిపారు."మున్సిపాలిటీస్ ఆఫ్ వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఇన్ ఏలూరు మున్సిపాలిటీ (1850-1950)ఏ కేస్ స్టడీ"అనే అంశంపై పరిశోధన చేసినందుకు కృష్ణజ్యోతికి పిహెచ్‌డిని అందించారు.పరిశోధన పర్యవేక్షకులుగా డాక్టర్ కెవిఎన్ రాజు వ్యవహరించారని ఆమె తెలిపారు.


### విజయవాడ నగరపాలక సంస్థ
### షార్టు టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు

ఆర్.సి.యస్. 3-120004/2020-E.No.51564 తేది.08-02-2024

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన డా.యస్.టి.ఆర్. కమర్షియల్ కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్ నందలి ఈక్రింది పట్టికలో తెలుపబడిన షాపులను లీజుకు కేటాయించుటకు టెండరు-కం-బహిరంగ వేలము ప్రక్రియ ద్వారా నిర్వహించుటకు టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

**డా.యన్.టి.ఆర్. కమర్షియల్ కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్ నందలి షాపులు:**

| వ. నెం. | కేటగిరి | ఖాళీ షాపుల నెం | ఒక్కొక్క షాపు / ఫ్లాట్ ఫారముల విస్తీర్ణము (చ॥అ॥లలో) (ఒక్కొక్కటికి) | ఆఫీసువారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ గుడ్‌విల్ (ఒక్కొక్కటికి) రూ. | ధరావత్తు (EMD) (ఒక్కొక్కటికి) రూ. | నెలసరి అద్దె (ఒక్కొక్కటికి) రూ. | షెడ్యూలు ఖరీదు + (GST) (ఒక్కొక్కటికి) రూ. | లీజు కాల పరిమితి |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | డా॥ యన్.టి.ఆర్. కమర్షియల్ కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్ నందలి షాపులు (జనరల్ వారికి) | 59 | 222 | 5,99,400/- | 1,49,850/- | 16,650/- | 3,000/- + 540 (GST) = 3,540/- | 3 సం॥లు |
| 2 | | 60 | 222 | 5,99,400/- | 1,49,850/- | 16,650/- | | |
| 3 | | 61 | 222 | 5,99,400/- | 1,49,850/- | 16,650/- | | |
| 4 | | 62 | 222 | 5,99,400/- | 1,49,850/- | 16,650/- | | |

షెడ్యూలు వివరములు:

❖టెండరు షెడ్యూల్ జారీ చేయు కాలవ్యవధి: తేది.09-02-2024 నుండి 22-02-2024 వరకు (ఉ॥ 11.00.గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు)

❖టెండరు దాఖలు చేయు సమయము : తేది. 23-02-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

❖బహిరంగ వేలము నిర్వహించు సమయము: తేది. 23-02-2024 సా॥ 4.00 గం॥లకు

❖టెండరు షెడ్యూల్ పొందుటకు, దాఖలు చేయు మరియు బహిరంగ వేలము నిర్వహించు ప్రదేశము: ఎస్టేట్ సెక్షన్ సత్యనారాయణపురంలోని సర్కిల్ II కార్యాలయము ఆవరణ.

యితర వివరముల కొరకు సత్యనారాయణపురంలోని సర్కిల్ II- కార్యాలయము ఆవరణలో గల ఎస్టేట్ సెక్షన్ నందు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

గమనిక: టెండరు తేది, సమయము, ప్రదేశము మార్పుటకు, టెండరు ఆమోదించుటకు, తిరస్కరించుటకు కమీషనరు గారికి అధికారము కలదు.

సం/- ఎస్టేట్ ఆఫీసర్

## సిఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన 'మల్లెల'



చిలకలూరిపేట,ఫిబ్రవరి8,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని అసెంబ్లీ వద్ద మర్యాదపూర్వకంగా చిలకలూరిపేట వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు కలిశారు.కొద్దిసేపు నియోజకవర్గ విషయాలపై సంభాషించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పలువురు మంత్రులు, శాసనసభ్యులు, రాజేష్‌నాయుడికి శుభాకాంక్షలు తెలియచేశారు.

## 'ప్రత్తిపాటి'ని కలిసిన తెలుగుయువత నేతలు



చిలకలూరిపేట,ఫిబ్రవరి8,ప్రభాతవార్త: పట్టణంలోని టిడిపి క్యాంపు కార్యాలయంలో గురువారం తెలుగుయువత రాష్ట్ర నాయకులు జరపల సీతారాంనాయక్, పొనుగుబాటి సుమంత్ శ్రీధర్‌ల ఆధ్వర్యంలో పలువురు యువకులు మాజీమంత్రి ప్రత్తిపాటిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి యువతకు ఎన్నో అలవికాని హామీలు ఇచ్చి ఘోరంగా మోసంచేశారని అన్నారు. అలాంటి దుర్మార్గపు పాలనను తరిమికొట్టే విధంగా యువకులమంతా సిద్దంగా ఉన్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీయే యువకులకు న్యాయం చేస్తుందని అలాంటి పార్టీని అధికారంలోకి తేవటానికి మా వంతు కృషాచేస్తామని వారు తెలిపారు. అనంతరం వారిని ప్రత్తిపాటి శాలువాకప్పి అభినందించారు.

## టిడిపి నేత మృతికి నివాళి



చిలకలూరిపేట,ఫిబ్రవరి8,ప్రభాతవార్త: మండలంలోని పసుమర్రు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు షేక్ ఫరీసా గురువారం మృతిచెందారు. విషయంతెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పసుమర్రులోని వారి నివాసానికి వెళ్లి ఫరీసా భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతని తెలియచేశారు. ప్రత్తిపాటితోపాటు టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, గుర్రం నాగపూర్ణచంద్రరావు, మద్దూరి వీరారెడ్డి, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఫరీసాకు నివాళులు అర్పించారు.

## టిడిపి నేత కుటుంబానికి పరామర్శ

చిలకలూరిపేట,ఫిబ్రవరి8,ప్రభాతవార్త: పట్టణంలోని 31వ వార్డు పురుషోత్తమపట్నానికి చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకుడు అచ్చుకోల విజయభాస్కర్ సతీమణి ఇటీవల అనారోగ్యానికి గురిఅయ్యారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం వారి నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రత్తిపాటితోపాటు జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను వంచించిన ప్రభుత్వం : 'జనసేన' నేత బాలాజీ

చిలకలూరిపేట,ఫిబ్రవరి8,ప్రభాతవార్త: నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ విమర్శించారు.గురువారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 50వేల ఉపాధ్యాయపోస్టులు ఖాళీ ఉండగా,కేవలం ఎన్నికల కోసం 6,100 పోస్టులకు మాత్రమే డీఎస్సీ ఏర్పాటుచేయడం భాదాకరమని అన్నారు. ఈ విధంగా నిరుద్యోగులను వంచించిన ప్రభుత్వానికి రానున్న ఎన్నికలలోబుద్ది చెపుతారని పేర్కొన్నారు. నిజంగా నిరుద్యోగులపై జగన్‌సర్కార్‌కు ప్రేమ ఉంటే ఖాళీగా ఉన్న 30వేల ఉపాధ్యాయపోస్టులను భర్తీచేయాలని ఆయన డిమాండ్‌చేశారు. పాదయాత్ర సందర్బంగా అప్పుడు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25వేల ఉపాధ్యాయ పోస్టులను మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తానని చెప్పి 5 సంవత్సరాలు ఊరించి ఇప్పుడు చావుకబురు చల్లగా చెప్పినట్లు 6,100 పోస్టులకు డీఎస్సీ ప్రకటించడం మెగా మోసం అని అన్నారు. అందులోనూ అప్రెంటీస్ విధానం తీసుకువస్తున్నారని, దానిని గతంలో రాజశేఖర్‌రెడ్డి తీసివేశారని, అప్రెంటీస్‌ను రద్దుచేయాలని ఆయన డిమాండ్‌చేశారు. జనసేన, తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం వస్తేనే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఉద్యోగాలు వచ్చేవరకు నిరుద్యోగులకు ఆసరాగా రూ4వేలు నెలకు ఎర్పాటుచేస్తామని జనసేన అధినేత ఉమ్మడి మేనిఫెస్టోలో చేరుస్తున్నామని ప్రకటన చేసిన సంగతి గుర్తుచేశారు. నిరుద్యోగులను మెగా మోసం చేసిన జగన్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులే కూలుస్తారని బాలాజీ తెలిపారు.



## బ్రాహ్మణ సంక్షేమానికి మేలు చేసింది తెదేపానే: 'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట,ఫిబ్రవరి8,ప్రభాతవార్త: రాష్ట్రంలో బ్రాహ్మణ సంక్షేమానికి చిత్తశుద్దితో కృషిచేసింది ఎవరైనా ఉన్నారంటే అది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం పట్టణంలోని ఆదిత్య బ్రాహ్మణ సేవాసంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా ప్రత్తిపాటిని వారి నివాసంలో కలసి సత్కరించి వేదాశ్వీరచనం చేశారు. ఈ సందర్బంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఆ



వర్గంలోని పేదలు, మధ్యతరగతివారి ఉన్నతికి ఎంతో మేలుచేస్తే జగన్ ప్రభుత్వం ఆ స్ఫూర్తిని మొత్తం నీరుగార్చిందని ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వస్తే బ్రాహ్మణ కార్పొరేషన్‌కు వెయ్యికోట్లు ఇస్తామన్న హామీని జగన్ పూర్తిస్థాయిలో నిలబెట్టుకోలేకపోయారని ప్రత్తిపాటి తెలిపారు. బ్రాహ్మణ సేవాసమితి ప్రతినిధులు మాట్లాడుతూ వేద పండితులు, పురోహితులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహకాలు లభించడంలేదని వాపోయారు. అందుకే గతంలో జరిగిన మేలును గుర్తుపెట్టుకొని మళ్లీ ఆరోజులు తెచ్చుకోవడం కోసం రానున్న ఎన్నికలలో బ్రాహ్మణ సేవా సంఘం తరుపున టిడిపి విజయానికి కృషిచేస్తామని వెల్లడించారు. బ్రాహ్మణులు ఆర్థిక, రాజకీయ, సామాజిక అన్నిరంగాలలో అవకాశం కల్పించేందుకు, వారు ఎదిగేందుకు టిడిపి కృషిచేస్తుందని ప్రత్తిపాటి తెలిపారు.

## రహదారికి అడ్డంగా కట్టిన గోడను తొలగించాలి లేకుంటే.. గ్రామస్థులతో సిఎంను కలుస్తాం ..

చిలకలూరిపేట,ఫిబ్రవరి8,ప్రభాతవార్త: జాతీయ రహదారినుంచి పసుమర్రు గ్రామానికి వెళ్లే పాత రహదారికి 2022వ సంవత్సరంలో అడ్డంగా కట్టిన గోడను తొలగించకపోతేపసుమర్రు గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు, ఆ రోడ్డు ప్రక్కనే పొలాలు, స్థలాలు ఉన్న 2వేలమంది బీసి,ముస్లీం,ఇతర కులస్థులతో కలిసి పెద్దఎత్తున ధర్నాను త్వరలో నిర్వహించనున్నట్లు వైసిపి కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, వైసిపి నాయకులు విడదల చిన లక్ష్మినారాయణ (చిన కాపు), దశరధరామయ్య, పసుమర్రుకు చెందిన వైసిపి నాయకులు గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. 1956వ సంవత్సరంలోనే జాతీయ రహదారినుంచి పసుమర్రుకు ఆ రహదారి ఉన్నదని వారు తెలిపారు. 2005 వ సంవత్సరంలో పసుమర్రు బ్రిడ్జి పడిపోయిన సందర్బంలో అప్పుడు శాసనసభ్యులుగా ఉన్న మర్రి రాజశేఖర్ రూ6లక్షలతో మట్టి రోడ్డును నిర్మాణం చేశారని అన్నారు. అనంతరం 19లక్షలతో మెటల్ రోడ్డును నిర్మాణం చేశారు. పసుమర్రు గ్రామానికి వెళ్లే ప్రజలు పట్టణంలో ట్రాఫిక్‌లో వెళ్లకుండా ప్రత్యామ్మాయంగా ఈ రోడ్డు ఎంతో ఉపయోగంగా ఉంటుందని వారు తెలిపారు. కాగా ఆ రోడ్డులో చివరన కొంతభాగం బ్రాహ్మణులకు సంబందించినది ఉన్నది.





అదిమొత్తం ఎకరం 50సెంట్లు కాగా 73 సెంట్లును 2010లోవిడదల లక్ష్మినారాయణ కొనుగోలు చేశారు. మిగిలిన 77 సెంట్లు రోడ్డుక్రింద దక్షిణం వైపున పోయిఉన్నది. ప్రభుత్వ రికార్డులు, విడదల లక్ష్మినారాయణ కొనుగోలు చేసిన డాక్యుమెంటులలో కూడా దక్షిణం ప్రక్కన రోడ్డు ఉన్నదని దానికి సంబందించిన రికార్డులను విలేకరుల సమావేశంలో వారు చూపించి ఆ రికార్డు కాపీలను విలేకరులకు అందచేశారు. కాగా 2019లో 16/1ఎ సర్వేనెంబర్ వేయించి ఆ 77 సెంట్లును మంత్రి కుటుంబీకులు రిజిష్టర్ చేయించుకున్నారు. కాగా మంత్రిగా అయిన 6నెలలకు మంత్రి మామగారు రహదారికి అడ్డంగా గోడ నిర్మాణం చేసి, పసుమర్రు ప్రజలకు, ఆ ప్రాంతంలో ఉన్న రైతులు, రైతుకూలీలు, స్థలాల యజమానులు వెళ్లే వీలులేకుండా చేయడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు సమావేశంలో తెలిపారు. మంత్రి విడదల రజిని తిరిగి చిలకలూరిపేటనుంచి పోటీ చేసినట్లయితే తమ సమస్య పరిష్కారం అయ్యేదని తాముభావించామని వారు తెలిపారు. కాగా ఇప్పుడు ఆ సమస్య పరిష్కారం కోసం పోరాటం చేయడం కోసం పసుమర్రు గ్రామ ప్రజలతోపాటు, ఆ రహదారి పక్కనే ఉన్న 2వేలమంది బీసి,ముస్లిం, ఇతర కులస్తులతో కలిసి సిద్దంగా ఉన్నామని వారు తెలిపారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కాకపోతే వారి గుంటూరులోని వారి కార్యాలయం ముందు కూడా ధర్నాచేయడానికి సన్నాహాలు చేస్తున్నామని వారు తెలిపారు. ఆ తదుపరి ముఖ్యమంత్రి దృష్టికి కూడా ఈ విషయాన్ని గ్రామ ప్రజలతో కలిపి తీసుకువెళతామని వారు వివరించారు.

# పల్నాడు జిల్లా వార్త



## 'కోట్లాది ప్రజల గుండెచప్పుడు వైఎస్సార్, సిఎం జగన్'

నరసరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : కోట్ల ప్రజల గుండెచప్పుడు వైఎస్సార్, సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిలు అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. యాత్ర సినిమా -2 ప్రీమియర్‌కు హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రాజనందారెడ్డి, డాక్టర్ ఏవివి రామలింగారెడ్డి, డాక్టర్ ఓరుగంటి శేషిరెడ్డి, డాక్టర్ శ్రీనివాసరెడ్డి తదితరులు కేక్ కట్ చేసి మిఠాయిలను పెంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ 175కు 175 లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ఎన్నికలకు సిద్ధమైందన్నారు. స్ట్రాంగ్ లీడర్, ఎమోషనల్ జర్నీతో సిఎం జగన్ అభిమానులకు పండుగను ఈ సినిమా తీసుకువచ్చిందన్నారు. పాదయాత్రను కీలక అంశంగా చూపించడం జరిగిందన్నారు. దర్శకత్వం వహించిన మహి వి.రాఘవ అద్భుతంగా సినిమాను చూపించారని తెలిపారు. జరిగిన చరిత్రను, ఐదేళ్ళ పాలనను, మనస్సున్న నేత ప్రజలకు చేసే మంచిని చూపించారన్నారు. సిఎం జగన్ పడిన కష్టాలు, ఎదుర్కొన్న ఇబ్బందులు, ఆయనపై చేసిన కుట్రలు కళ్ళకు కట్టినట్లు యాత్ర-2 చూపించిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కర్లకుంటలో రూ.12.7 కోట్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలు : గోపిరెడ్డి

రొంపిచర్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : మండలంలోని కర్లకుంట గ్రామంలో రూ.12.7 కోట్లతో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గ్రామంలో రూ.50 లక్షల జలజీవన్ మిషన్ పథకంతో ప్రతి ఇంటికి మంచినీటి పథకం అమలు చేస్తామన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే గోపిరెడ్డితో పాటు ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం పర్యటించారు. నూతనంగా నిర్మించిన ఆర్‌బికే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, సి.సి.రోడ్లు, బిసి కమ్యూనిటీ హాల్‌ను వారు ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామంలో ఎంతో అభిమానంతో తమపై పూలవర్షం కురిపించి స్వాగతం పలకడం సంతోషంగా ఉందన్నారు. రైతులకు మంచి చేసేందుకే రైతు భరోసా కేంద్రాలు పని చేస్తాయన్నారు. అందరికీ ఆరోగ్యం అందించేందుకు హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేశామన్నారు. వివిధ పథకాలతో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది గొప్ప సేవలను గ్రామంలోని వారికి అందిస్తున్నారని, గడప వద్దకే అన్ని రకాల సంక్షేమాన్ని తీసుకువచ్చారని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.



## బాలికలకు కరాటే డ్రస్‌లు పంపిణీ



నరసరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : పట్టణంలోని కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా రూ.25 వేలు ఖరీదు చేసే కరాటే డ్రస్సులను విద్యార్థినులకు అందించారు. పాఠశాలలో ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రమీలారాణి, కరాటే మాస్టర్ చైతన్యదీప్తి తదితరులు పాల్గొని మాట్లాడారు. నాగసరపు సుబ్బరాయగుప్తా మాట్లాడుతూ మహిళలు తప్పనిసరిగా ఆత్మరక్షణ కోసం కరాటే వంటి విద్యలను అభ్యసించాలని సూచించారు. ఆపద సమయాలలో స్వీయ రక్షణ ఎంతో ముఖ్యమని తెలిపారు. చదువులో కూడా విద్యార్థినులు ముందంజలో ఉండాలన్నారు. విద్యార్థినులకు ఎంతో ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమానికి తనవంతు సహాయం చేయడం సంతోషంగా ఉందని నాగసరపు సుబ్బరాయగుప్తా తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినులు, విద్యార్థినులు నాగసరపు సుబ్బరాయగుప్తాను ఘనంగా సత్కరించారు.

## వైకాపా పాలనలో అభివృద్ధి శూన్యం, అప్పులు ఘనం : జివి

నరసరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : వైకాపా పాలనలో అభివృద్ధి శూన్యం...అప్పులు ఘనమని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. గురువారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, పార్టీ డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, గోనుగుంట్ల కోటేశ్వరరావు, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, ఆర్.జగారావు, షరీఫ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ బడ్జెట్ అంకెల గారడి అన్నారు. బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్ట్‌లకు ఏ మాత్రం నిధులు లేవన్నారు. పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో కనీసం త్రాగునీరులేదన్నారు. వరికపూడిసెల, గోదావరి నీటిని కృష్ణా కుడి కాలువకు అనుసంధానం చేయడం వంటి అంశాలకు వైకాపా కనీస ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులు పెట్టి వైకాపా నీచ రాజకీయాలు చేస్తుందన్నారు. బిజెపి నాయకులు అమిత్‌షా పిలుపు మేరకు చంద్రబాబు ఢిల్లీ వెళ్ళడం జరిగిందని, రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఆయన ఢిల్లీ వెళ్లారని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు తెలియజేశారు. డాక్టర్ అరవింద్‌బాబు, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు ఖచ్చితంగా వైకాపాకు తగిన బుద్ధి చెప్తారన్నారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో ఆ పార్టీ నాయకులు చేసిన పాపాలు, తప్పులు వారి పాలిట శాపంగా మారబోతున్నట్లు టిడిపి నాయకులు తెలియజేశారు.



## పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మల్లారెడ్డి నియామకం



నరసరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది దేశిరెడ్డి మల్లారెడ్డి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు నియామకపత్రాలు అందజేశారు. కాగా 1987లో ఏలూరు సిఆర్ రెడ్డి కళాశాలలో న్యాయశాస్త్రాన్ని అభ్యసించడం జరిగిందన్నారు. ఆయన తండ్రి దేశిరెడ్డి వెంకటరెడ్డి వద్ద వృత్తిలో నైపుణ్యాలను, మెళకువలను నేర్చుకున్నట్లు పిపి మల్లారెడ్డి తెలిపారు. 2010 నుండి 2013 వరకు నరసరావుపేట 13వ అదనపు జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాధ్యతలను ఆయన నిర్వహించారు. తిరిగి రెండవ పర్యాయం 2024 ఫిబ్రవరిలో ఆయన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాధ్యతలను దేశిరెడ్డి మల్లారెడ్డి చేపట్టారు. కాగా ఆయనకు బార్ అసోసియేషన్ సభ్యులు, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలను తెలియజేశారు.

## 'తిరుమల' కళాశాలలో రక్తదాన శిబిరం

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని గురువారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ ఆధ్వర్యంలో శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. మొత్తం 150 మంది విద్యార్థులు రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ తెలిపారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో డి.హనుమంతరావు, డాక్టర్ కె.కాంతికుమార్ పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారి ఆలయానికి రూ.1.20 లక్షలు విలువైన సిమెంట్ వితరణ

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ పునర్ నిర్మాణ పనులకు రూ.1.20 లక్షల విలువ చేసే సిమెంట్ బస్తాలను దాతలు విరాళంగా అందజేశారు. వివరాలను ఆలయ ఛైర్మన్ కొత్త సాంబశివరావు, ఆలయ ఈవో టి.సుధాకరరెడ్డిలు గురువారం తెలియజేశారు. హైదరాబాద్‌కు చెందిన టి.ఆంజనేయులు రూ.1.20 లక్షల విలువ గల సిమెంట్ బస్తాలను అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఎం.వి.వేణుమాధవ్, బదరీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న మోదీ ప్రభుత్వం : సిపిఎం



సత్తెనపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందని సిపిఎం నాయకులు వి.కృష్ణయ్య అన్నారు. జనరల్ బాడీ సమావేశాన్ని స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కొత్త ఉద్యోగాలు కల్పించకపోవడంతో 45 కోట్ల మంది నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒకే దేశం, ఒకే చట్టం, ఒకే పన్ను పేరుతో రాజ్యాంగానికి మోడీ తూట్లు పొడిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు విజయ్‌కుమార్, గద్దె చలమయ్య, ఏవిఎన్ గోపాలరావు, అనుమోలు లక్ష్మీశ్వరరెడ్డి, వై.రాధాకృష్ణ, రవిబాబు, బాలకృష్ణ, మల్లేశ్వరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంకొండ మల్లయ్యకు కన్నా నివాళి



సత్తెనపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : మండల కేంద్రమైన నకరికల్లులో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ, మాజీ ఎంపిపి నాగోతు శౌరయ్యలు గురువారం పర్యటించారు. గ్రామంలోని బెల్లంకొండ మల్లయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్లయ్య చిత్రపటానికి కన్నా లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీకి మలయ్య అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన లేని లోటు బాధాకరమన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



**వైద్యశాలలో కన్నా పరామర్శ...**

నర్సింగపాడు గ్రామానికి చెందిన పుల్లంశెట్టి భాను అనారోగ్యంతో నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ వైద్యశాలకు వెళ్ళి భానును పరామర్శించారు. అలాగే ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. డాక్టర్ సింగరాజు సాయికృష్ణ ఉన్నారు.

## అధికారులకు శిక్షణ, అవగాహన



సత్తెనపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల నమోదుకు సంబంధించి శిక్షణ, అవగాహన కార్యక్రమం ఆర్డీవో వి.మురళీకృష్ణ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఓటర్ల నమోదు గురించి వివరాలను తెలియజేశారు. సహాయ ఓటర్ల నమోదు అధికారులు, సెక్టార్ ఆఫీసర్లకు సంబంధించి శిక్షణ జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్‌పై ఈ సందర్భంగా పలు సూచనలు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల పరిశీలన, ప్రీపోల్, పోస్ట్ పోల్, విధులు, బాధ్యతలు వివరించామన్నారు. నియోజకవర్గ పరిధిలో ఐదుగురు ఏఈఆర్‌ఓలు, 31 మంది సెక్టార్ ఆఫీసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండలంలో 'కన్నా' పర్యటన



సత్తెనపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : మండలంలోని రామకృష్ణాపురం, మురళీనగర్ గ్రామాలలో గురువారం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. అనంతరం ఇంటింటికి వెళ్ళి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం కన్నా లక్ష్మీనారాయణ గ్రామ ప్రజలతో మాట్లాడారు. మహాశక్తి పథకంతో ఒక్కొక్కరికి రూ.15 వేలు ఆడపడుచులకు అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. ఏడాదికి రూ.20 వేలను రైతులకు అందిస్తామన్నారు. ఇంటింటికి ఉచితంగా రక్షిత మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ప్రజా వ్యతిరేకంగా ఉందని కన్నా లక్ష్మీనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చౌట శ్రీనివాసరావు, అమరేశ్వరరావు, నలబోతుల శ్రీనివాసరావు, ఎం.మోహనకృష్ణ, యర్రా రత్తయ్య, సొంటినేని బాబు, ఎల్లినేడి లక్ష్మితులసి, బండారుపల్లి సంధ్య, దూదేకుల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత చైతన్యయాత్రలు

రాజుపాలెం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : నియోజకవర్గంలో మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు దళిత చైతన్యయాత్రలు నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు పి.పెద్దిరాజు, మండల ఎస్.సి.సెల్ అధ్యక్షులు శనగపూల వెంకయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం బలహీన వర్గాల వారిని ఏ విధంగా మోసం చేసిందో వివరిస్తున్నామన్నారు. జగన్ ప్రభుత్వం రద్దుచేసిన 27 ఎస్సీ పథకాలను కరపత్రాలలో ముద్రించి ఇంటింటికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.వెంకటేశ్వర్లు, నందగోపాలరావు, పత్తిపాటి వెంకయ్య, గోదా ఆదాం, కోటయ్య, చెన్నయ్య, నరసింహారావు, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.



## యువతి అదృశ్యంపై ఫిర్యాదు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : మతిస్థిమితం లేదని చెబుతున్న ఓ యువతి అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వన్‌టౌన్ సి.ఐ. కృష్ణారెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని ప్రకాష్‌నగర్ కోడెల శివప్రసాదరావు పార్కు సమీపంలో ఉన్న వీసా స్వరూపారాణి ఈ నెల 1వతేదీ నుండి కనిపించడం లేదని ఆమె సోదరుడు ఆనంద్, అమ్మమ్మ వేళ్ళమణిలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనడం జరిగిందన్నారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన స్వరూపారాణి మతిస్థిమితం సక్రమంగా లేదని కుటుంబసభ్యులు తెలిపారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు పట్టణ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ 9440796224 కు తెలియజేయాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణారెడ్డి కోరారు.

## వేద పాఠశాలలో శ్రీగిరి జోహో యాకిన్ వర్ధంతి

చిలకలూరిపేట,ఫిబ్రవరి8,ప్రభాతవార్త: పట్టణంలోని వేదపాఠశాలలో గురువారం పాఠశాల మాజీ డైరక్టర్ శ్రీగిరి జోహో యాకిన్ ప్రధమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల అద్యాపకులు, విద్యార్దులు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. పాఠశాలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, పాఠశాల అభివృద్దిపథంలో నిలపటానికి చేసిన కృషిని, వారియొక్క నిరాడంబర జీవితాన్ని, నిరుపేద పిల్లల భవిష్యత్‌కోసం వారు పడిన తపన గురించి, వారి అభివృద్దికోసం ఆయన చేసిన ఆలోచనలను అందరూ గుర్తుచేసుకున్నారు. పాఠశాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి,పాఠశాల ప్రిన్సిపల్ వాణీ, ఆపరేషన్ హెడ్ జోసెఫ్, కోఆర్డినేటర్ జోసెఫ్, పాఠశాల ఇన్‌చార్జి స్వరూపా, టీనా, ఉపాధ్యాయ బృందం, విద్యార్దిని, విద్యార్దులు పాల్గొన్నారు.



## రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన

చిలకలూరిపేట,ఫిబ్రవరి8,ప్రభాతవార్త: 35వ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా పట్టణంలోని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌నందు గురువారం విద్యార్దులకు, వారి తల్లిదండ్రులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిభందనలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న స్థానిక మోటారు వాహనాల తనిఖీ అధికారి టివి నాగలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యంగా మైనర్ పిల్లలు వాహనాలు నడపకూడదని, తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇవ్వకూడదని, మైనర్ పిల్లలకు ట్రాఫిక్ నిభందనల పట్ల అవగాహన లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రమాదం ఎదురైనప్పుడు త్వరగా స్పందించలేరని ఈ సందర్బంగా తెలిపారు. కావున మైనర్ పిల్లలు మోటార్‌సైకిళ్లు, కార్లు, కారు రేసింగ్‌లకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ సదస్సులో పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఆర్‌టిసి డిఎం రాంబాబు, పాఠశాల డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపల్ భాష తదితరులు పాల్గొన్నారు.



## పల్లెపాలెంను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా: 'వేగేశన'

బాపట్ల,ఫిబ్రవరి8,ప్రభాతవార్త:పల్లెపాలెం గ్రామంలోని ప్రజలకు కష్టమొస్తే మీకు నేనుతో డుగా ఉంటానని,మీరు దైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ పల్లెపాలెం ప్రజలకు హామీ ఇచ్చారు. మండల పరిదిలోని ముత్తాయపాలెం .పల్లెపాలెం గ్రామాల్లో ఇంటింటికి తెలుగుదేశం,మీ మాట,నాబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ ఒక్కసారి అలో చించండి తెలుగుదేశం పార్టీని



గెలిపించండి,పల్లెపాలెం గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానాన్నరు. తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు అందజేయడం జరుగుతుందన్నారు. అడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500 లు అందజేయడం జరుగుతుందన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలెండర్‌లు అందజేయడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,జనసేన పార్టీ నాయకులు,జనసైనికులు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు

## పోలింగ్ స్టేషన్లలో వసతులు కల్పిస్తాం

పొన్నూరు, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త: మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతులు కల్పిస్తామని, ప్రశాంతమైన వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తహశీల్దార్ రసపుత్ర సూర్యనారాయణ సింగ్ చెప్పారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సూర్యనారాయణసింగ్ మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకొంటున్నారు. ఇప్పటికే అనేక పోలింగ్ కేంద్రాలలో వసతులు కల్పించామని, ఇంకేమైనా కల్పించాల్సి ఉంటే వాటిని కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, త్రాగునీరు, వికలాంగుల సౌకర్యార్ధం ర్యాంప్ నిర్మాణం తదితరాలను చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన వసతులను కల్పిస్తున్నట్లు చెప్పారు. ఓటర్లు కూడా అధికారుల సూచనలను పాటిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మండల పరిధిలోని దండమూడి, పచ్చలతాడిపర్రు, మునిపల్లె తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు.




## ఆటోనగర్ శాశ్వత అధ్యక్షునిగా ఎండి ఉస్మాన్ మేస్త్రీ

పొన్నూరు, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త: పొన్నూరు శాశ్వత ఆటోనగర్ యూనియన్ అధ్యక్షుడిగా ఎండి మస్తాన్ మేస్త్రీని సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ఉస్మాన్ మేస్త్రీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆటోనగర్ సాధించేందుకు కృషి చేస్తామ న్నారు పొన్నూరు కార్మికుల ఎన్నో ఏళ్ళ కలను సాకారం చేసే దిశగా అడుగులు వేస్తామన్నారు. అనంతరం ఉస్మాన్ మే స్త్రిని యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రహంతుల్లా, సుబాని, ఎస్‌డి బాబు, జిలాని, శ్రీనివాసరావు,అన్వర్ సిరాజ్, మనోజ్‌కుమార్, ఎం శ్రీనివాసరావు తదితరులున్నారు.



## విద్యార్థులకు చదవడం-రాయటం నేర్పించాలి

పొన్నూరు, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త: ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థికి చదవడం, వ్రాయడం నేర్పించాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. మండల పరిధిలోని మునిపల్లె మండల పరిషత్ పాఠశాలను గురువారం సందర్శించారు. విద్యార్థులకు సంబంధించిన హాజరు పట్టీలను పరిశీలించారు. ఇటీవల జరిగిన ఎఫ్ఎ-3పరీక్షల ఆన్స్ షీట్లను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి రిపోర్టులను పరిశీలించారు. విద్యార్థులచే చదివించడం, వ్రాయించడం వంటి కృత్యాలను చేయించారు. విద్యార్థులంతా ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా చదవాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆకాంక్షలను తీర్చే విధంగా చదవాలన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందన్నారు.



## డిప్యూటీ కమిషనర్‌గా రవణమ్మకు పదోన్నతి



పొన్నూరు, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త: సాక్షి శ్రీ భావనారాయణస్వామి, శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామివారి దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్.రవణమ్మకు డిప్యూటీ కమీషనర్‌గా పదోన్నతి లభించింది. ఈమె గుంటూరులోని లాలాపేట శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణాధికారిగా, పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవాలయం ఎగ్జిక్యూటివ్‌గా ఆఫీసర్‌గా పనిచేశారు. అనంతరం గుంటూరు జిల్లా అసిస్టెంట్ కమీషనర్‌గా పనిచేశారు. ప్రకాశం జిల్లా సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వహించారు. చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం, బోయకొండ గంగమ్మ దేవాలయం అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేశారు. అనంతరం పొన్నూరు సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న నేపథ్యంలో పదోన్నతి లభించింది. శ్రీశైలం మల్లిఖార్జునస్వామి దేవాలయం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(డిప్యూటీ కమీషనర్)గా పదోన్నతి కల్పించి బదిలీ చేశారు. రవణమ్మ ఏ దేవాలయంలో పనిచేసినా అక్కడి నాయకులు, భక్తులు, అధికారుల విశ్వాసాన్ని పొందారన్న కీర్తిని సంపాదించుకున్నారు. రవణమ్మ పనిచేసిన దేవాలయాల్లో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఆ దేవాలయాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశారన్న పేరును సంపాదించుకున్నారు.

## వైభవంగా శ్రీజ్ఞాన సాయిబాబా వేడుకలు

మంగళగిరి, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త : పెదవడ్లపూడిలో చైతన్య నగర్‌లో గల శ్రీజ్ఞాన సాయిబాబా 9వ వార్షికోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.సాయినాధునికి ప్రత్యేక ంగా పూలతో అలంకరణ దేవాలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి,6వేల మందికి అన్నసంతర్పణ చేశారు.ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.పూజా కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవా ్వది కిరణ్‌చంద్,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య,సీనియర్ నాయకులు మాదల రమేష్‌బాబు,మాజీ సర్పంచ్ చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు,యేళ్ళ శంకరరావు,కాపారపు శ్రీను,భావన శ్రీనివాసరావు,ఆలయ కమిటీ సభ్యులు,సైకం శివయ్య,ఏసుబాబు,నాగళ్ళ రామకృష్ణ,ఒడూరి నాగమణి,లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.



## 'మాల,మాదిగలకు సామాజిక న్యాయప్రకారం సమానంగా సీట్లు కేటాయించాలి'

మంగళగిరి, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో ఏపి లో ఎస్సీ రిజర్వ్ 29అసెంబ్లీ సీట్లు,4పార్లమెంట్ సీట్లలో మాదిగలకు సగం సీట్లు అన్ని రాజకీయ పార్టీలు కేటాయించి సమన్యాయం చేయాలని ఏపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ డిమాండ్ చేశారు.స్థానిక ఐబిఎన్ భవన్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం మీడియా సమావేశంలో వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ గత ఎన్నికల్లో 21అసెంబ్లీ,3పార్లమెంట్ సీట్లను మాలలకు వైఎస్ జగన్ కేటాయించి కేవలం మాదిగలకు 8అసెంబ్లీ సీట్లు,1 పార్లమెంట్ స్థానాన్ని మాత్రమే ఇచ్చి మాదిగలపై వివక్షత చూపించారని ఆయన విమర్శించారు.సామాజిక న్యాయం గురించి మాట్లా ్డుతున్న వైఎస్ జగన్ తన సొంత జిల్లా కడపజిల్లాలో రెండు ఎస్సీ రిజర్వుడు సీట్లలో మాదిగలకు బద్వేలు,మాలలకు రైల్వే కోడూరు స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు.వైసీపీకి చిత్తశుద్ది ఉంటే మాదిగ కార్పొరేషన్ లిడ్ క్యాప్ సంస్థకు ఎన్ని కోట్లు నిధులు కేటాయిస్తారు వారి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు.ఈ మీడియా సమావేశంలో పులిపాక ప్రవీణ్‌జాన్,ఏపి ఎమ్మార్పి ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

# బాపట్ల జిల్లా అభివృద్ధిపై కలెక్టర్ రంజిత్‌బాష ప్రత్యేక దృష్టి

### - ప్రజలకు మెరుగైన వసతులు,సేవలే గ్రామ దర్శిని లక్ష్యం 70 గ్రామాలకు ప్రత్యేక అధికారులు: ప్రతి నెలలో గ్రామాలను దర్శించనున్న జిల్లా అధికారులు

బాపట్ల,ఫిబ్రవరి8,ప్రభాతవార్త: మెరుగైన వసతులు,మేలైన ప్రభుత్వ సేవలు గ్రామీణులకు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష బావించారు. దానిలో బాగంగానే బాపట్ల జిల్లాలను మరింత అభివృద్ధిపథంలో నడిపంచడానికి ఆయన ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. మనస్సులో వచ్చిన అలోచనకు ఆయన కార్యరూపం ఇచ్చారు ,అదే గ్రామదర్శిని,గ్రామదర్శిని పేరుతో క్షేత్రస్థాయిలో కి పరిపాలన వ్యవస్థ వెళ్లేందుకు శ్రీకారం చుట్టారు.ప్రజలకుఅందే సేవలు మరింత మెరుగ్గా ఉండాలని,బలోపేతం చేస్తూ మెరుగులు దిద్దాలని ప్రణాళికలు రచించారు.ప్రతి గ్రామాన్ని సరి చేయాలని,అదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకున్నారు.ప్రతి గ్రామాన్ని జిల్లా అధికారులు నిశితంగా పరిశీలించే బృహత్తరయజ్ఞం చేపట్టారు.గ్రామదర్శిని పేరుతో ఒక్కొక్క గ్రామాన్ని ఎంపికచేసి అక్కడ తిష్ట వేసిన సమస్యలలను పరిష్కరించడానికి చరనయలు తీసుకుంటున్నారు.ప్రతి నెల ఈ కార్యక్రమం కొనసాగేలా ప్రణాళికలురూపొందించారు.77 మంది అదికారులను70 గ్రామాలకు నియమించారు.

**గ్రామదర్శిని లక్ష్యాలివే:** గ్రామ సచివాలయాలు,అంగన్‌వాడీ కేంద్రాలు,ప్రభుత్వ వసతి గృహాలు,ప్రభుత్వ పాఠశాలలు,వైద్య ఉపకేంద్రాలు,గ్రామ పంచాయితి కార్యాలయాలను సందర్శించటమే ముఖ్య ఉద్దేశ్యం .తొలిసారిగా బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల నందిరాజుతోట పంచాయితీలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష విస్తృతంగా పర్యటించారు.గ్రామ సచివాలయం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,నాడు నేడు పాఠశాల అభివృద్ధి పనులు,అంగన్ వాడీ కేంద్రం,చెత్త సంపద కేంద్రం,పసువుల కోరకు వినియోగించే చెరువును సందర్శించారు.హైదర్‌పేటలోని ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. నందిరాజు తోటలో గ్రామదర్శిని కార్యక్రమం ప్రారంభ సూచికగా తొలుత మొక్కలు నాటి స్మృతివనం శిలాఫలకాన్ని ఆయన అవిష్కరించారు.ప్రభుత్వ సేవలన్నీ గ్రామస్థాయిలో ప్రజల వద్దకుచేర్చడమే గ్రామదర్శిని కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.ప్రజలతో ఆయన మమేకమై ప్రభుత్వ సేవలు ,వసతులు,సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు



మొక్కలు నాటుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

అర్హులకు చేరుతున్నాయా అంటూ గ్రామ పెద్దలతో ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన విద్యా,వైద్యం ఎక్కడ అందుతుందో ఆ ప్రాంతం పురోగాభివృద్దిలో పయనిస్తుందన్నారు. ప్రజలంతా సుభీక్షంగా ఉండాలన్నారు.ఆయా గ్రామాల్లో అతనయవసరమైన వసతుల కల్పన పై అధికారులు దృష్టి సారించాలని మార్గ నిర్దేశం చేశారు.ప్రతిపాదనలు రూపొందించినతరువాత అంచానాల నివేదికలు తక్షణమే పంపాలని సూచించారు,ఇప్పటికే రెండు పర్యాయాలు గ్రామదర్శిని కార్యక్రమాన్ని చేపట్టగా 1,245 సమస్యలు అధికారులు గుర్తించారు.అందులో 1000 సమస్యలు పరిష్కరించడం పై ఆయన అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డివో జి.రవీందర్,సిడిపివో శైలజ,ఈవోపిఆర్‌డి పులి శరత్‌బాబు,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 'రహదారి భద్రత మనందరి బాధ్యత '

బాపట్ల,ఫిబ్రవరి8,ప్రభాతవార్త: రహదారి భద్రత మనందరి బాధ్యత అనే లక్ష్యంతో వాహనదారులు వాహనాలను నడపాలని మోటారు వాహన తనీఖీ అధికారి డి బి వి రంగారావు తెలిపారు.35వ రహదారి భద్రత వారోత్సవాలులో బాగంగా బాపట్ల రవాణా శాఖఅధ్వర్యంలో డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ నందు గురువారం అటో డ్రైవర్స్ కు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా మోటారు వాహన తనీఖీ అదికారి రంగారావు మాట్లాడుతూ అటో డ్రైవర్‌లు నిర్లక్ష్యంగా ,ర్యాష్‌గా డ్రైవింగ్ చేయకూ డదన్నారు. పరిమితికి మించి అటోలలో ప్రయాణికుల్ని ఎక్కించ కూడదన్నారు. డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోనివ్వ కూడదని, మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. వాహనాన్ని నడిపే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అందువలన సెల్‌ఫోన్ వినియోగించకూడదన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు.ఫోర్ విలర్ వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు. రోడ్డు భద్రత పై డ్రైవర్‌లచే ప్రతిజ్ఞ చేయించారు.మరో ముఖ్య అతిధి మెడికల్ అదికారి మాట్లాడుతూ రోడ్ ప్రమాదం జరిగిన మొదటి గంట (గోల్డెన్ అవర్)లోపు బాదితులకు సరైన వైద్య చికిత్సా అందించి ప్రానాలుకాపాడవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో మోటారు వాహన తనీఖీ అధికారులు ప్రసన్నకుమారి,సహాయ మోటారు వాహన తనీఖీ అధికారులు పి.అంకమ్మరావు,బి.కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## 'పొదుపు చేయండి..అధిక రుణం పొందండి'

కొల్లిపర,పిబ్రవరి 8 ప్రభాతవార్త: డ్వాక్రా గ్రూపు సభ్యులు సక్రమంగా పొదుపు చేసుకుంటే అధిక రుణాలు పొందవచ్చని డిఆర్‌డిఏ ఏపిఎం ప్రియదర్శిని పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర స్త్రీశక్తి భవనంలో డ్వాక్రా మహిళలతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రియదర్శిని మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ సభ్యులు నెల నెల క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకుని సంఘాన్ని బలోపేతం చేసుకోవాలన్నారు. బ్యాంకులలో తీసుకున్న రుణాలను కూడా సక్రమంగా చెల్లిం చాలన్నారు.ఆదాయ అభివృద్ధికి మాత్రమే బ్యాంకు రుణాలను వినియోగించా లన్నారు.సమావేశంలో సీసీలు ఎం.శోభారాణి, ఎస్.యుగంధర్, ఎమ్.నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలలో తెనాలి అన్నమయ్య భజనావళి

తెనాలి,పిబ్రవరి 8 ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆదేశాల మేరకు తిరుమలలో గురువారం హరినామ సంకీర్తనలో తెనాలికి చెందిన శ్రీఅన్నమయ్య భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.ఈ భజన కార్యక్రమంలో టీమ్ లీడర్ కారంపూడి రమాదేవి,సంకీర్తన సభ్యులు మాదాల అర్చన,తూనుగుంట్ల దుర్గా మల్లీశ్వరి ఇంకా పదిమంది సంకీర్తన గాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని అందె బాలచంద్రమౌళి,వీరంశెట్టి ఉమామహేశ్వరరావు పర్యవేక్షించారు.వీరికి టీటీడీ దేవస్థానం సుపథం ద్వారా ప్రత్యేక వసతి,దర్శనం ఏర్పాటు చేసారు.



## అక్రమ మద్యం పట్టివేత

తెనాలి,పిబ్రవరి 8 ప్రభాతవార్త: తెనాలి త్రీటౌన్ పోలీస్‌స్టేషను పరిధిలో సిఐ.ఎస్.రమేష్‌బాబు పర్యవేక్షణలో బాలాజీరావు పేట వద్ద అక్రమంగా మద్య ం అమ్ముతున్న ముక్కామల రాంబాబును ఎఎస్‌ఐ దేవప్రసాద్,సిబ్బంది పట్టుకుని కేసు నమోదు చేసి 12 మద్యం బాటిల్స్‌ని సీజ్ చేసారు.



## ఫార్మశీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణపై అవగాహన ఒప్పందం

గుంటూరు విద్య, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మశీ కళాశాల యాజమాన్యం,సిఎస్‌సి అకాడమీ విశాఖపట్నం ఫార్మసీ విద్యార్థులకు ఉపాది నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటుకు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషనం తెలిపారు.ఈ సందర్భంగా సిఎస్‌సి అకాడమీ సలహాదారు వై.రామ్మోహనరావు మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు అవసరమైన డ్రగ్ డిస్కవరీ,క్లినికల్ రీసెర్చ్,డేటా మేనేజ్‌మెంట్,డిఎన్ఏ డికోడింగ్ రంగాల్లో సర్టిఫికేట్ కోర్సు ఆన్‌లైన్‌లో ఏర్పాటుచేయడం వలన ఫార్మసీ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు.కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు,సెక్రటరీ అండ్ కరసా ్పండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు సిఎస్‌సి అకాడమీ సలహాదారు రామ్మోహనరావు కి తమ అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్,ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

### ఆలయ నూతన ఉప కమిషనర్ దాసరి శ్రీరామవరప్రసాదరావు

పెదకాకాని,ఫిబ్రవరి.8,ప్రభాతవార్త: పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామివారి దేవస్థాన నూతన ఉపకమీషనర్ గా దాసరి శ్రీరామవరప్రసాదరావు గురువారం ఉదయం సూమారు 10.30గలకు యస్.శ్రీనివాసరెడ్డినుండి పరిపాలనా పరమైన బాధ్యతలను స్వీకరించారు.ఈ అయన యన్.టి.ఆర్.జిల్లా ,గంపలగూడెం మండలము,నెమలి గ్రామములోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో సహాయకమీషనర్‌గా పనిచేయుచున్నశ్రీరామ వరప్రసాదరావు ఉపకమీషనర్‌గా పదోన్నతి పొంది కాకాని శివాలయంనికి రావటం జరిగింది.అనంతరము బాధ్యతలు స్వీకరించిన తరువాత





శ్రీభ్రమరాంబ శ్రీ మల్లేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు,జరిపించారు.పూతన ఉపకమీషనర్ శ్రీరామ వరప్రసాదరావు కి ఆలయ స్థాపాచార్యులు,ప్రధాన అర్చకులు,అర్చకస్వాములు,వేదపండితులు వేద ఆశీర్వచనము చేసినారు.ఈ సందర్భంగా ఉపకమీషనర్ మాట్లాడుతూశివాలయంనికి వచ్చే భక్తుల సౌకర్యమే ముఖ్యంమని, భక్తుల సౌకర్యార్ధము ఆలయ అభివృద్ధికి పాలకమండలి ఛైర్మన్,సభ్యులతో కలిసి మరింత సౌకర్యవంతమైన వసతులుకు ఏర్పాట్లు చేయుటకు తగు చర్యలు తీసుకొనగలనని తెలిపారు.ఈకార్యక్రమంలో పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకమండలి సభ్యులు గంగవరపు నాగమల్లేశ్వరరావు, గుమళ్ళ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు

## 'రాజకీయంగా కాపులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి'

గుంటూరు విద్య, ఫిబ్రవరి 8,ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ రాజకీయంగా కాపులకు రానున్న ఎన్నికల్లో తగిన ప్రాధాన్యతనిస్తూ గుంటూరు జిల్లాలో ఒక పార్లమెంట్ సీటు,మూడు నుంచి నాలుగు శాసనసభ సీట్లను ఇవ్వాలని టిడిపి అర్బన్ జిల్లా కమిటి కాపు నాయకులు విలేకరుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం ఏర్పాటుకు జనసేన ఎంత అవసరమో టిడిపి కి కాపుఓట్లు అంతే అవసరమని ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో కాపు సామాజిక వర్గం బలం అత్యధికమని ఈ నేపథ్యంలోనే కాపులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని గుంటూరు జిల్లా టిడిపి కార్యదర్శి,ఎర్రగోపు నాగేశ్వరరావు,జిల్లా టిడిపి అధికార ప్రతినిధి బొబ్బిలి రామారావు,అర్బన్ టిడిపి అధికార ప్రతినిధి చింతకాయల రామారావు,అర్బన్ టిడిపి కార్యదర్శి నిశ్శంకరరావు అమర్‌నాథ్,తదితర నాయకులు తెదేపా అధిష్టాన వర్గా నికి పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.రానున్న ఎన్నికల్లో టిడిపిలో ఉన్న కాపు నాయకులు ప్రజల్లోకి వెళ్ళిఓట్లు అడగాలంటే మాకు సీట్లను కేటాయించనిదే ఏ ముఖం పెట్టుకొని ఓట్లు వేయమని ప్రజలను అడగగలమంటూ పేరొ ్కన్నారు.ఇప్పటికైన టిడిపి అధినాయకులు నారా చంద్రబాబునాయుడు,నారా లోకేష్ లు కాపులను గురి ్తంచి జిల్లాలో కాపు కి మూడు నుంచి నాలుగు సీట్లు, ఒక ఎంపి సీట్ కేటాయించాలని కోరారు.



## నులి పురుగుల నివారణపై గోడ ప్రతుల ఆవిష్కరణ

పెదకూరపాడు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : నులి పురుగుల నివారణపై గోడ ప్రతుల ఆవిష్కరణ గురువారం ఎంఈవో వేగుల ప్రసాదరావు, ఎంఈవో -2 సత్యనారాయణ నిర్వహించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆల్‌బెండజోల్ మాత్రలపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలలోని ప్రభుత్వ ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు నూరుశాతం ఆల్‌బెండజోల్ మాత్రల గురించి అవగాహన కల్పించాలన్నారు. 46 పాఠశాలల్లో 5300 మంది విద్యార్థులు ఉన్నారని, నూరుశాతం లక్ష్యంగా ఈ కార్యక్రమం జరుగుతుందని మెడికల్ ఆఫీసర్ తెలిపారు. సూపర్‌వైజర్ దిలీప్‌కుమార్, శ్రీనివాసరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వైకాపాకు విశ్వసనీయత లేదు : టిడిపి

పెదకూరపాడు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : ప్రజలకు, పార్టీ నాయకులకు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంపై ఎటువంటి విశ్వసనీయత లేదని టిడిపి నాయకులు అన్నారు. గురువారం ఆ పార్టీ నాయకులు ఆర్తిమళ్ళ రమేష్ కన్నెగండ్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తెలుగుదేశం మినీమేనిఫెస్టోపై అవగాహన కల్పించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రణాళికను అమలు చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బెల్లంకొండ రామ్‌గోపాల్‌రావు, వడ్లమూడి అప్పారావు, మద్దినేని సత్యం, సాగర్, సురేష్, ముంతాజ్, గంగినేని లీలావతి, మల్లికార్జున, శివకృష్ణ, దిలీప్‌పఠాన్, రాంబాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.





ఇంటి బాధ్యతలన్నీ నెత్తి వేసుకుని అందరి గురించీ ఆలోచించే మహిళల్లో ఎక్కువమంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారని చెబుతున్నారు పలు అధ్యయనాలు. అందుకే, రోజూ గుప్పెడు బాదం గింజల్ని తినమని సూచిస్తున్నారు. మరి దీని ప్రయోజనాలేంటో తెలుసుకుందామా !

# మహిళలకు బలాన్నిచ్చే బాదం !

- బాదం గింజల్లో విటమిన్ ఇ, మెగ్నీషియం, ప్రొటీన్, రైబోఫ్లేవిన్, జింక్ వంటి 15 రకాల పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యం ఉంచేందుకు దోహదపడతాయి. పోషకాల లేమిని తగ్గిస్తాయి.
- ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు యాంటీ ఏజింగ్ గుణాలూ బాదంలో ఎక్కువ. వీటిని తీసుకోవడం వల్ల చర్మం ముడతలు పడకుండా ఉంటుంది.
- ఇందులో ఎక్కువ దొరికే ప్రొటీన్ శక్తి నివ్వడంతో పాటు కండరాల సాంద్రతను పెంచుతుంది. అలానే ఇందులోని విటమిన్ బి2, విటమిన్ ఇ, మెగ్నీషియం, ఫాస్ఫరస్‌లు నరాల పనితీరుని పెంపొందిస్తాయి. అంతేకాకుండా బాదం తినడం వల్ల త్వరగా కడుపునిండినచ భావన కలిగి అతిగా తినే అలవాటు తగ్గుతుంది. ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ తక్కువగా ఉండటం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది.
- బాదం తినడం వల్ల రక్తంలో చక్కెరలు సమన్వయం అవుతాయి. ఇన్సులిన్ ఉత్పత్తి బాగుంటుంది. అలానే, ఇందులో అధిక మోతాదులో లభించే కాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతుంది. కండరాల పనితీరుని మెరుగుపరుస్తుంది.
- శరీరంలో ఎర్రరక్త కణాల శాతాన్ని పెంచి రక్తహీనతను నివారించడంలో ఐరన్ పాత్ర ఎక్కువే. ఫలితంగా మహిళల్లో రక్తహీనత అదుపులోకి వస్తుంది. ఇది బాదం గింజల్లో పుష్కలంగా లభిస్తుంది. శరీరంలోని అన్ని అవయవాలకూ ఆక్సిజన్ సరఫరా సక్రమంగా ఉండేలా చూస్తుంది. మెటబాలిజాన్నీ, వ్యాధినిరోధక శక్తినీ పెంచుతుంది. ▫

# పెద్ద ఆస్తి ఒప్పందంగా చరిత్రకెక్కింది..

ఆస్తిపాస్తుల అమ్మకాలు, కొనుగోళ్ల విషయాల్లో పురుషులే ముందుంటారనుకుంటారు చాలామంది. వీటిపై వాళ్లకే పూర్తి అవగాహన ఉంటుందనుకుంటారు. కానీ ఈ భావన తప్పని రుజువు చేశారు ముంబయికి చెందిన ప్రతికా గుప్తా. ప్రముఖ ఫ్యాషనర్, ఇంటీరియర్ డిజైనర్ అయిన ఆమె. లక్షలు, కోట్లు కాదు.. ఏకంగా వందల కోట్లకుపైగా విలువ చేసే అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌ను కొనుగోలు చేసి వార్తల్లోకెక్కారు. ఆకాశాన్ని ముద్దాడేలా అతి ఎత్తైన భవన సముదాయాల్లో ఉన్న ఈ ఫ్లాట్ విలువ అక్షరాలా రూ.116.42 కోట్లు. గతేడాది చివర్లో జరిగిన ఈ డీల్.. ఆ ఏడాది దేశంలోనే అతిపెద్ద ఆస్తి ఒప్పందంగా చరిత్రకెక్కింది. ఇక ఈ ఏడాది తొలి వారంలో ఈ ఫ్లాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో.. దీని యజమానురాలు ప్రతికా పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. ఈ నేపథ్యంలో ప్రతిక గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం..

ఖరీదైన భవన సముదాయాల్ని, ఎత్తైన ఆకాశహర్మ్యాలను ఆశ్చర్యంగా అలా చూస్తుండిపోతాం. ఇలాంటివి కట్టాలన్నా, కొనాలన్నా ఓ రేంజ్ ఉండాలనుకుంటాం. అలాంటి ఎత్తైన భవన సముదాయాల్లోని ఓ ఖరీదైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసి వార్తల్లోకెక్కారు ప్రతిక.



**సముద్రపు అందాలతో కనువిందు ....**
ముంబయిలోని అతి ఎత్తైన భవన సముదాయాల్లో ఒకటి. జంట భవనాలైన ఇవి కింద పోడియం ద్వారా కలిసిపోయి ఉంటాయి. వీటిలో టవర్-ఎ కంటే టవర్-బి కాస్త ఎత్తైనది. సుమారు 260 మీటర్ల (853 అడుగులు) ఎత్తైన టవర్-బిలో మొత్తం 66 అంతస్థులుంటాయి. ఇందులోని ఫ్లాట్లను వ్యక్తిగత నివాస స్థలాలుగా ఉపయోగించుకుంటున్నారు. ఇక దాదాపు 255 మీటర్ల (839 అడుగులు) ఎత్తైన టవర్-ఎలో 52 అంతస్థులున్నాయి. దీన్ని హోటల్‌గా వినియోగించుకుంటున్నారు. ఇక ఈ రెండు భవనాల్ని కలిపి ఉంచే పోడియం విస్తీర్ణం 12,138 చదరపు అడుగులు. ఇందులో రెస్టరంట్లు, బాల్‌రూమ్స్.. వంటి సదుపాయాలతో పాటు 8 కారు పార్కింగ్ ప్రదేశాలు ఉన్నాయి. ఆకాశాన్ని ముద్దాడేలా ఉన్న ఈ ఎత్తైన భవంతులు.. పశ్చిమాన అరేబియా సముద్రానికి అభిముఖంగా ఉండడంతో.. సముద్రపు అందాలు అచ్చెరువొందిస్తున్నాయని చెప్పచ్చు.

**ఎందుకంత ఖరీదు ..** ఇక ఈ భవనాల్లోని హోటల్స్, నివాస స్థలాల్లోని విలాసవంతమైన సదుపాయాలు, స్విమ్మింగ్ పూల్స్. పడకగదేలే. ఇంటీరియర్స్. అక్కడుండే వారికి స్వర్గపు అనుభూతుల్ని పంచుతాయని చెప్పడం అతిశయోక్తి కాదు. ఇక రాత్రి పూట వెలుగుల్లో ఈ రెండు భవన సముదాయాల అందాలు మరింత రెట్టింపవుతాయట! ఇన్ని సదుపాయాలున్నాయి కాబట్టే ఈ భవనాల్లాగే వీటిలోని ఫ్లాట్ల ఖరీదు కూడా ఆకాశాన్ని తాకుతోంది. ఇంతటి ఖరీదైన, విలాసవంతమైన, అందమైన నివాస స్థలాన్ని గతేడాది రూ.116.42 కోట్లకు కొనుగోలు చేసి వార్తల్లోకెక్కారు ప్రతిక. దీంతో గతేడాది ఇది దేశంలోనే అతిపెద్ద ఆస్తి ఒప్పందంగా చరిత్రకెక్కింది. ఇక ఈ ఏడాది జనవరి 7న దీనికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తైంది. ఇందుకు సుమారు రూ.5.82 కోట్లు వెచ్చించారు ప్రతిక. ఇలా ఒంటి చేత్తో ఇంతటి ఖరీదైన ఆస్తి ఒప్పందం చేయడంతో ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆమె పేరు మార్మోగుతోంది.

**ఫ్యాషనర్.. ఇంటీరియర్ !.......**
వందల కోట్ల విలువ చేసే ఖరీదైన ఫ్లాట్ కొనుగోలు చేసి వార్తల్లోకెక్కిన ప్రతిక వృత్తిరీత్యా ఫ్యాషనర్. ఇంటీరియర్ డిజైనర్ 'నిఫ్ట్', పెర్ల్ అకాడమీ ఆఫ్ ఫ్యాషన్.. వంటి ప్రముఖ



విద్యాసంస్థల్లో ఫ్యాషన్ విద్యనభ్యసించిన ఆమె.. అంజుమన్ ఫ్యాషన్స్ లిమిటెడ్‌తో తన ఫ్యాషన్ కెరీర్ ప్రారంభించారు. 2009-2011 వరకు 'అంజు మెదీ' సంస్థలో డిజైనర్‌గా పనిచేశారు. ఇక 2017లో తన భరతనకుల్ అగర్వాల్‌తో కలిసి 'ప్రతిక నకుల్' పేరుతో ఫ్యాషన్ లేబుల్‌ని ప్రారంభించిన ఆమె.. స్వదేశీ, పాశ్చాత్య సంస్కృతులిన రంగరించి విభిన్న రకాల దుస్తుల్ని రూపొందించారు. ఈ క్రమంలో తనదైన ఫ్యాషన్ సెన్స్‌తో దేశవ్యాప్తంగా ఎంతోమంది ఫ్యాషన్ ప్రియుల మనసు దోచుకున్నారామె. ఎప్పటికైనా ఓ ఇంటీరియర్ బ్రాండ్‌ని ప్రారంభించాలనేది ప్రతిక చిరకాల కోరిక. దీన్ని 2022లో నెరవేర్చుకున్నారామె. ఈ క్రమంలోనే ఇంటీరియల్ డిజైనింగ్ సంస్థను ప్రారంభించిన ఈ బిజినెస్ ఉమన్. ఈ వేదికగా భారతీయ పాశ్చాత్య సంస్కృతుల్ని మేళవించి విభిన్న గృహాలంకరణ వస్తువుల్ని తయారుచేస్తున్నారు. ఇలా తన వ్యాపారాన్ని క్రమంగా విస్తరిస్తూ.. పలు దేశ, విదేశీ ఇంటీరియర్ బ్రాండ్స్‌తోనూ కలిసి పని చేస్తున్నారు ప్రతిక. ప్రస్తుతం ముంబయి, హైదరాబాద్‌లలో స్టోర్లు తెరిచి.. తన ఉత్పత్తుల్ని వినియోగదారులకు చేరువ చేస్తున్నారామె. గృహాలంకరణలో అతివల అభిరుచులు, ఊహలు, భావ వ్యక్తీకరణలకు ప్రాధాన్య మిస్తూ వస్తువులు తయారుచేస్తున్నాం. అని చెబుతోన్న ప్రతిక.. మహిళలు తలచుకుంటే ఏ రంగంలోనైనా రాణించచ్చని తన విజయంతో నిరూపిస్తున్నారు. ▫

# నీళ్లు చిందవిక !



చిన్నచిన్న గిన్నెలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేస్తాం. లేదంటే సింక్ చుట్టూ పేరుకుపోయి వికారంగా కనిపిస్తాయి. కడిగే పని తేలిగ్గానే అయిపోతుంది. కానీ.. చుట్టూ నీళ్లు చిందడం, దుస్తులు తడవటమే చిర్రాస్తుంది. ఆ బాధ నుంచి తప్పించేందుకు స్ప్లాష్ గార్డ్ బోర్డ్ వచ్చేసింది. దీన్ని సింక్‌కు అమర్చితే ఇక నీళ్లు చిందవు. నాణ్యమైన మెటీరియల్‌తో తయారై నందున ఎక్కువ కాలం మన్నుతుంది. ఇదెంత మెత్తగా ఉంటుందంటే అమర్చేటప్పుడు తీసి శుభ్రం చేసేటప్పుడు చేతులకు ఇబ్బంది ఉండదు. స్టీలు, చెక్క కాదు కనుక తుప్పుపట్టదు. అరిటాకు లాంటి ఈ సాధనం వంటింటి అందన్నీ పెంచుతుంది. ▫

# కలసి పని చేసుకోవాలి..

ఉద్యోగినులకు ఇంటి పనులకు బయటివి తోడై ఒత్తిడి పెరిగిపోతుంటుంది. ఇది ప్రత్యక్షంగానో, పరోక్షంగానో భాగస్వామితో విభేదాలకి దారితీస్తుంది. అలా కాకుండా



ఉండాలంటే సానుకూలంగా మెలుగుతూ సమస్యలను పరిష్కరించుకోవాలి.

- పనులన్నీ చకాచకా చేసేయాలన్న తొందరమాని, సులువుగా చేసుకునే మార్గాలేంటో తెలుసుకోవాలి. వాటిని ఆచరణలో పెడితే త్వరగా అలసిపోరు. ఏదైనా ప్రాధాన్యతా క్రమంలో చేస్తే సరి.
- ఇంటి పట్టునుండే మహిళలు అన్ని పనులూ తామే చేసుకోవాలి అనుకుంటారు. అలాకాకుండా భర్తకి, పిల్లలకి కాస్త పనులు చెప్పండి. వారు నాకు చేతకాదు అంటే.. పనులన్నీ ఒక్కదాన్నే చేసుకోవడం కష్టం అవుతోందన్న విషయాన్ని విడమరచి చెప్పండి. వాళ్లూ అర్థం చేసుకుంటారు. మొదటిసారి కాస్త అటు ఇటుగా చేసినా క్రమంగా నేర్చుకుంటారు.
- . ఆఫీసులో అలసిపోయి ఇంటికి వస్తే కాస్తయినా విశ్రాంతి దొరకాలి. ఎవరి పనులు వారు చేసుకోవడం అలవాటైతే..మీకు ఒత్తిడీ ఉండదు. ఇందుకోసం ఇంటిల్లిపాదికీ పని విభజన చేసేయండి తర్వాత ఎవరేం చేశారో పైపైన పరిశీలించుకుంటే సరి. ఏ పనిలోనూ ఎవరూ నిపుణులు కాదు. క్రమంగా అన్నీ వారే ఒంట పట్టించుకుంటారు. ▫

# పటికతో ప్రయోజనాలెన్నో..

అందరికీ తేలిగ్గా దొరికే పదార్థం పటిక, కానీ దీన్నెలా ఉపయోగించాలో చాలామందికి తెలియదు.

**నీటిని శుభ్రపరచటంలో....** వర్షం పడ్డప్పుడో లేదా ట్యాంక్‌లో నీళ్ల అడుగున ఉన్నప్పుడో నీళ్లు మురికిగా రంగు మారి ఇంట్లోకి వస్తుంటాయి.



అలాంటప్పుడు చిన్న పటిక ముక్కనొకదాన్ని నీళ్లున్న బకెట్‌లో వేసేనత సరి. అవి శుద్ధి అవుతాయి.

**దుర్వాసన తొలగలంటే...**
వంటగది గట్టు మీదమరకలు, జిడ్డు తొలగించాలన్నా బాత్‌రూమ్ వంటివి శుభ్రం చేయాలన్నా సరే, ఇది బాగా ఉపయోగపడుతుంది. ఓ జగ్గు వేడి నీళ్లల్లో చిన్న పటికను వేసి పది నిమిషాలు నానబెట్టాలి. ఆ తర్వాత వస్త్రాన్ని అందులో ముంచి మురికిగా ఉన్నచోట తుడిచేస్తే సరి. మరకలు పోయి, చక్కగా మెరుస్తుంది. ఫ్రిజ్ దుర్వాసన వస్తోంది? అయితే పటిక ముక్కను ఫ్రిజ్‌లో ఉంచండి. ఇది చెడు వాసనను తొలగిస్తుంది.

**వంటి నొప్పికీ...** ఒక్కోసారి పంటి నొప్పి వేధిస్తుంటుంది. ఆ బాధ వర్ణనాతీతం. మాట్లాడటానికీ ఇబ్బంది పడాల్సి వస్తుంది. అలాంటప్పుడు పటికను వేడి నీళ్లలో వేసి కరిగాక ఆ నీళ్లతో పుక్కిలించుకుంటే సరి. నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది. చిగుళ్లలో రక్తస్రావం సమస్య ఉంటే. పటిక నీళ్లతో నోటిని శుభ్రపరచుకోండి. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు సమస్యతీనరవతను తగ్గించటమే కాకుండా, నోటి దుర్వాసననూ అరికడతాయి. ▫

# ప్రశ్నలు కావు నైపుణ్యాలు ..

**పిల్లలు పుట్టినప్పటి నుంచీ పదాలు పలకడం దగ్గర్నుంచి ఎన్నెన్నో నేర్పిస్తుంటాం కదా! ఆ జాబితాలో వీటికీ చోటుందేమో చెక్ చేసుకోమంటున్నారు నిపుణులు. ఎందుకంటే..**

**పరిచయం..** హాయ్ చెప్పు నాన్న.. నీ పేరడుగుతున్నారు చెప్పు ఇలా ఎన్నిసార్లో కదిలిస్తేనో కానీ.. ఫోన్‌లోంచి తలెత్తడం లేదు ఈ తరం గడుగ్గాయిలు. మరి ఒకప్పుడు? చక్కగా నమస్తే అని వాళ్లే పలకరించేలా చేసేవారు పెద్దవాళ్లు. ఈ తరహాలో పరిచయం చేసుకునేలా తర్ఫీదు ఇవ్వండి. చిరునవ్వుతో, ముఖంలోకి చూస్తూ మాట్లాడతారు కదా.. ఎదుటివారి హావభావాలను అంచనా వేయడం, కలిసిపోవడం వంటి లక్షణాలు అలవడతాయి.

**ప్రశ్నించనీయండి...** అబ్బబ్బా కాసేపు నోరు మూస్తా' ప్రశ్నల వర్షం కురిపించడం ప్రారంభించగానే మన నోట్లోంచి ఈ మాట వచ్చేస్తుంది. నిజానికి ఇవి ప్రశ్నలు కాదు. నేర్చుకోవడంలో భాగం. వాళ్లు ఏమీ అడగకుండా ఉంటేనే కంగారుపడాలి. ప్రశ్నిస్తేనే.. వినడమూ తెలుస్తుంది. కాబట్టి కసురుకోవద్దు ప్రోత్సహించండి.


**ముగింపు కాదు..** పిల్లలతో ఏదైనా నచ్చనిది చేయించండి. మొక్కుబడిగా చేసేస్తారు. మనమై ఏదో ఒకటిలే. చేశారుగా అని ఊరుకుంటాం కానీ అది మంచిది కాదు. సరిగ్గా, పొందికగా పూర్తిచేయడం అలవాటు చేయండి. మంచి వ్యక్తిత్వం అలవడేది ఇక్కడే. లేదంటే తప్పించుకునే మార్గాల వైపే ముగ్గు చూపుతారు.



**పడేయొద్దు..** పిల్లలు ఏదైనా పాడు చేస్తే ముందు మనకే విసుగొస్తుంది. వెంటనే దానినన పక్కన పడేస్తాం.మరి మన చిన్నప్పుడు దాన్ని బాగు చేసుకొనేలా వాడుకున్నాం. అదే నేర్పించండి. అడిగారనో, స్థోమత ఉందనో కొత్తవి తెచ్చిపెడుతూ వెళ్లొద్దు. ఉనననవాటినే బాగు చేసుకొని వాడటం నేర్పండి వస్తువుల విలువ అర్థమవుతుంది. ▫

# అవధుల్లేని ఆనందం..

పరిష్వంగం అంటే కౌగిలింత. ఇది ఆత్మీయతను వ్యక్తం చేసుకునే సూచిక. అందులోని మధురిమ ఒక తీపిగుర్తుగా మిగిలిపోతుంది. ఆప్తులైనవారు. ఎడబాటు తర్వాత కలిసినప్పుడు చేసుకునే పరిష్వంగం వర్ణించనలవికానిది. ఆ కౌగిలింతలో తమ మధ్య అనురాగం మినహా దేనికీ చోటు లేదన్నట్లు ఉంటుంది. పరిష్వంగం ఆత్మీయతను తెలియజేయడమే కాదు. ధైర్యాన్నీ, స్థైర్యాన్నీ ఇస్తుంది. పెద్దలు లేదా గురువు స్థాయిలో ఉన్న వ్యక్తి ప్రత్యేక సందర్భంలో దగ్గరకు తీసుకుంటే. అది జీవితంలో మర్చిపోలేని మధురమైన అనుభూతిగా నిలుస్తుంది.



మనకు నచ్చిన, మనం మెచ్చిన వ్యక్తిని ఆలింగనం చేసుకుని ఆత్మీయతను చాటుతాం. ఆ కౌగిలింతలో తెలియని తియ్యదనం, దగ్గరితనం కనిపిస్తాయి. అందులో సాంత్వన, ఓదార్పు ఉంటాయి. రామాయణంలో హనుమ, సీత జాడ తెలుసుకుని, ఆమె నుంచి చూడామణి గుర్తుగా తీసుకుని.. శ్రీరాముడి వద్దకు వచ్చాడు. అప్పుడు హనుమతో రామచంద్రుడు నువ్వు చేసిన ఈ సాయానికి నేనేం ఇవ్వగలను? అంటూ గాఢంగా ఆలింగనం చేసుకున్నాడు.రాముని కౌగిలింతతో ఆ పరమ భక్తుడి ఆనందానికి అవధులు లేకపోయాయి. హనుమకు తన ప్రభువు పరిష్వంగం కంటే కావలసింది ఏముంది. ▫


ఆధ్యాత్మికం

# మిరియాల ఘాటే వేరయా !

**రోజూ తాగే చాయ్‌లో కాస్తంత మిరియాల పొడి వేశామంటే. కొంచెం తియ్యగా,** కొంచెం ఘాటుగా భలే ఉంటుంది. కాయలీఫ్లవర్ కూరలో అర చెంచా పెప్పర్ చల్లామంటే. ఆ రుచికి రెండు ముద్దలు ఎక్కువ తినేస్తాం. పొంగలి, దద్ధోదనం లాంటివి అంత టేస్టీగా ఉంటాయంటే అదంతా మిరియాల చలవే. చాలా వంటకాల్లో పెప్పర్. పెద్దక్కయ్య పాత్ర ధరించేసి బ్రహ్మాండమైన రుచి తెప్పిస్తుంది. ఇక ఆరోగ్యం చేకూర్చడంలో అయితే.. మనల్ని ఎప్పుడూ కనిపెట్టుకుని ఉండే అమ్మలా అనిపిస్తుంది. ఇంతకీ మిరియాల వల్ల ఎన్నెన్ని లాభాలున్నాయో తెలుసా.. జలుబు, దగ్గుల నుంచి తక్షణ ఉపశమనం కలుగుతుంది. హానిచేసే సూక్ష్మ క్రిములను నశింపచేసి, మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తాయి. ఇవి పదార్థాలకు ప్రత్యేక వాసన, రుచి ఇస్తాయి. ఆకలి పెంచుతాయి. రక్తంలో చక్కర స్థాయిని, కలెస్ట్రాల్ లెవెల్‌ని తగ్గిస్తాయి. ఎలర్జీలు, క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడతాయి. పోషకాలను గ్రహించడంలో తోడ్పడతాయి. చర్మ, పేగులు ఆరోగ్యంగా ఉంటాయి. మెదడు పనితీరు చురుగ్గా ఉంటుంది. రోజంతా ఉల్లాసంగా, హుషారుగా ఉంటుంది. వీటిలోట్ల ఉండే యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు నొప్పి, వాపు వంటి ఇబ్బందులను నివారిస్తాయి. నిజంగా ఔషధమే కదూ! ఇంత మేలు చేసే మిరియాలను ఏదో రూపంలో తరచూ తిందాం. ▫




# ముఖాన్ని ఇలా శుభ్రం చేసుకోవాలి..



**చలికాలంలో అందాన్ని సంరక్షించుకోవడమంటే అంత సులభం కాదు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, చక్కటి ఆహార నియమాలు పాటించినా.. చర్మం పొడిబారిపోవడంతో పాటు ఇతర చర్మ సమస్యలు సైతం తలెత్తుతుంటాయి. అయితే వీటనిననంటికీ మనకు తెలియకుండా చేసే కొన్ని పొరపాట్లే కారణం అంటున్నారు సౌందర్య నిపుణులు.** ముఖ్యంగా ముఖాన్ని శుభ్రం చేసుకునే క్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంవల్లే అక్కడి చర్మ ఆరోగ్యం దెబ్బతిని అంద విహీనంగా మార్చుతుందంటున్నారు. అదే ముఖం కడుక్కునే క్రమంలో కొన్ని చిన్నపాటి చిట్కాలు పాటిస్తేతే చర్మ ఆరోగ్యంతో పాటు ఇటు అందమూ ఇనుమడిస్తుందంటున్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాం..

**'నురగ'కు బదులు అవి ..** ముఖాన్ని, శరీరాన్ని శుభ్రం చేసుకోవడానికి ప్రస్తుతం వివిధ రకాల ఫేస్‌వాష్‌లు, బాడీ వాష్‌లు అందుబాటులో ఉన్నాయి. ఫోమ్ (నురగ) ఆధారిత వాష్‌లూ లభిస్తున్నాయి. అయితే ఇలాంటివి చలికాలంలో ఉపయోగించడం వల్ల చర్మం మరింత పొడిబారిపోతుందంటున్నారు నిపుణులు. అందుకే ఫోమ్‌కి బదులు జెంటిల్, క్రీమ్ క్లెన్సర్లు.. వంటివి ఉపయోగిస్తే చర్మానినన తేమగా, మృదువుగా ఉచండుకోవచ్చని చెబుతున్నారు.

**డబుల్ క్లెన్సింగ్ వద్దే వద్దు.....** కాలమేదైనా చాలామందికి పదే పదే ముఖం కడుక్కోవడం అలవాటు. ఈ క్రమంలోనే కొంతమంది డబుల్ క్లెన్సింగ్ పద్ధతిని పాటిస్తుంటారు. అంటే.. ఒకేసారి రెండుసార్లు ముఖం శుభ్రం చేసుకోవడం అన్నమాట! ఇందులో భాగంగా తొలుత చర్మంపై ఉన్న జిడ్డును తొలగించుకోవడానికి ఆయిల్ ఆధారిత క్లెన్సర్‌తో ముఖం కడుక్కోవడం, ఆపై నీటి ఆధారిత క్లెన్సర్‌తో చర్మంపై ఉండే చెమట, ఇతర మలినాల్ని తొలగించడం, నిజానికి దీనివల్ల చర్మం మరింతగా పొడిబారిపోతుందంటున్నారునిపుణులు. అంతేకాదు.. మేకప్ ఉపయోగించకుండా, మొటిమలు జిడ్డుదనం.. వంటి సమస్యలేవీ లేనివారు ఈ తరహా పద్ధతికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదంటున్నారు. ఇక మిగతా వారు కూడా తమ చర్మతత్వాన్ని బట్టి సరైన ఫేస్‌వాష్‌ని ఎంచుకొని, నిపుణుల సలహా మేరకు నిర్ణీత వ్యవధుల్లో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం అన్ని విధాలా ఉత్తమం.



**అతి అనర్థమే...** ముఖంపై పేరుకున్న మృతకణాల్ని తొలగించుకునే క్రమంలో 'ఎక్స్ ఫోలియేషన్' ప్రక్రియను పాటించడం మనకు తెలిసిందే! అయితే ముఖం మరింత మృదువుగా మారాలన్న ఉద్దేశంతో ఈ పద్ధతిని ఎక్కువసార్లు పాటించినా చర్మ ఆరోగ్యం దెబ్బతింటుందంటున్నారు నిపుణులు. మరీ ముఖ్యంగా చలికాలంలో ఈ ప్రక్రియ మితిమీరితే మృతకణాలు తలగిపోవడం అటుంచితే.. చర్మం ఎక్కువగా పొడిబారిపోతుంది. కాబట్టి వారానికి రెండుసార్లు, అదీ ఇంట్లో తయారుచేసిన స్క్రబ్‌తో రాత్రి పడుకునే ముందు ముఖాన్ని మర్దన చేసుకుంటే ఫలితం ఉంటుందంటున్నారు.

**ఇవి కూడా !.....** ◷. ముఖం శుభ్రం చేసుకోవడానికి వేడి నీళ్లు కాకుండా.. చల్లటి నీళ్లు, గోరువెచ్చటి నీళ్లు వాడితే చర్మం పొడిబారిపోకుండా జాగ్రత్తపడచ్చు.
◷ మేకప్‌ను తొలగించుకోవడానికి మిసెల్లార్ వాటర్‌ని ఉపయోగించడం మనకు తెలిసిందే. అయితే చలికాలంలో రోజుకొక్కసారైనా వీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం వల్ల చర్మం పొడిబారకుండా చక్కగా శుభ్రపడుతుంది. ముఖ్యంగా ఉదయం లేవగానే, జిమ్ నుంచి వచ్చాక.. ఇలా పలు సందర్భాల్లో చర్మం అలసటను దూరం చేసి ముఖాన్ని మెరిపిస్తుంది.
వీటిలో పాటు చర్మం పొడిబారకుండా చేసి మృదువుగా ఉండడంలో 'సి', 'డి', విటమిన్ల పాత్ర కీలకం. కాబట్టి ఆయా విటమిన్లు పుషనకలంగా లభించే ఆహారంతో పాటు.. అతనయవసరమైతే నిపుణుల సలహా మేరకు వీటిని సప్లిమెంట్లరూపంలోనూ తీసుకోవచ్చు. ▫

# అంతరిక్షంలో సరికొత్త విప్లవం

## • మరో శక్తిమంతమైన ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిఎస్ • కమ్యూనికేషన్ వ్యవస్థ బలోపేతమే లక్ష్యం • 17న శ్రీహరికోటనుంచి ప్రయోగం



శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ అనుసంధానం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ప్రతిష్టాత్మకమైన ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 17న కమ్యూనికేషన్ ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిఎస్‌ను శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నారు. ఇండియన్ నేషనల్ శాటిలైట్ సిస్టం (ఇన్‌శాట్) సిరీస్‌లో ఇది ఎంతో శక్తివంతమైనదిగా భావిస్తున్నారు. ఇన్‌శాట్ సిరీస్‌లో భారత్ ఇప్పటిదాకా 23 ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టి ఉంది. అందులో కొన్ని కాలంతీరాయి. మరికొన్ని పనిచేస్తున్నాయి.

ప్రస్తుతం ఇన్‌శాట్ 3డి, ఇన్ శాట్ 3డిఆర్ ఉపగ్రహాలకు కొనసాగింపుగా ఇస్రో శాస్త్రవేత్తలు ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహాన్ని రూపొందించారు. 2275 కిలోల బరువు ఉన్న ఈ ఒక్క ఉపగ్రహాన్ని మాత్రమే జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా ఈ నెల 17న శ్రీహరికోట లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి సాయంత్రం 5.30 గంటలకు ప్రయోగిస్తున్నారు. ఈ మేరకు గురువారం అధికారికంగా ప్రయోగ సమయాన్ని నిర్ధారించింది. 6 ఛానల్ ఇమేజర్, 19 ఛానల్ సౌండర్స్‌తో పాటు మెట్రోలాజికల్ పేలోడ్లు, కమ్యూనికేషన్ పేలోడ్లను ఈఉపగ్రహంలో పొందుపరిచారు.

వాతావరణ అంచనా, విపత్తుల హెచ్చరికల కోసం మాత్రమేకాకుండా భూమి మరియు సముద్ర ఉపరితల పర్యవేక్షణ కోసం ఈ ఉపగ్రహం పనిచేస్తుంది. ప్రకృతి వైపరీత్యా లను పసిగట్టగల దిట్టగా ఇన్‌శాట్ 3డిఎస్‌ను పేర్కొంటున్నారు. ఎన్నో ఆధునిక శక్తివంతమైన పేలోడ్లను ఈ శాటిలైట్‌లో అమర్చారు. ఇప్పటికే ఉపగ్రహం బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో రూపొందించబడి షార్‌ను చేరుకొని ఇక్కడ కొన్ని పరీక్షలు పూర్తయిన తర్వాత రాకెట్‌లోని ఉష్ణకవచం మధ్య చేరిపోయింది. జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ నిర్మాణ పనులు కూడా పూర్తి చేయబడి ప్రస్తుతం అనుసంధానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. షార్‌లోని రెండవ ప్రయోగ వేదికవద్ద ఈ 16వ జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ ప్రయోగాన్ని విజయవంతంగా జరిపి మరోసారి అంతరిక్ష ప్రయోగాలలో తమ సత్తా చాటాలని భారత శాస్త్రవేత్తలు ఎదురుచూస్తున్నారు. ఇదిలా వుంటే ఈ రాకెట్ నిర్మాణంలో దేశంలోని పలు ప్రైవేటు కంపెనీలు కూడా భాగం పంచుకున్నట్లు తెలుస్తోంది. మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ (ఎంఒఇఎస్) ఈ మిషన్‌కు సహకారం అందిస్తోంది.




గురువారం న్యూఢిల్లీలో బిజెపి అగ్రనేత అద్వానీని పరామర్శించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్

# శరద్ పవార్ వర్గానికి కొత్త పేరు

## మూడు ఛాయిస్‌లలో ఒకటి ఎంపిక



**ముంబయి, ఫిబ్రవరి 8:** అజిత్ పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపిగా కేంద్ర ఎన్నికల కమిషన్ గుర్తించడంతో శరద్‌పవార్ పార్టీ పేరు, గుర్తును కోల్పోయారు. దీంతో శరద్ పవార్ వర్గానికి ఇసి కొత్త పేరును ఖరారు చేసింది. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శరదచంద్రపవార్ అనే పేరుకు ఇసి ఆమోదం తెలిపింది. ఇకపై ఎన్నికల్లో ఎన్సీపి, శరద్ చంద్ర పవార్ పేరుతో పోటీ చేయనుంది. ఈ పేరుతోనే శరద్ పవార్ వర్గం మహారాష్ట్రలో ఫిబ్రవరి 27న జరిగే 6 రాజ్యసభ స్థానాల్లో పోటీ చేయనుంది. ఇసి సూచనల మేరకు మూడు పేర్లను శరద్‌పవార్ వర్గం అందచేసింది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, శరద్ చంద్రపవార్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్‌రావ్ పవార్, ఎన్‌సిపి , శరద్ పవార్ పేర్లను ప్రతిపాదించింది. వీటిలో మొదటి దానికే కేంద్ర ఎన్నికల కమిషన్ ఆమోదం తెలిపింది. ఇసి నిర్ణయంతో ఎన్నికల గుర్తు గడియారం కోల్పోయిన శరద్ పవార్ తమ వర్గానికి వెదురు చెట్టు కేటాయించాలని కోరారు. మరోవైపు, ఇసి నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని శరద్ పవార్ వర్గం భావిస్తోంది. గతేడాది జులైలో ఎన్సీపిలో చీలిక తీసుకొచ్చిన అజిత్ పవార్ తన వర్గం ఎమ్మెల్యేలతో ఎన్డీఎలో చేరి బాబాయి శరద్ పవార్‌కు షాకిచ్చిన విషయం తెలిసిందే. దీంతో పార్టీపై పట్టుకోసం బాబాయి, అబ్బాయిలు ఇసిని ఆశ్రయించారు. దీంతో అజిత్ పవార్ వర్గానికి ఎన్సీపి పేరు, గుర్తు కేటాయిస్తూ ఇసి సంచలన నిర్ణయం వెలువరించింది. మెజార్టీ ఎమ్మెల్యేలు ఆయన వెంట ఉన్నారనే వారిదే అసలైన ఎన్సీపి అని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర నుంచి రాజ్యసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శరద్ పవార్ వర్గాన్ని మూడు పేర్లు సూచించాల్సిందిగా ఇసి కోరింది.



## లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాట ఇండియా కూటమి క్లీన్‌స్వీప్! -ఇండియాటుడే సర్వే

**చెన్నై, ఫిబ్రవరి 8:** సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఈ నెల చివర్లో లేదా మార్చి మొదటి వారంలో లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. దీంతో ఆయా సర్వే సంస్థలు ఏ రాష్ట్రంలో ఏ పార్టీ ఎన్ని సీట్లు గెలుస్తుందనే అంశాలపై దృష్టి సారించాయి. అయితే ఇండియా టుడే నిర్వహించిన సర్వే వివరాలు బయటకు వచ్చాయి. ఈ సర్వే ప్రకారం తమిళనాడులో ఇండియా కూటమి క్లీన్ స్వీప్ చేస్తున్నట్లు వెల్లడయింది. 39 లోక్‌సభ స్థానాలకుగాను అన్నింటా ఇండియా కూటమి అభ్యర్థులే గెలవబోతున్నట్లు తెలిపింది. తమిళనాడులో ఎన్డీఎతో పాటు ఇతర పార్టీలు గెలిచే పరిస్థితి లేదని పేర్కొంది. ఇండియా కూటమికి 47 శాతం ఓట్లు వస్తాయని, ఎన్డీయె కూటమికి 15శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉందని తెలిపింది. ఈ సర్వేను 2023, డిసెంబర్ 15 నుంచి 2024, జనవరి 28వ తేదీ వరకు నిర్వహించినట్లు ఇండియా టుడే పేర్కొంది. అయితే ఎన్నికల సమయం వచ్చేనాటికి ఓటింగ్ శాతం, అభ్యర్థుల గెలుపు విషయంలో కొంత తేడా రావచ్చని తెలిపింది.

## చెన్నై వ్యాప్తంగా పలు స్కూళ్లకు బాంబు బెదరింపులు

**చెన్నై, ఫిబ్రవరి 8:** తమిళనాడు రాజధాని చెన్నైలోని పలు స్కూళ్లకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. నగరవ్యాప్తంగా ఐదు పాఠశాలలకు గురువారం బెదిరింపు ఇ-మెయిల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన ఆయా స్కూల్ యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాయి. విద్యార్థులు, సిబ్బందిని తక్షణమే ఇంటికి పంపించి పాఠశాలలను మూసివేశారు. రంగంలోకి దిగిన పోలీసులు తనిఖీలు చేపట్టారు. గోపాలపురం, జేజేనగర్, ఆర్ఎ పురం, అన్నానగర్, పరిముణా ప్రాంతాల్లోని ఐదు ప్రముఖ పాఠశాలలకు గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఇ-మెయిల్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఆయా స్కూళ్లలో బాంబు స్క్వాడ్, జాగిలాలతో క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు లభించలేదని తెలుస్తోంది. ఘటనపై దర్యాప్తు చేపట్టామని, ఇ-మెయిల్ పంపిన వ్యక్తి ఆచూకీని కనుగొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## గోవా స్పీకర్ మంచి మనసు
### ఇద్దరు పిల్లలకు ఇల్లు!

**పనాజీ, ఫిబ్రవరి 8:** గోవా అసెంబ్లీ స్పీకర్ రమేశ్ తవాడ్కర్ మంచి మనసును చాటుకున్నారు. ఇద్దరు అనాథ పిల్లల కోసం ఇంటి నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, మహారాష్ట్రలోని మిరాజ్ తాలుకా అరాగ్ గ్రామానికి చెందిన ఇద్దరు పిల్లలు 2018లో తండ్రిని కోల్పోయారు. ఆ తర్వాత కొంతకాలానికే తల్లి కూడా మరణించింది. దీంతో వారి జీవనం దుర్భరంగా మారింది. ప్రస్తుతం వారు తలదాచుకుంటున్న ఇల్లు శిథిలావస్థకు చేరింది. తమకు కొత్త ఇంటిని నిర్మించి ఇవ్వాలని స్థానిక పంచాయతీలో అర్జీ పెట్టుకున్నారు. ఇది గోవా స్పీకర్ రమేశ్ దృష్టికి వచ్చింది. దీంతో ఆ చిన్నారుల కోసం తన నియోజకవర్గంలో ఓ ఇంటిని సిద్ధం చేస్తున్నారు.


'శ్రమ్ ధామ్' పేరిట రమేశ్ గతంలోనే ఓ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న దక్షిణ గోవాలోని కెనకోనా నియోజకవర్గంలో నిరుపేదల కోసం ఈ కార్యక్రమంల కింద 20 ఇళ్లు నిర్మిస్తున్నారు. ఆ చిన్నారుల సమస్యను అరాగ్ పంచాయతీ ఆయన దృష్టికి తీసుకురావడంతో సానుకూలంగా స్పందించారు. 'పేదలకు ఇళ్లు నిర్మించే ఈ కార్యక్రమాన్ని విస్తరించాలనుకున్నా. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల సమస్య నా దృష్టికి వచ్చింది. వారికి సాయం చేయడం నా కర్తవ్యం' అని రమేశ్ అన్నారు.

# ప్రధాని మోడీ ఒబిసి కులంలో పుట్టలేదు




## రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు

**భువనేశ్వర్, ఫిబ్రవరి 8:** ప్రధాని మోడీ లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ తాను ఒక ఒబిసిని అని చెప్పుకుంటారని పేర్కొన్న రాహుల్ గాంధీ అసలు ఆయన ఒబిసి కులంలోనే పుట్టలేదని పేర్కొనడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కులంవిషయంలో ప్రధాని పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండి పడ్డారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా ఒడిశాలో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ జనరల్ కేటగిరీ వర్గానికి చెందినవారని, ఒబిసి కాదని పేర్కొన్నారు. తాను ఒబిసి కులంలో పుట్టానని ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఒడిశాలోని ఝూర్సుగూడలో సాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రలో ప్రసంగించిన రాహుల్ గాంధీ ప్రధాని మోడీ ఒబిసి కేటగిరిలో పుట్టలేదని, గుజరాత్‌లోని తెలీ అనే కులంలో జన్మించారని తెలిపారు. అయితే తెలీ అనే కులం ఒబిసి కేటగిరిలో లేదని ఒసి కేటగిరీలో ఉందని రాహుల్ ఆరోపించారు. అయితే తెలీ కులాన్ని 2000 సంవత్సరంలో ఒసి నుంచి ఒబిసిలోకి మార్చుతూ అప్పటి బిజెపి ప్రభుత్వం మార్పులు చేసిందని ఆరోపణలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఒబిసిలో పుట్టలేదు కాబట్టే కులగణన చేయటంలేదని, కులగణనకు ప్రధాని మోడీ వ్యతిరేకం అని రాహుల్ గాంధీ తెలిపారు. నరేంద్ర మోడీ తన కులం గురించి ఎప్పుడూ అబద్ధాలే చెబుతారని ఆయన పుట్టింది తెలీ కులంలోఅని రాహుల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర దుమారానికి కారణం అయ్యాయి. ఇక మణిపూర్ నుంచి ముంబై వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్‌యాత్ర ప్రస్తుతం ఒడిశా నుంచి గురువారం చత్తీస్‌గఢ్ లోకి ప్రవేశించనుంది. ఇటీవల అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత ఆ రాష్ట్రంలో రాహుల్‌గాంధీ తొలిసారి పర్యటిస్తున్నారు. జనవరి 14వ తేదీన మణిపూర్ నుంచి ప్రారంభమైన ఈ భారత్ జోడో న్యాయ్ యాత్ర ఫిబ్రవరి 11వ తేదీన రాయ్‌గఢ్, శక్తి, కోర్బా జిల్లాల మీదుగా సాగనుంది. ఈ నెల 14న బలరాంపూర్‌లో యాత్ర కొనసాగనుంది.



# 56 రాజ్యసభ ఎంపిస్థానాలకు నోటిఫికేషన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** రాజ్యసభలో ఖాళీ అయిన 58 స్థానాలకు నోటిఫికేషన్ విడుదలఅయింది. 15 రాష్ట్రాలపరిధిలో మొత్తం 56 మంది రాజ్యసభ సభ్యులుపదవీకాలం పూర్తికావడంతో బాటిని భర్తీచేసేందుకు నిర్ణయించింది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఈనెల 15వ తేదీ వరకూ దాఖలుచేసుకోవచ్చు. ఎన్నికల పోలింగ్ మాత్రం ఈనెల 27వ తేదీ జరుగుతుందని ఎన్నికల సంఘం ప్రకటించింది. పదిస్థానాలు ఉత్తరప్రదేశ్; మహారాష్ట్రలో ఆరు, బీహార్‌లో ఆరు, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్‌లలో ఐదేసి స్థానాలు, గుజరాత్; కర్ణాటకల్లో నాలుగేసి స్థానాలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, ఒడిశాల్లో మూడేసిస్థానాలు ఖాళీ అయ్యాయి. ఇక ఉత్తరాఖండ్, ఛత్తీస్‌ఘర్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఒక్కొక్క స్థానం కూడా ఈసారి ఎన్నికలకు వెళుతోంది. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్; బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా, కేంద్ర మంత్రులు ధర్మేంద్రప్రధాన్, అశ్విని వైష్ణవ్, భూపేందర్‌యాదవ్, పురుషోత్తం రూపాలా, మన్సుక్ మాండవీయ, డా.ఎల్ మురుగన్, రాజీవ్‌చంద్రశేఖర్ వంటిప్రముఖుల పదవీకాలం ఏప్రిల్‌నెలతో పూర్తవుతోంది. ఈస్థానాలన్నింటికీ కూడా ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయింది. రాజ్యసభ సభ్యులకు ఆరేళ్ల పదవీకాలం ఉంటుంది. వీరుకాకుండా ప్రతి రెండేళ్లకు ఒకసారి మరికొందరు రిటైర్ అవుతుంటారు. రాష్ట్ర శాసనసభలనుంచి నేరుగా ఈ ఎన్నికలు జరుగుతాయి. ఎమ్మెల్యేల ఓట్లు ఆధారంగా లెక్కిస్తారు. మొదటి రెండుప్రాధాన్యతల ఆధారంగా లెక్కింపు జరుగుతుంది. ఒక అభ్యర్థికి తక్కువ ఓట్లు వేస్తే వాటిని తొలగిస్తారు. వాటి ఓట్లను ఆ ఎమ్మెల్యేలు సూచించిన ప్రాధాన్యతలకు అనుగుణంగా బదలీచేస్తారు.

# పాక్ ఎన్నికల్లో చెలరేగిన హింస



## బాంబు పేలుళ్లు, కాల్పుల్లో ఐదుగురు పోలీసులు మృతి, పలువురికి తీవ్రగాయాలు

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 8:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున పాకిస్థాన్ మరోసారి బాంబు పేలుళ్లు, కాల్పులతో వణికిపోయింది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందిపై ఉగ్రవాదులు దాడి చేశారు. బాంబులు విసిరి, కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఐదుగురు పోలీసులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. మరో ఆరుగురు గాయపడ్డారు. భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరపగా.. ముష్కరులు అక్కడి నుంచి పరారయ్యారు. వారి కోసం పోలీసులు ఆ ప్రాంతంలో కార్డన్ సెర్చ్ చేపట్టారు. అటు బలూచిస్థాన్ లోనూ నేడు మరోసారి బాంబుపేలుళ్లు జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ప్రాణనష్టంపై ఇంకా ఎలాంటి సమాచారం లేదు.

పాక్‌లో గురువారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరుగుతున్నాయి. గత కొన్ని రోజులుగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల దృష్ట్యా.. నేటి ఎన్నికలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇంటర్నెంట్ సేవలను కూడా నిలిపివేశారు. అయినప్పటికీ తాజా పేలుళ్లు తీవ్ర కలకలం సృష్టించాయి. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. దేశవ్యాప్తంగా 90 వేల పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 12.85 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ఓటింగ్ పూర్తవగానే లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.

**మొబైల్ ఇంటర్నెట్ బంద్!**

ఉగ్రదాడుల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా మొబైల్ ఇంటర్నెట్ సర్వీసులను నిలిపివేస్తున్నట్లు హోంశాఖ ప్రతినిధి ఓ ప్రకటనలో వెల్లడించారు. అయితే, పాకిస్థాన్ టెలికమ్యూనికేషన్ అథారిటీ మాత్రం దీన్ని తోసిపుచ్చింది. ఆంక్షలు విధించాలని ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని పేర్కొంది. ఈ సేవలు యథాతథంగా కొనసాగుతున్నాయని తెలిపింది. కానీ, కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఇంటర్నెట్ సర్వీసుల్లో అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది.

**పోస్టల్ బ్యాలెట్‌తో ఓటేసిన ఇమ్రాన్..**

ఈ ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుతం జైలులో ఉన్న ఆయన పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఓటు వేసినట్లు పాక్ మీడియి కథనాలు వెల్లడించాయి. కాగ.. ఆయన సతీమణి బుష్రా బీబీ మాత్రం ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు.

# నాకు స్ఫూర్తిప్రదాత మన్మోహన్‌జీ!

## పార్లమెంటులో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** యుపిఎ ప్రభుత్వంపై శ్వేతపత్రం విడుదలచేసిన కేంద్రం ఆనాటి పాలకుల పదేళ్ల కాలంపై విమర్శలు గుప్పిస్తే ప్రధానిమోడీ మాత్రం నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ప్రశంసలు కురిపించారు. ఆయన తనకు స్ఫూరి ప్రధాత అని మనకు మార్గదర్శకులుగా ఆయన చిరకాలం జీవించి ఉండాలని ఆకాంక్షను వ్యక్తంచేసారు. యుపిఎ ప్రభుత్వంపై శ్వేతపత్రం విడుదలచేసిన కొన్ని గంటలకే ప్రధానిమోడీ మన్మోహన్‌ను ప్రశంసించడం ఆయన్ను ఆకాశానికెత్తేసినఅంశాలు ఇపుడు మోడీ వ్యూహం అంతుబట్టకుండా ఉంది. ఎన్డీయే,యుపీఎ ప్రభుత్వ దశాబ్దపాలనలను బేరీజువేస్తూ కాంగ్రెస్ వైఫల్యాలంటూ ఎండగట్టిన ఎన్డీయే కూటమి ప్రధాని మోడీ ఆనాటి యుపిఎ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ప్రశంసించారు. ఆర్థికమంత్రిగాను, ప్రధానిగాను విశేషసేవలందించిన మన్మోహన్‌ను మెచ్చుకుం టూనే అమలులో లోపాలంటూ ఎన్డీయే ప్రభుత్వం ఎండగట్టింది.

అయితే గత హయాంలో నాయకత్వలోపమే ఎక్కువ ఉందని, ఒక ఆర్డినెన్స్ ప్రతులను చట్టసభలో చించి వేస్తే పట్టించుకున్నవారులేరని ఆరోపించారు.

2013లో కాంగ్రెస్ ఎంపిగా ఉన్న రాహుల్‌గాంధీ పార్లమెంటులో ఆర్డినెన్స్ ప్రతు లను చించివేసి నిరసన ప్రకటించారు. శిక్షపడిన ఎంపిలు, ఎమ్మెల్యేలపై అనర్హతవేటు వేసేందుకే ఈ ఆర్డినెన్స్‌ను తెచ్చారు.

# లండన్ అంటే భయపడుతున్న భారత్ సిఇఒలు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** బ్రిటన్ రాజధాని లండన్‌లో పెరుగుతున్న నేరాలపై వ్యాపారలవేత్తలు హడలెత్తిపోతున్నారు. తమ విలువైన వస్తువులుచోరీకి గురవుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. భారత్, బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక వ్యాపార ఒప్పందాలపై చర్చల వేళ పలువురు భారతీయ సిఇవోలు అక్కడ పరిస్థితులపై యుకె విదేశాంగ మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బ్రిటన్ షాడో విదేశాంగ మంత్రి డేవిడ్ లామీతో సమావేశమైనట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక ఒక కథనంలో పేర్కొంది. ఈ భేటీలోలండన్‌లో జరుగుతున్న రోలెక్స్ వాచ్‌ల దొంగతనాలపై ఫిర్యాదుచేసినట్లు వెల్లడయింది. సమావేశాలు, వ్యాపారపనులకోసం లండన్‌కు వచ్చినప్పుడు తమవద్ద ఉండే ఖరీదైన వస్తువులు చోరీకి గురవుతున్నట్లు భారతీయ సిఇఒలు ఆరోపించారు. దీనిపై ఢిల్లీకి చెందిన సన్‌దేవ్ రీన్యూబుల్స్ కంపెనీ సిఇఒ దేవిన్ నారంగ్ మాట్లాడుతూ ఇటీవల లండన్ పర్యటకువెళ్లిన భారతీయ సిఇఒలలో చాలా మంది దోపిడీకి గురయ్యారు. వారి వద్ద ఉండే ఖరీదైన వాచ్‌లు, మొబైల్‌ఫోన్లు, ఇతర వస్తువులే లక్ష్యంగా దొంగతనాలు జరుగుతున్నాయి. దీనిపై లండన్ పోలీసులు చర్యలు తీసుకోవాలి. ఇది చాలా ఆందోళనకలిగించే విషయం. మాకు సౌకర్యంగా లేని ప్రాంతానికి ఎందుకు వెళ్లాలి? అని బ్రిటన్ ప్రభుత్వానికి మా ఆందోళన తెలియజేశామన్నారు. వీధుల్లో దోపిడీకి గురయ్యే అవకాశం ఉన్న నగరానికి వెళ్లాలని మనం కోరుకోం. ఇది మీకు సుఖంగా ఉండదు. మీరు ఢిల్లీలో ఎక్కడికైనా నడిచి వెళ్లవచ్చు. ఎటువంటి చోరీలు జరగవు అని దేవిన్ వ్యాఖ్యానించారు.

# ఆర్థికవ్యవస్థను నిర్వీర్యంచేసిన యుపిఎ

## పార్లమెంటులో శ్వేతపత్రం విడుదలచేసిన ఎన్డీయే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశాన్ని యుపిఎ పాలించిన పదేళ్లకాలంలో ఆర్థికవ్యవస్థను నిరర్థకంగా మార్చివేసిందని ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదలచేసింది. ప్రభుత్వం అనుసరించిన విధి విధానాలకారణంగా ద్రవ్యోల్బణాన్ని విపరీతంగా పెంచిందని కేంద్రం 50 పేజీల శ్వేతపత్రంలో వివరించింది. సరళీకృత ఆర్థిక విధానాల ప్రాథమిక సూత్రాలను అమలుపరచలేకపోయిందని విమర్శించింది. యుపిఎ పదేళ్లపాలన తీరుతెన్నులను ఎన్డీయే పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని బేరీజువేస్తూ శ్వేతపత్రంలో గణాంకాలను పొందుపరిచింది. ప్రభుత్వ ఆర్థిక పరిపుష్టిని నిర్వీర్యంచేసిందని, లోపభూయిష్ట విధానాలవల్లనే 2014లో అధికారంపోగొట్టుకున్నదని ఎన్డీయే తన శ్వేతపత్రంలో వెల్లడించింది.

సరళీకృత ఆర్థికవిధానాల మౌలికసూత్రాలను పూర్తిగా విస్మరించిందని, దీనివల్లఅంతేలేని అవినీతిపెరిగిందని కేంద్రం ధనుమాడింది. యుపిఎ హయాంలో రెండుసార్లు ప్రధానిగాపనిచేసిన మన్మోహన్‌సింగ్ రాజ్యసభ పదవీకాలం పూర్తి అయిన రోజుననే ఎన్డీయే ఈ శ్వేతపత్రం విడుదలచేయడం రాజకీయ కోణం నుంచే ఈ వ్యూహం అమలుచేసిందని కాంగ్రెస్ వర్గీయులు ఆరోపిస్తున్నారు. ప్రపంచస్థాయిలో ఆర్థిక వాతావరణం మెరుగు పడుతున్న తరుణంలో ఆర్థికవేత్తలు, ఆర్థికనిపుణులు ఎందరో ఉన్న తరుణంలో కూడా ఆర్థికవ్య వస్థను అస్తవ్యస్తం చేసారని శ్వేతపత్రంలో పొందుపరి చింది. శ్వేతపత్రం వివరాలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు. సంస్కరణలను ముందుకు తీసుకుపోవాల్సిందిపోయి యుపిఎ కేవలం ఆర్థిక వృద్ధి గణాంకాలతోనే సరిపెట్టిందన్నారు. యుపిఎ ప్రభుత్వంలో ఆర్థికలోటు పెరిగిందని, బయటి నుంచి ఎక్కువ రుణాలను సమీక రించిందని, పునరుత్పాదకతలేని రంగాలపై ఎక్కువ నిధులను వెచ్చించిందని, మౌలిక వనరులను నిర్లక్ష్యంచేసిందని అందువల్లనే అభివృద్ధి కుంటుపడిందని ఎన్డీయే ప్రభుత్వం ఆరోపించింది.

# భారత్-మయన్మార్ మధ్య ఇక యథేచ్ఛగా రాకపోకలు కుదరవు: అమిత్‌షా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** పొరుగుదేశం మయన్మార్‌లో కల్లోల పరిస్థితులు నెలకొనడంతో అక్కడి నుంచి కొందరు సైనికులు సరిహద్దులను దాటి భారత్‌లోకి ప్రవేశించడం ఇటీవల కలకలం సృష్టించింది. దీంతో అప్రమత్తమైన కేంద్రం సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం చేపట్టింది. ఈ క్రమంలోనే తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇరు దేశాల మధ్య యథేచ్ఛగా జరుగుతున్న రాకపోకలను నిలిపివేసింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు. 'సరిహద్దులను మరింత బలోపేతం చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశ భద్రత, ఈశాన్య రాష్ట్రాల్లో జనాభా సమతుల్యత తదితర కారణాల దృష్ట్యా భారత్, మయన్మార్ మధ్య 'స్వేచ్ఛాయుత రాకపోకల విధానాన్ని' రద్దు చేయాలని హోంశాఖ నిర్ణయించింది. ఈ దిశగా చర్యలు మొదలు పెట్టాం. అందువల్ల తక్షణమే ఈ ఎఫ్ఎంఆర్‌ను నిలిపివేస్తున్నాం'అని అమిత్ షా స్పష్టం చేశారు. ఈశాన్య రాష్ట్రాలైన మిజోరం, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్‌ల మయన్మార్‌తో సరిహద్దును పంచుకుంటున్నాయి.

ఇప్పటివరకు సరిహద్దు నుంచి ఇరువైపులా 16 కిలోమీటర్ల వరకు ఎలాంటివీసాలేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగే వెసులుబాటు ఉంది. అయితే ఇటీవల ఆ దేశం నుంచి భారత్‌లోకి అక్రమ చొరబాట్లు పెరిగాయి. దీంతో వీటిని అరికట్టేందుకు సరిహద్దులో 1,643 కిలో మీటర్ల పొడవునా కంచను నిర్మించనున్నట్లు అమిత్ షా ఇటీవల



వెల్లడించారు. ఇప్పటికే మణిపూర్‌లోని మోరేలో 10 కిలోమీటర్ల మేర పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. హైబ్రిడ్ నిఘా వ్యవస్థ ద్వారా మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లలో కిలోమీటరు చొప్పున ఫెన్సింగ్ ఏర్పాటుకు పైలట్ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి.

# గ్రూప్ 2 పరీక్షలు నలభై రోజులు వాయిదా వేయాలి

## టిడిపి ఎమ్మెల్సీలు డా॥ కంచర్ల, వేపాడ, భూమిరెడ్డి


ఉన్నతాధికారులకు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్సీలు డా॥ కంచర్ల, వేపాడ

**కుప్పం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**
గ్రూప్ 2 పోటీ పరీక్షలకు గాను నిరుద్యోగులకు తగిన సమయం ఇవ్వాలని, అందుకు గాను పరీక్షలను నలభై రోజుల పాటు వాయిదా వేయాలని తెదేపా పట్టభద్రుల ఎమ్మెల్సీలు డా॥ కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు గాను పరీక్షలను 30-40రోజుల పాటు వాయిదా వేయాలని కోరుతూ ఎపిపిఎస్సీ ఛైర్మన్‌కు వినతిపత్రం అందించారు. ఇటీవల గ్రూప్ 2 పరీక్షలకు నోటిఫికేషన్ విడుదలైందని అయితే పరీక్షలకు సిద్ధమయ్యేందుకు గాను నిరుద్యోగులకు తగిన మయం ఇవ్వకపోవడంతో వీరు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా నోటిఫికేషన్లు లేకపోవడంతో నిరుద్యోగ యువత జీవనోపాధికై వివిధ ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి పొందాల్సి వచ్చిందన్నారు. చిరుద్యోగులు అయిన టీచర్లు మరియు సచివాలయ ఉద్యోగులు కూడా తీవ్ర పని ఒత్తిడి కారణంగా ప్రిపేర్ కాలేకపోతున్నారన్నారు. గత నోటిఫికేషన్ల సమయంలో పరీక్షలకు మధ్య కనీసం నాలుగు నెలల సమయం ఉండేదన్నారు. ఇప్పుడు కేవలం కొద్ది సమయం మాత్రమే ఇవ్వడంతో ఐదు లక్షల మంది నిరుద్యోగులు చాలా నష్టపోతున్నారన్నారు. వెంటనే కమీషన్ స్పందించి ప్రిలిమనరీ పరీక్షను నలభై రోజులు వాయిదా వేయాలని పేర్కొన్నారు.

# రేషన్ పంపిణీకి రూ.12వేల కోట్లు పైనే

## పౌరసరఫరాల మంత్రి కారుమూర్తి నాగేశ్వరరావు


11పిఎన్‌డిజి08రైటప్: ఐసిడిఎస్, ఎండియం కమీషన్ చెక్కును ఆవిష్కరిస్తున్న పౌర సరఫాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

**విజయవాడ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రేషన్ పంపణీకి ప్రభుత్వం 12వేల 438కోట్ల రూ.లు వెచ్చించిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామాత్యులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత పదేళ్ళుగా పెండింగ్ లో ఉన్న ఐసిడిఎస్, ఎండియం కమీషన్ రూ.23కోట్లు71లక్షల రూ.లను రాష్ట్ర పౌరసరఫరాలు,వినియోగదారుల వ్యవహారాల శాఖామాత్యులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆవిష్కరించారు..ఈ సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈనిధులకు పంబంధించిన చెక్కును విడుదల చేశారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈప్రభుత్వము అధికారంలోకి వచ్చాక ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు డోర్ డెలివరీ వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 9260 మంది నిరుద్యోగులను ఎండియు ఆపరేటర్లుగా నియమించి వారికి 90 శాతం సబ్సిడీతో 9260 ఎండియు వాహనాలను సమకూర్చి వారికి నెలకు 18వేల రూపాయలు వంతున చెల్లించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ ఆపరేటర్ల ద్వారా నిత్యావసర సరుకులు కార్డిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నప్పటికీ చౌకధరల దుకాణదాకుల శ్రేయస్సు దృష్ట్యా,ప్రభుత్వానికి వారిపై ఉన్న సానుకూల ధోరణి వల్ల వారిని స్టాకిస్టులుగా కొనసాగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గతంలో నాణ్యత లేని రేషన్ సరుకులను ప్రజలకు పంపిణీ చేసే వారని, కాని నేడు ఈ ప్రభుత్వం పూర్తి నాణ్యతతో కూడిన సరుకులను అందించడం జరుగుతోందన్నారు. రాష్ట్రమంతటా సార్టెక్స్ బియ్యాన్ని పంపిణీ చేయడంతో పాటు రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసి కందిపప్పును పంపిణీ చేస్తున్నామన్నారు. రాయలసీమ ప్రాంతంలో రాగులు ఇస్తుంగా ఉత్తరాంధ్రలో రాగి పిండిని పంపిణీ చేస్తున్నామన్నారు.త్వరలో రాష్ట్రమంతటా వీటిని పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ రీస్లైక్లింగ్ చేసినా లేదా రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడినా అలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో రేషన్ సరుకుల పంపిణీకై ఈ ఐదేళ్ళలో ప్రభుత్వం 12వేల 438 కోట్లను వెచ్చించడం జరిగిందని,2012 నుండి పెండింగ్‌లో వున్ ఐసిడిఎస్,ఎండియం కమీషన్ 25 కోట్ల రూపాయలకు గాను ఇప్పటికే 2 కోట్లను చెల్లించగా మిగతా 23 కోట్ల 71 లక్షలను కూడ విడుదల చేసామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చౌకధరల దుకాణాల కమీషన్ క్రింద మార్చి 2022 వరకు కిలోకు రూ.70 పైసలు,ఏప్రిల్ 2022 నుండి కిలోకల 90 పైసలు ఇస్తుండగా మన ప్రభుత్వం కిలోకి రూపాయి వంతున ఇస్తోందని పేర్కొన్నారు. రేషన్ డీలర్లు కమీషన్ పెంచాలని విజ్ఞప్తి చేశారని పెంపుదల గురించి ప్రభుత్వంతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా కరోనా సమయంలో చనిపోయిన 53 మంది చౌకధరల దుకాణ దారులకు రూ.50వేల వంతున పరిహారంగా చెల్లించేందుకు సిఎం ఆమోదం తెలిపారన్నారు. త్వరలో ఈ పరిహారం చెల్లించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.గతంలో చౌకధరల దుకాణ ఆథరైజేషన్ రెన్యువల్‌కై సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయానికి స్వయంగా వెళ్ళి ఆ ప్రక్రియ పూర్తి చేసుకోవాల్సి వచ్చేదన్నారు.



# వై ఎస్సార్సీలో చేరిన డాక్టర్ పెంచలయ్య

**విజయవాడ,ఫి బ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం జిల్లా కందుకూరులో రాజకీయంగాను, సామాజికంగా మంచి గుర్తింపు ఉన్న డాక్టర్ వి. పెంచలయ్య వైకాంగ్రెస్‌పార్టీలో సీఎం జగన్ సమక్షంలో చేరారు.ఆయనకు సీఎం జగన్ వైకాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.ఆయన చేరిక పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసారు. సీఎం జగన్ పాలన విధానాలు, అన్ని వర్గాల సంక్షేమానికి ఆయన చేస్తున్న కృషికి ఆకర్షితుడైన అధికార పార్టీలో చేరినట్లు డాక్టర్ పెంచలయ్య వెల్లడించారు.ఆయన ఆదేశాలకు అనుగుసీఎం జగన్‌ను పెంచలయ్య, ఆయన ఇద్దరు కుమార్తెలు వి.అరవింద.డాక్టర్ ఐశ్వర్య,.కందుకూరి ఎంఎల్ఏ మానుగుంట మహీధర్‌రెడ్డిలు కలుసుకున్నారు.

# దుర్గమ్మకు నృత్యనీరాజనం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 8, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే ధర్మపథంలో భాగంగా గురువారం శ్రీనివాస భజన బృందంకు చెందిన ప్రమీలా రాణి, బోసు, విజయలక్ష్మి, పుష్ప, పద్మ, మాధవి, ప్రభావతి, ఉమాదేవి, కృష్ణవేణి, పార్వతి తదితరులు దుర్గమ్మకు నీరాజనాలు పలుకుతూ అందించిన కీర్తనల కనుగుణంగా నృత్య నీరాజనాలందించారు. భక్తులను అలరించారు. - భ్రమరాంబ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం టెండర్ల ఖరారు: రాష్ట్ర దేవదాయ శాఖ పరిధిలోని విజయవాడ ఒన్‌టౌన్‌లోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామివార్ల దేవస్థానంలో పలు పనులకు సంబంధించి వచ్చిన టెండర్లను గురువారం బహిరంగ వేలం ద్వారా ఖరారు చేసినట్లు ఇఒ పి లోకేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు.

# రెండో ఆలోచన అక్కర్లేదు అమరావతే రాజధాని

## రైతులపై ప్రభుత్వ వేధింపులు బాధించాయి



### -మహిళా పాడిరైతుల ముఖాములో నారా భువనేశ్వరి

**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలు తలచుకుంటేఏదైనాసాధించగలరని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు.. మహిళలు తమ శక్తిని ఎపుడూ తక్కువ అంచనా వేసుకోవద్దని సూచించారు. గురువారం రాజధానిగ్రామం వెంకటపాలెంలో మహిళా పాడిరైతులతో భువనేశ్వరిముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడారు.. మహిళలను వంటింటి నుంచి సమాజంలోకి తీసుకొచ్చి ప్రోత్సహించిన నాయకులు నందమూరి తారకరామారావు అన్నారు. మహిళలకు ఆస్తిలో సమానహక్కుఇచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ తర్వాత నారా చంద్రబాబునాయుడు కూడా మహిళలను అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు అనేక చర్యలు చేపట్టారన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చారన్నారు. డ్వాక్రా సంఘాలు పెట్టి మహిళలను ప్రోత్సహించి ముందుకు నడిపారని తెలిపారు. 1994లో హెరిటేజ్ సంస్థ ఏర్పాటుచేసి ఆ బాధనయతలను చంద్రబాబు తనకు అప్పగించారన్నారు.. కంపెనీ నిర్వహణ బాధ్యతలు ఇస్తే నా వల్ల ఏం అవుతుంది? అని నేను అన్నపుడు నువ్వు చేయగలవు. నువ్వు ముందుకు నడిపించగలవు అని నాడు చంద్రబాబు తనతోఅన్న మాటను ఎపుడూ మర్చిపోలేనని అన్నారు. మహిళా శక్తిపై చంద్రబాబుకు అపారమైన నమ్మకం ఉందన్నారు. పాడిపంటలు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయన్నారు. రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఒకపుడు మహిళలు పాలు, నెయ్యి అమ్ముకుని కుటుంబాలను నడిపేవారని, నేడు కూడ మహిళలు, భర్త సంపాదనపై ఆధారపడకుండా కుటుంబాన్ని పోషిస్తున్నారని తెలిపారు.. నేడు మహిళలు చదువుల్లో ముందున్నారని తెలిపారు. ఆడపిల్లల్ని బాగా చదివించి భవిష్యత్తులో ముందుకు నడిపించాలని అందరినీ కోరుతున్నానని భువనేశ్వరి అన్నారు. మహిళలు తమను తాము తక్కువ అంచనా వేసుకోవద్దని, భవిష్యత్తులో మహిళలంతా ముందుకు వెళ్లాలన్నారు. భావితరాన్ని నిర్మించి, ముందుకు నడిపే శక్తిని దేవుడు మహిళలకే ఇచ్చాడన్నారు.

అమరావతే రాజధాని,. చంద్రబాబు నిర్మిస్తారు: 1500 రోజులుగా అమరావతి రైతులు, మహిళలు నిర్విరామంగా చేస్తున్న పోరాటాలు వృధా కావని, అమరావతి రైతుల పోరాటానికి ,ఉద్యమ స్ఫూర్తికి నా పాదాభివందనం అని అన్నారు. అమరావతే ఎపి రాజధానిగా ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిచేది తెలుగుదేశమే అని అమరావతిలో రాజధానిని నిర్మించేది చంద్రబాబే అని అన్నారు. చంద్రబాబు ఒక్కరిని నమ్మి అమరావతి రైతులు 33 వేల ఎకరాలను ఇచ్చారని అన్నారు. చంద్రబాబుపై అమరావతి రైతులు పెట్టుకున్న నమ్మకం వమ్ముకాదన్నారు..చంద్రబాబు చెప్పారంటే చేసి తీరుతారంతే అని అన్నారు. చంద్రబాబు కుటుంబం గురించి ఆలోచించరని, ఆయన ప్రజల మనిషి అని అనాననరు. నిరంతరం రాష్ట్ర ప్రగతి గురించే ఆలోచిస్తారని భువనేశ్వరి పేర్కొన్నారు..

# జిసిసి టర్నోవర్ రూ.550 కోట్లు : 330 టన్నులు కాఫీ పిక్కలు కొనుగోలు

## :జిసిసి యం.డి జి.సురేష్‌కుమార్

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** గిరిజన కోఆపరేటివ్ సొసైటీ ఈఏడాది రాష్ట్రస్థాయి టర్నోవర్ రూ.550 కోట్లు కాగా, రూ.440 కోట్లు లక్ష్యం ఇప్పటికి పూర్తి అయ్యిందని జిసిసి మేనేజింగ్ డైరక్టర్ జి.సురేష్‌కుమార్ అన్నారు. గురువారం అల్లూరి జిల్లా రాజ వొమ్మంగి మండలంలో శరభవరం, రాజవొమ్మం గిలో వన్‌ధన్ వికాస కేంద్రాలుపై బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి అద్యక్షతన గిరిజనులుతో సభలు నిర్వహించడం జరిగింది. శరబవరంలో జరిగిన సభలో యం.డి మాట్లాడుతూ వనధన్ వికాస కేంద్రాల్లో భాగంగా ఎక్కువగా పండే పంటలను అడుగగా జీడిమామిడితోటలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు.జీడిమామిడి పిక్కలు నుండి పప్పులు వేరుచేసే యూనిట్ ఖరీదు రూ.15 లక్షలు కాగా ఐటిడిఏ ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆమిషన్‌నుపెట్టుకోవడానికి భవనం ఉందని గిరిజనులు తెలిపారు. అనంతరం రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ కార్యాలయాన్ని తనిఖీ చేసి అక్కడ నుండి రాజవొమ్మంగి జిసిసి.2 డిపో వద్ద వన్‌దన్ వికాస కేంద్రాలుపై సభను నిర్వహించారు. అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈఏడాది కాఫీ పిక్కలు 1,000 టన్నులు లక్ష్యంలో ఇప్పటికి 330 టన్నులు కొనుగోలు చేసామన్నారు. కాఫీ పిక్కలు కిలో రూ.330 లు వంతున రూ.9 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. మార్చి నెలాఖరు వరకూ కాఫీ పిక్కలు కొనుగోలు చేస్తామన్నారు. గత ఏడాది1,000 టన్నులు కొనుగోలు జరిగిందన్నారు. చెర్రీలు కూడా కిలో 145లు వంతున 1000 టన్నులు కొనుగోలు చేస్తామన్నారు. రాష్ట్రస్థాయిలో జిసిసికి చెందిన 14 పెట్రోలు బంకలు, 12 గ్యాస్ గోడౌన్లు ఉన్నాయన్నారు. అరకులో మూతపడిన జిసిసి సబ్బులు ప్యాక్టరీపై అడుగగా, ఇప్పటివరకూ జిసిసి సబ్బులను హాస్టల్స్‌కు సరఫరా చేయడం జరిగిందన్నారు.అమ్మఒడి వలన జిసిసికి నగదు రికవరీ లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సబ్బులు తిరిగి కొనుగోలుకు ఆమోదం తెలుపడంతో ప్యాక్టరీని తెరుస్తామన్నారు. రాష్ట్రంలో 200 జిసిసి ఉద్యోగులు భర్తీకి ప్రతిపాదనలు పంపామన్నారు. జెడ్డంగి జిసిసి పెట్రోల్ బంక్ నిర్మాణానికి ఆస్థలం ప్రక్కనే జాతీయ రహదారి నిర్మాణపనులు జరుగుతున్నరీత్యా వారి నుండి పత్రాలు రావాల్సి ఉందన్నారు. గిరిజన ఆర్ధికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో వన్‌ధన్ వికాస కేంద్రాలు వినియోగంలోకి తేవడానికి ఐటిడిఏ జిసిసి సంయుక్తంగా కృషి చేస్తున్నట్లు యం.డి. సురేష్‌కుమార్ వెల్లడించారు. ఈకార్య క్రమంలో యం.డి.సురేష్‌కుమార్, మేనేజర్ జి.విజయలక్ష్మి, సి.సి.సుబ్రమణ్యం, శరభవరం సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మి, దళే మాతయ్యమ్మ, రాజవొమ్మంగి కాంట్రాక్ట్ సేల్స్ ఉమెన్ లోసుల లక్ష్మి, అక్కొండెంట్ గౌర మ్మ,, వెలుగు విఓఏ లోతా రామరాజు, శరభ వరం జిసిసి సేల్స్‌మెన్ కొమ్మోజు వెంకటరమణ, మర్రిపాలెం డీలరు పొత్తూరి దేవయ్య, గిరిజనులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ సీనియర్ నాయకుడు దేవినేని చంద్రశేఖర్ మృతి

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లాకు చెందిన వైకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవినేని చంద్రశేఖర్ అనారోగ్యంతో మరణించారు.ఆయన మాజీ మంత్రి,టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు(ఉమా)కు స్వయనా తమ్ముడు.ఆయనకు దీర్ఘకాలం నుంచి శ్వాసకోశ సంబంధమై అనారోగ్య సమస్యలున్నాయి.గత వారం రోజులుగా సాధారణ అనారోగ్య సమస్యతో పాటు ఇతర సమస్యలు రావడంతో ఆయనను హైదారాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందారు. రాజకీయంగా విభేదాలున్నా వ్యక్తిగతంగా దేవినేని ఉమా తమ్ముడు చంద్రశేఖర్‌తో అత్యంత ఆత్మీయంగా ఉంటారు.ఆస్పత్రిలో ఉన్న తమ్ముని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకకు వెళ్ళిన ఉమా చంద్రశేఖర్ మరణవార్తతో కుప్పకూలిపోయా రంటున్నారు. దేవినేని చంద్రశేఖర్ భౌతిక కాయాన్ని ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలోని దేవినేని కుటుంబీకుల ఇంటికి తరలించారు.సీఎం జగన్,విపక్షనేత చంద్రబాబునాయుడు,వైకాంగ్రెస్ నేత,దేవినేని ఉమా అన్నకుమారుడు దేవినేని అవినాష్, విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని)నందిగామ ఎంఎల్ఏ మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్సీ మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య, మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు ,వైకాంగ్రెస్‌పార్టీ, టీడీపీకి చెందిన పలువురు నాయకులు చంద్రశేఖర్ మృతికి విచారాన్ని వ్యక్తం చేసారు.

# రూ.100 కోట్ల క్లబ్‌లో రాష్ట్ర బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ

**విజయవాడ, ఫిబ్రవరి 8, ప్రభాత'వార్త' :** రు.100 కోట్ల క్లబ్‌లో ఏపి బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ అడుగిడిందని సంస్థ ఛైర్మన్ విఎఆర్‌కె ప్రసాద్ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఇప్పటివరకు సభ్యులకు రు.100కోట్లు నికర రుణాలు మంజూరు చేశామన్నారు. రు.190 కోట్ల టర్నోవర్ సాధించి ప్రగతిపథంలో పయనిస్తున్నామన్నారు. బ్రాహ్మణుల ఆర్థిక అవసరాలు తీర్చడంలో, అతి తక్కువ వడ్డీకి రుణాలందజేయడంలో ఏపి బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ముందజలో వుందన్నారు. 75వేల మంది సభ్యులతో 16 శాఖలతో రు.32కోట్ల సభ్యుల డిపాజిట్లతో రాష్ట్రంలోనే అతి పెద్ద పరపతి సంఘంగా సొసైటీ గుర్తింపు సాధించిందన్నారు. మహిళా సాధికారితకు అరుంధతి గ్రూపు రుణపథకం ద్వారా 2019 నుండి 2024 ఇప్పటివరకు 7,526 బ్రాహ్మణ మహిళా గ్రూపులకు (22,578) మందికి రు.50.25కోట్లు, పురుషుల స్వయం ఉపాధికి వశిష్ట గ్రూప్ ద్వారా 4,523 గ్రూపులకు (13,569) మందికి రు.26.85 కోట్లు రుణాలు మంజూరు చేశామన్నారు. పురోహిత మిత్ర ద్వారా రు.1,60,00 చొప్పున ఒక్కో గ్రూపుకు 2019 నుండి 024 వరకు 1325 గ్రుపులకు (5,300 మందికి) రు.25,88 కోట్లు రుణాలుగా ఇచ్చామన్నారు. అర్చక మిత్ర ద్వారా 157 మందికి రు.5.12 కోట్లు, సత్యదేవ సేవ మిత్ర ద్వారా 181 మంది అన్నవరం వ్రత


విఎఆర్‌కె ప్రసాద్

పురోహితులకు రు.5.48కోట్లు రుణాలిచ్చామన్నారు. శ్రీవారి సేవా మిత్ర పథకం ద్వారా టిటిడి, టిటిడి ఉపాలయాల్లో పనిచేసేవారికి రు.6.27కోట్లు రుణాలిచ్చా మన్నారు. బ్రాహ్మణుల్లో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తయారు చేసేందుకు ఒక్కోరికి రు.2లక్షల చొప్పున 902 మందికి రు.17.67కోట్లు రుణాలను బ్రాహ్మణ బిజినెస్ లోన్ కింద మంజూరు చేశామన్నారు. సకాలంలో చెల్లిస్తే రు.5లక్షలు రెండోసారి మంజూరు చేశామన్నారు. ఆచార్యమిత్ర పథకం ద్వారా 580 ప్రైవేటు టీచర్లకు రు.2.22 కోట్లు, సమాచార మిత్ర పథకం ద్వారా 98 మంది జర్నలిస్టులకు రు.36.50లక్షలు వ్యక్తిగత రుణాలు మంజూరు చేస్తామన్నారు. మార్టిగేజ్ రుణాలు 300 మందికి రు.36.81 కోట్లు మంజూరు చేశామన్నారు. ప్రభుత్వ రంగం ఉద్యోగులకు ఎంప్లాయి పర్సనల్ రుణాలు ఒక్కోరికి రు.10లక్షల వరకు 131 మందికి రు.7.22 కోట్లు మంజూరు చేశామన్నారు. విద్యాభారతి పథకం ద్వారా 2019 నుండి ఇప్పటివరకు 30 మందికి రు.1.54 కోట్లు రుణాలిచ్చామన్నారు. మధ్య తరగతి బ్రాహ్మణులకు స్థలం, ఇల్లు కొనుగోలు చేయడానికి రుణాలు మంజురు చేస్తామన్నారు. 75వేలమంది సభ్యులతో, రాష్ట్రవ్యాప్తంగా 16 బ్రాంచిలు, రు.32కోట్ల సభ్యుల డిపాజిట్లు, రు.100 కోట్ల నికర రుణాలు, రు.190 కోట్ల టర్నోవర్‌తో ముందం జలో వుంటూ 96శాతం రికవరి సాధించా మన్నారు. ఇవేకాక ఇన్సూరెన్స్ అందిస్తున్నా మన్నారు. ఐసిఐసిఐతో కలిసి ఎటిఎం కార్డులు ఇస్తున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులతో పోటీగా మొబైల్‌యాప్‌ను కూడా అందుబాటులో వుంచామన్నారు. విశాఖపట్నంలో ప్రపంచశ్రేణి ప్రమాణాలతో వెజిటేరియన్ ఫుడ్ ఇండస్ట్రీని ఏర్పాటు చేశామని, రాగల మూడేళ్ళల్లో కనీసం 500 మంది బ్రాహ్మణ వ్యాపార వేత్తలను ప్రోత్సహించేందుకు ప్రాజెక్ట్ ఫైనాన్స్ రుణాలు రు.50 లక్షల నుండి రు.5కోట్ల వరకు స్థిరాస్థి హామీతో అందించేలా లక్ష్యం ఏర్పాటు చేసుకున్నామన్నారు. రాబోయే కాలంలో రు.500 కోట్ల టర్నోవర్ సాధించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. తనకు ఈ అవకాశమిచ్చిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అయోధ్యలో భవ్యదివ్యరామమందిరం నిర్మాణం మహద్భాగ్యం

## - ప్రధాని మోడీకి తిరుపతినుండి కృతజ్ఞతల లేఖలు

**తిరుపతి,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** 500ఏళ్ళనాటి నిరీక్షణకు ముగింపు పలుకుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో మరో హిందూ పుణ్యక్షేత్రం అయోధ్యలో దివ్యభవ్యమందిరం నిర్మాణం హిందువుల మహద్భాగ్యమని తిరుపతి జిల్లా బిజెపి నాయకులు కొనియాడారు. బాలరాముని ప్రాణప్రతిష్టచేసిన మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ దేశంలో



ప్రతిష్ట కలిగిన వ్యక్తులు తీర్మాన లేఖలను పంపించారు. ఇందులో భాగంగా ఆధ్యాత్మిక నగరం తిరుపతి నుండి బిజెపి జిల్లా నాయకులు గుండాల గోపీనాథరెడ్డి, విశ్రాంత ఆచార్యులు ఆచార్య సుందరరామ్మూర్తి, కీర్తివెంకయ్య,ప్రతాప్‌స్వామి, ప్రభాకర్‌నాయుడు, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, అక్కిపల్లి మునికృష్ణయాదవ్, జయంత్‌కుమార్, రెడ్డిబాబు, డిఎంకె గణేష్‌నాయుడు తదితరులు నరేంద్రమోదీకి కృతజ్ఞ లేఖలను తిరుపతి ప్రధాన తపాల కార్యాలయం నుండి పోస్టుద్వారా పంపారు.

# ఎస్‌బిఐ బ్యాంకులో చోరీ

## రూ.75లక్షల పైగా నగదు, బంగారం అపహరణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో గత రాత్రి చోరీ జరిగింది. మేనేజర్ తమ సిబ్బందితో బ్యాంక్ ఓపెన్ చేసే క్రమంలో దొంగతనం జరిగినట్లు గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. బ్యాంక్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రత్తిపాడు పోలీసులు విచారణ చేపట్టారు. సంఘటనా స్థలానికి జిల్లా ఎస్పి సతీష్‌కుమార్, పెద్దాపురం డిఎస్పి లతాకుమారితో పాటు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, బృందాలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఉత్తరకంచి ఎస్‌బిఐ బ్రాంచ్‌లో గత రాత్రి చోరీ జరిగిందని, గ్యాస్ కట్టర్లతో చోరికి పాల్పడ్డారన్నారు.

# పోలీసుశాఖ సిబ్బందికి బకాయిలు త్వరలో చెల్లిస్తాం

## - రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత

**తిరుపతి,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోలీసుశాఖ సిబ్బందికి బకాయిలు ఉన్న విషయం వాస్తవమేనని, త్వరలోనే బకాయిలు చెల్లిస్తామని రాష్ట్రహోంమంత్రి తానేటి వనిత వెల్లడించారు. రాష్ట్రంలో గతంలో దివంగత ముఖ్యమంత్రి సంక్షేమపథకాలు ప్రజలకు అందించడంతో ఆయన్ను ప్రజలు ఆదరించి గుండెల్లో పెట్టుకున్నారని, ఇప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అందిస్తున్న సంక్షేమపథకాలతో రాష్ట్రప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కరోనా వచ్చి దేశాలు, రాష్ట్రాలు అతలాకుతలమైతే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పరిస్థితులను ఎదుర్కొని ప్రజలకు సంక్షమపథకాలు అందించి ధైర్యంగా సిఎం జగన్ పాలన సాగించారన్నారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ తీసుకువచ్చి దళారీ వ్యవ స్థను రూపుమాపి ప్రజల మన్ననలు పొందిన నాయ కుడు జగన్ అన్నారు. గురువారం రాత్రి తిరు పతికి వచ్చిన హోమ్ మంత్రి తానేటివనిత తిరు పతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి చేరుకుని



అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వయంగా ఆమె తలపై వేయికళ్ళదుత్త పెట్టుకుని ఆలయంలో ప్రదక్షణలు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొని దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

## జగ్గంపేటలో పిడిఎస్ బియ్యం తరలిస్తున్న రెండు వాహనాలు సీజ్

**జగ్గంపేటగ్రండేపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లాలోని జగ్గంపేట మండల పరిధిలో పిడిఎస్ (రేషన్ బియ్యం)తో వెళ్తున్న రెండు వాహనాలను విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులతో కలిసి అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనంను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 56 బస్తాలలో సుమారు 2800 కిలోల పిడిఎస్ బియ్యంను గుర్తించారు. పిడిఎస్ బియ్యంను పెద్దాపురం మండలం గొరంట్ల గ్రామంకు చెందిన బావిశెట్టి కనకరాజు పెద్దాపురం పరిసర ప్రాంత గ్రామ కార్డుదారుల నుండి కిలో రూ.20కు కొనుగోలు చేసి రూ.22కు జగ్గంపేటలోని ఇటుకబట్టి కార్మికులకు అమ్మకం చేస్తున్నారు. పిడిఎస్ బియ్యంను అక్రమంగా తరలించుట కారణంగా సుమారు రూ.7,27,400 విలువ గల 2800 కిలోల రేషన్ బియ్యం వాహనంను సివిల్ సప్లయ్స్ అధికారులు సీజ్ చేసి 6-ఏ కేసు నమోదు చేసి బావిశెట్టి కనకరాజు సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు కొరకు పోలీసు స్టేషన్‌కు సిఫారసు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మహీంద్ర బోలెరో పికప్ వాహనంను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 53 బస్తాలలో సుమారు 2650 కిలోల పిడిఎస్ బియ్యంను గుర్తించారు. పిడిఎస్ బియ్యంను కిర్లంపూడి మండలం సోమరాయునిపేట గ్రామంకు చెందిన నల్లంశెట్టి లక్ష్మీనారాయణ కిర్లంపూడి పరిసర ప్రాంత గ్రామ కార్డుదారుల నుండి కిలో రూ.18కు కొనుగోలు చేసి రూ.21కు గోకవరంలోని ఇటుకబట్టి కార్మికులకు అమ్మకం చేస్తున్నారని పిడిఎస్ బియ్యంను అక్రమంగా



తరలించడంతో సుమారు రూ.4,20,575 విలువ గల 2650 కిలోల రేషన్ బియ్యంను వాహనంను సివిల్ సప్లయ్స్ అధికారులు సీజ్ చేసి 6-ఏ క్రింద కేసు నమోదు చేసి నల్లంశెట్టి లక్ష్మీనారాయణ సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు కొరకు పోలీస్ స్టేషన్‌కు సిఫారసు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రీజనల్ విజిలెన్స్ ఎస్పి కెవిఎస్‌వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పిడిఎస్ (చౌక బియ్యం) అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుందని ఎవ్వరైనా పిడిఎస్ (చౌక బియ్యం) కొనడం, అమ్మడం చేస్తే సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలలో కార్యాలయ సబ్ ఇన్‌స్పెక్టర్ జగన్నాథరెడ్డి, జగ్గంపేట సిఎస్‌డిటి కృష్ణ, కానిస్టేబుల్స్ వలీ, వీరబాబు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు.

# 'గామి'.. మునుపెన్నడూ చూడని అద్భుతమైన అనుభూతి...

మాస్ కా దాస్ విశ్వక్ సేన్, విద్యాధర్ కాగిత దర్శకత్వంలో విశ్వక్‌సేన్ చేస్తున్నప్రతిష్టాత్మక చిత్రం గామి.. కారీనతక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ అడ్వెంచర్‌డ్రామాను వి.సెల్యులాయిడ్ సమర్పిస్తోంది. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. ఈచిత్రం మార్చి 8న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది. విశ్వక్ సేన్ మాట్లాడుతూ, వారణాసిలోనగామి షూటింగ్ చేస్తున్నపుడు ఫోన్‌లో ఫలక్‌నామా దాస్‌టీజర్ ఎడిట్ చేస్తుండేవాడినని, దర్శకుడు విద్యాధర్ గామి కోసం చాలా రీసెర్చ్‌చేశారన్నారు. సినిమాలోని ప్రతి ఎలిమెంట్ గురించి చాలా లోగుగా రాసుకున్నాడని అన్నారు. ఈసినిమా మొదలు పెట్టినపుడు



సమయం పడుతుందని తెలుసు అని అన్నారు. దాదాపు నాలుగున్నరేళ్లపాటు చేశామన్నారు. ఇంత సమయం ఇచ్చాంకాబట్టి మంచి సీజీని రాబట్టుకున్నామని తెలిపారు. ఈసినిమా కోసం కష్టపడ్డామని, అయితే అవేమీ గుర్తులేవన్నారు.. అయితే నిజంగానే కుంభమేళాలో ఒకరిద్దరు నేను అఘోర అనుకోని ధర్మం చేశారన్నారు.. వారణాసిలోన చలికి వణుకుతూ ఓ మూలకూర్చునప్పుడు ఓ ముసలామె భోజనం పెట్టి టీ ఇచ్చిందన్నారు. సినిమా ట్రైలర్ చూశానని, మైండ్ బ్లోయింగ్‌గా ఉందన్నారు.. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తుందనే నమ్మకం ఉందన్నారు.. గామి మార్చి 8న రిలీజ్ అవుతుందని, కచ్చితంగా అందరినీ సరికొత్తగా అలరిస్తుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు విద్యాధర్ కాగిత, నిర్మాత కారీనతక్ శబరీష్ తదితరులు మాట్లాడారు.. ఈచిత్రంలో కలర్‌ఫొటో ఫేమ్ చాందిని చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఎంజి అభినయ, హారిక, మహ్మద్ సమద్ నటిస్తున్నారు.

# ప్రేమికుల జీవితాలను రిఫ్లెక్ట్ చేస్తుంది

మణికందన్, శ్రీగౌరి ప్రియ, కన్నడ రవి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ట్రూ లవర్.. ఈ సినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్‌పీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నజేరత్ పసీలియన్, మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు.. ఓ విభిన్న ప్రేమకథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు..స్టార్ డైరెక్టర్ మారుతి, ప్రొడ్యూసర్ ఎస్‌కెఎన్ తెలుగుప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈచిత్రం ఈనెల 10న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోయిన్ శ్రీగౌరి ప్రియ మీడియాతో మాట్లాడింది..



ఆమె మాటల్లోనే..నేను హైదరాబాద్ అమ్మాయినే.. చిన్నతనం నుంచి కల్చరల్ యాక్టివిటీస్‌లో ఇంట్రెస్ట్ ఉండేది...స్కూలు, కాలేజీ ఈవెంట్స్‌లో పాల్గొనేదాన్ని మ్యూజిక్ నేర్చుకున్నా, పాటలు పాడతా.. 2018ల మిస్ హైదరాబాద్‌గా సెలెక్ట్ అయిన తర్వాత నాకు సినిమా ఇండస్ట్రీ నుంచి ఆఫర్లు మొలయ్యాయి.. ఆర్ట్స్ అంటే ఇష్టం ఉన్నా. హీరోయిన్ అయ్యింది మాత్రం యాక్సిడెంటల్‌గానే.. చిన్నప్పటి నుంచి హీరోయిన్ కావాలనే డ్రీమ్స్ లేవు. వైజయంతీ మూవీస్‌లో ప్రియదర్శితో కలిసి మెయిల్ వెబ్‌సిరీస్ చేశాను. ఆ సిరీస్ నాకుమంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆతర్వాత సుహాస్ హీరోగా నటించిన రైటర్ పద్మభూషణ్, సితార సంస్థలో మ్యాడ్ సినిమాల్లో నటించా. ఇదంతా లాక్‌డౌన్ టైమ్‌లో జరిగింది కాబట్టి నేను చేసిన సినిమాలన్నీ లాస్ ఇయర్ రిలీజ్‌కు వచ్చాయి..ఈమూవీస్ నాకు మంచి గుర్తింపుతెచ్చాయి. ఈచిత్రం విషయానికొస్తే దర్శకుడు ప్రభుదాస్ ట్రూలవర్ స్క్రిప్ట చెప్పినపుడుఎంతో ఎగ్జయిటింగ్‌గా అన్పించింది.. ఈ కథను మల్టీ డైమన్షన్‌తో తెరకెక్కించారు.. ఒక జంటమధ్య ఆరేళ్ల కాలంలోజరిగే కథ ఇది.. ప్రతిప్రేమికుడు ప్రేమికురాలు తమ జీవితాలతో ఈ సినిమాలోని సన్నివేశాలను, సందర్భాలను రిలేట్ చేసుకుంటారు.. అదే ఈసినిమాలోని యూనిక్ నెస్.. కమర్షియల్ అంశాల కోసం న్యాచురాలిటీకి దూరంగా వెళ్లకుండా సినిమా సాగుంది.. ఈచిత్రంలో దివ్య అనే క్యారెక్టర్‌లో నటించాను.. మణిచందన్‌తో కలిసి నటించటం హ్యాపీగా అన్పించింది.. ఈచిత్రాన్ని తెలుగులో ఎస్‌కెఎన్, మారుతిగార్లు రిలీజ్ చేస్తున్నారని తెలిసినపుడు చాలా హ్యాపీగా ఫీలయ్యా.. వాళ్ల రిలీజ్ చేస్తే తెలుగు ఆడియెన్స్‌కు బాగా రీచ్‌అవుతుంది. ఒక తెలుగమ్మాయిగా నా సినిమాను మన తెలుగుప్రేక్షకులు చూడాలని కోరుకోవటం సహజమే కదా..



న్యూ ఫొటో లుక్: జాన్వీకపూర్

# 'వెన్నెల' కిశోర్ హీరోగా 'చారి 111' రిలీజ్ డేట్

'వెన్నెల' కిశోర్ హీరోగా నటిస్తున్న సినిమా చారి 111. టీజె కీర్తికుమార్ దర్శకుడు సుమంత్ హీరోగా 'మళ్లీ మొదలైంది' వంటి ఫీల్‌గుడ్‌ఎంటర్‌టైనర్ తీసిన తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది.. బర్కత్ స్టూడియోస్ పతాకంపై ఆదితి సోనీ నిర్మిస్తున్నారు. ఇందులో సంయుక్తా విశ్వనాధన్ కథానాయిక.. మురళీ శర్మ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. మార్చి 1న థియేటర్లలో విడుదల కానుందని నిర్మాత తెలిపారు. ఈచిత్రం రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు.. థియేటంలో గూఢచారిగా ప్రేక్షకుల్ని నవ్వించటానికి వెన్నెల కిశోర్ వస్తున్నట్టు ఉంది.. ఈ జనరేషన్‌కమెడియన్లలో తనకంటూ సపరేట్ కామెడీ స్టైల్ క్రియేట్ చేసుకున్న ఆయన ఈసినిమాలో ఏవిధంగా నవ్విస్తారో థియేటర్లలో చూడాల్సిందే అంటున్నారు. ఈచిత్రం లో ఆయన కన్ఫ్యూజ్ అయ్యే గూఢచారిగా కన్పింస్తారని మేకర్స్ తెలిపారు.. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించే యాక్షన్ సినిమా తీశామని, అన్నివర్గాల



ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని అన్నారు. దర్శకుడు కీర్తికుమార్ మాట్లాడుతూ, ఇదొక స్పై యాక్షన్‌కామెడీ మూవీ అన్నారు.. సిల్లీ మిస్టేక్స్ చేసే ఒక స్పై పెద్ద కేసును ఎలా సాల్వ్ చేశాడనేది సినిమా అన్నారు. నిర్మాత ఆదితి సోనీ మాట్లాడుతూ,స్పై జాన్ సినిమాల్లో చారి 111 కొత్తగాఉంటుందన్నారు.అతి త్వరలో ట్రైలర్, పాటలు విడుదల చేయనున్నామని తెలిపారు.





**యంగ్ టాలెంటెడ్ సందీప్ కిషన్ మ్యూజికల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ ఊరుపేరు బైరవకోన. విఐ ఆనంద్ దర్శకత్వం వహించారు.. కావ్యాథాపర్ , వర్ష బొల్లమ్మ కథానాయికలుగా నటించారు.. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా లావిష్ స్కేల్‌లో నిర్మించారు. ఏకేఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు.. బాలాజీ గుత్తా సహనిర్మాత.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకుల్లో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది.. ఈ చిత్రం ఫిబ్రవరి 16న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు వస్తోంది.. ఈ నేపథ్యంలో హీరోయిన్ వర్ష బొల్లమ్మ ఈచిత్రం విశేషాలను పంచుకున్నారు.**

## ఎంజాయ్ చేస్తారు



**ఊరుపేరు బైరవకోన ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

దర్శకుడు విఐ ఆనంద్‌గారు ఈ కథ చెప్పారు. నాకు చాలా కొత్తగా అన్పించింది.. అద్భుతంగా ఉందఇ.. అసలు ఇలాంటి కథ ఎలా ఆలోచించగలిగారో అన్పించింది... ఇలాంటి పాత్ర గతంలో ఎపుడూ చేయలేదు.. చేయగలానా? లేదా? అని ఆలోచించుకోవటానికి కొంత సమయం అడిగాను.. తర్వాత ఆనంద్‌గారు కం ప్లీట్ నేరేషన్ ఇచ్చారు. అది వినగానే చాలా ఆనందంగా అన్పించింది.. చేయగలననే నమ్మకం కుదిరింది.

**ఈచిత్రంలో మీ పాత్ర గురించి?**

ఇందులో భూమి అనే పాత్రలో కన్పిస్తాను.. భూమి ట్రైబల్ గర్ల్... తను ఊర్లో తనొక్కరే చదువుకున్న అమ్మాయి. చూడటానికి అందంగా అమాయకంగా కన్పిస్తుంది. తప్పుని నిలదీసే ధైర్యం ఉన్న అమ్మా యి. ఆ పాత్ర బలం సినిమా చూస్తున్నపుడు ప్రేక్షకులకు అర్థమవు తుంది.. స్వాతిముత్యం, మిడిల్‌క్లాస్ మెలొడీస్ చిత్రాల్లో గర్ల్ నెక్స్ట్‌డోర్ పాత్రల్లో కన్పించారు. ఇందులో మాత్రం గర్ల్ నెక్స్ట్ ఫారెస్ట్ పాత్ర అనాలి (నవ్వుతూ). ట్రైలర్ లో చూస్తే నాయకు ఒక యాక్షన్ సీన్ ఉంటుంది.. భూమి పాత్రలో చాలా స్ట్రెంగ్త్, పవర్ ఉంది.

**సందీప్‌కిషన్‌తో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**

సందీప్ కిషన్‌గారు అందిరినీ చాలా గౌరవంతో చూస్తారు. ప్రతిఒక్కరితో ఎంతో ఆప్యాయంగా మాట్లాడతాను.. ఆయన దయగల మనిషి. మంచి హ్యూమన్ బీయింగ్.గ్రేట్ కోస్టార్.

**ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్ నిర్మాతల గురించి?**

చాలా ప్యాషనేట్ ప్రొడ్యూసర్లు.. సినిమాను చాలా గ్రాండ్‌గా నిర్మించారు.

**మీ అప్‌కమింగ్ మూవీస్?**

ఒక మంచి ప్రాజెక్ట చేస్తున్నాను.. దాని గురించి నిర్మాతలు త్వరలో తెలియజేస్తారు. తెలుగు, తమిళ, మలయాళంలో చిత్రాలు చేశాను.

**మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ స్టయిలిష్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఈగల్.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. ఈచిత్రం ఫిబ్రవరి 9న విడుదలకానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని ఈచిత్రం విశేషాలను వెల్లడించారు.**

## కొత్త రవితేజను చూడబోతున్నారు



**మీరు చాలా కూల్‌గా కన్పిస్తున్నారు. కానీ ఈగల్ ప్రమోషనల్ కంటెంట్‌లో అంతా విధ్వంసం కన్పిస్తోంది? అసలు ఈగల్ ఎలా ఉండబోతుంది?**

ఈగల్‌కాన్సెప్ట్‌లోనే విధ్వంసం ఉంది.. ఇది లార్జర్ దేన్ లైఫ్ ఎంటర్‌టైనర్.. అతని విధ్వంసం సమాజం కోసమే.. అదేమిటనేదిప్రస్తుతానికి సస్పెన్స్. ఇందులో కథానాయకుడు పత్తిపండించే రైతులా ఉంటాడు. అయితే అతను పోరాడుతున్న సమస్య అంతర్జాతీయంగా ఉండేది.. మనకి కూడా రిలవెంట్‌ఆ ఉంటుంది. రాంబో, టెర్మినేటర్ లాంటి సినిమాలను చాలా ఎంజాయ్ చేస్తాం.. అలాంటి ఒక సినిమా తీసుకురావాలనే ప్రస్తుతం ఈగల్ అద్భుతమైన యాక్షన్ డ్రామా ఎంటర్‌టైనర్... కచ్చి తంగా ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు.

**దర్శకుడిగా రెండో సినిమా ఇంత పెద్ద యాక్షన్ చేయటం ఎలా అన్పించింది?**

నాకు మందు నుంచి యాక్షన్ సినిమాలు చేయటం ఇష్టం. అయితే కెరీర్ బిగెనింగ్‌లో కొన్ని పరిమితులు ఉంటాయి. ఇపుడు ఈగల్‌తో పూర్తిస్థాయి యాక్షన్ కమర్షియల్ సినిమా చేసే అవకాశం రావటం ఆనందంగా ఉంది.

**రవితేజకు ఈ కథ ఎపుడు చెప్పారు?**

రవితేజగారితో ధమాకా సినిమాకు కెమెరామెన్‌గా పనిచేస్తున్న సమయంలో ఈ కథ ఆయనకు చెప్పాను.. ఆయన కథ విన్న వెంటనే ఇది మంచి కమర్షియల్ సినిమా చేసేద్దాం అన్నారు.

**నాకు నచ్చిన పాత్ర చేశానని రవితేజ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో చెప్పటం ఎలా అన్పించింది?**

రవితేజగారు బ్రిలియంట్ యాక్టర్ అని అందరికీ తెలుసు.. కానీ కొన్నిసార్లు కమర్షియల్ రీజన్స్ వలన ఒకే సినిమాలో కామెడీ డ్యాన్స్ యాక్షన్ ఇలా చాలా రకాలు చేయాల్సి వస్తుంది.. .ఈగల్‌లో ఆయన ఒక క్యారెక్టర్‌లానే కన్పిస్తారు.. ఆ తేఆడ చూసే ప్రేక్షకులకు అర్థమవుతుంద.. ఇంటెన్స్‌గా ఉంటూ కూల్‌గా ఉండటం ఆయనలో డిఫరెంట్ క్వాలిటీ.

**ట్రైలర్‌లో కథ, కాన్సెప్ట్ గురించి కాస్త హింట్ కూడ ఇవ్వలేదు కదా.. స్క్రీన్‌ప్లే ప్రత్యేకంగా ప్రయత్నించారా?**

ఈ కథకు సెకండరీ కాస్ట్ చాలా ముఖ్యం. ఆ పాత్రల ద్వారా కథనాయకుడు ఎవరనే చెప్పే స్టయిల్‌ని ఎక్స్‌ప్లోర్ చేశాం. విరుమాండి, రషోమన్ విక్రమ్ తరహా శైలి ప్రయత్నించాం.. కాన్సెప్ట్ అంతా ముందే చెప్పేస్తే ఆ ఎక్సయిట్‌మెంట్ పోతుంది.. సినిమాచూశాక మీరు ట్రైలర్ చూస్తే, కాన్సెప్ట్ క్లియర్‌గా ట్రైలర్‌లోనే చెప్పామని అర్థమైపోతుంది.

**ఈసినిమాకు ఈగల్ అని పేరు పెట్టటానికి కారణం?**

ఈగల్ నాలుగు కిలోమీటర్ల ఎత్తులోఉన్నా కిందున్న రాబిట్‌ను చూడగలదు.. ఇందులో హీరోకి ఆ ఐ పవర్ ఉంది.. అలాగే ఈ పాత్రకు సినిమాలోకోడ్‌నేమ్ కూడ ఈగల్. హిందీలో కూడ ఈ పేరు పెట్టటానికి ప్రయత్నించాం. ఇదే పేరుతో అక్కడ ఓ సినిమా ఉంది. దీంతో ఈ కథలో హీరో పేరు సహదేవ్ వర్మ టైటిల్‌తో హిందీలో విడుదల చేస్తున్నాం.

**ఈచిత్రంలోమీకు సవాల్‌గా అన్పించిన అంశాలేంటి?**

ఫిల్మ్ మేకింగ్‌లో లోతుగా వెళ్లేకొలదీ సవాళ్లు ఎదరవుతూనే ఉంటాయి.. మనికి ఉన్న అనుభవంతో ఐదు రోజుల్లో ఓ సీక్వెన్స్‌ను పూర్తిచేసేస్తామని అనుకుంటాం. కానీ అనుకున్న సమయానికి ఫినిష్ కాదు. ఈగల్‌లో క్లైమాక్స్ ఎపిసోడ్‌ను వారం రోజుల్లో తీసేయొచ్చు అనుకున్నాను.. కానీ అది 17రాత్రిళ్లు పట్టింది.. దాని కోనసం అన్ని రియల్ ఎఫెక్ట్స్ ప్రయత్నించాం.. ఈ క్రమంలోదాదాపు నాలుగు వందల మంది సిబ్బందిని పెట్టాను(నవ్వుతూ) చాలా అద్భుతంగా వచ్చింది.


**పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో పనిచేయటం ఎలా అన్పిస్తుంది?**

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నాకు హోం బ్యానర్‌లా అయిపోయింద..సినిమాకు కావాల్సిన ప్రతిదీ ఒక్క ఫోన్‌కాల్‌తో సమకూర్చారు.. నిర్మాత విశ్వప్రసాద్, వివేక్ గార్లకు కృతజ్ఞతలు.

**తదుపరి ప్రాజెక్టులు?**

తేజ సజ్జతో ఓ సినిమా చేస్తున్నాను. త్వరలోనే ఆ సినిమా గురించి తెలియజేస్తాం.

# హారర్ థ్రిల్లర్ 'తిమిరం' ప్రారంభం



నూతన నిర్మాణ సంస్థలు ఎస్‌కెఎం క్రియేషన్స్ అండ్ ప్రసన్న క్రియేషన్స్ పతాకంపై ఇన్నోటివ్ కాన్సెప్ట్‌తో రూపొందనున్నహారర్ థ్రిల్లర్ తిమిరం.. చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంద.. ప్రశాంత్ గురవాన హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని రాహు ల్ అయ్యర్, ప్రసన్న , వేణుగోపాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇషా యాదవ్ కథానాయిక.. హైదరాబాద్‌లోని పరమేశ్వర రామాలయంలో చిత్రీకరణ ప్రారంభమైంది.. హీరో, హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి నిర్మాతల్లో ఒకరైన వేణుగోపాల్ స్విచ్చాన్ చేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రసాద్ క్లాప్ ఇచ్చారు.. హీరో, దర్శకుడు ప్రశాంత్ గురువాన మాట్లాడారు.. ఓ ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో సరికొత్త హారర్ థ్రిల్లర్‌గా ఈచిత్రం ఉంటుందన్నారు. కథ మీద నమ్మకంతో నిర్మాతలు నాకు ఈ అవకాశం ఇచ్చారన్నారు.. హీరోగా, దర్శకుడిగా ఇది నా తొలి చిత్రమన్నారు.. కొత్తదనంతో కూడిన ఈచిత్రం తప్పకుండా అందరికీ నచ్చుతుందని అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, రెండు షెడ్యూల్స్‌లో30 రోజుల్లో చిత్రీకరణప పూర్తిచేస్తామన్నారు. వేసవిలో ఈమూవీ రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. సీనియర్ నటి జయలలిత, పల్సర్ బైక్ రమణ తదితరులు నటిస్తున్నారు.

# 'డ్రిల్' కాన్సెప్ట్ రివీల్



డ్రీమ్ టీమ్ బ్యానర్‌పై, దర్శక, నిర్మాత, కథానాయకుడు హరనాథ్ పొలిచెర్ల చేసిన క్రైమ్ థ్రిల్లర్ మూవీ డ్రిల్.. కారుణ్య చౌదరి హీరోయిన్.. భవ్య, నిషిగంధ ప్రధాన పాత్రల్లో తనికెళ్ల భరణి, రఘుబాబు, జెమినీ సురేష్, కోటేశ్వరరావు తదితరులు నటిస్తున్నారు.. డ్రిల్ మూవీ అన్ని కార్యక్ర మాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి 16న గ్రాండ్‌గా ప్రేక్షకులముందుకు వస్తున్న సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు. అనంతరం ముఖ్యఅతిథి ఆర్పీ పట్నాయక్, హీరో దర్శక నిర్మాత హరనాథ్ పొలిచెర్ల, జెమినీ సురేష్, హీరోయిన్‌కారుణ్యచౌదరి తదితరులు మాట్లాడారు.

# 'సోలో బాయ్' టైటిల్, ఫస్ట్‌లుక్



బిగ్‌బాస్ సీజన్7 ఫేమ్ గౌతమ్ కృష్ణ, శ్వేతా అవాస్తి, రమ్య పసుపులేటి లీడ్‌రోల్స్‌లో నటిస్తున్న చిత్రం సోలోబాయ్.. ఈసినిమాను సెవెన్‌హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సెవెన్‌హిల్స్ సతీష్ నిర్మించారు. దర్శకుడు పి.నవీన్‌కుమార్ దర్శకత్వం వహించారు. ఈసినిమా టైటిల్ అనౌన్స్‌మెంట్, ఫస్ట్‌లుక్ పోస్టర్ వేడుకను ఘనంగా నిర్వహించారు. నిర్మాత సెవెల్ హిల్స్ సతీష్ మాట్లాడుతూ, ఈ జనరేషన్ ఆడియెన్స్ చూడాల్సిన సినిమా అన్నారు. వాళ్లకు ఈజీగా కనెక్ట్ అయ్యే అంశాలుంటాయన్నారు. రెండు పాటలు మినహా షూటింగ్ పూర్తయిందన్నారు. ఈసినిమాతో గౌతమ్‌కృష్ణ మళ్లీ మీ ముందుకు వస్తున్నాడని అన్నారు. త్వరలో టీజర్, ట్రైలర్‌ను విడుదల చేస్తామన్నారు..ఈసినిమాను ఆదరించి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో గౌతమ్‌కృష్ణ, దర్శకుడు పి.నవీన్‌కుమార్ తదితరులు మాట్లాడారు.



# ఈతరం బ్యాటర్లలో వాళ్లిద్దరే భేష్!

## ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీలపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్ ప్రశంసలు కురిపించాడు. ఈ తరం ఆటగాళ్లలో ఈ ఇద్దరూ ఉత్తమ బ్యాటర్లని కొనియాడారు. వారు సాధించిన ఘనతలే ఈ విషయాన్ని తెలియ జేస్తాయన్నాడు. భారత్‌వర్సెస్ ఇంగ్లండ్‌మధ్య జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లకు కోహ్లీ దూరం అయ్యాడు. తొలిటెస్ట్‌లో ఇంగ్లండ్ విజయం సాధించగా రెండో టెస్ట్‌లోభారత్ గెలిచింది. మూడోట ఎస్ట్‌ఫిబ్రవరి 15నుంచి రాజ్‌కోట్ వేదికగా జరగనుంది. ఈ క్రమంలో జోరూట్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. టెస్ట్‌సిరీస్‌లోభారత్ కూడా దూకుడుగా ఉంది. కోహ్లీ జట్టులో లేకపోయినా టీమిండియా బలంగానే ఉంది. ఈతరం క్రికెటర్‌లలోకోహ్లీ, రోహిత్ ఉత్తమ ప్లేయర్లు. అందులో ఎలాంటి సందేహంలేదు. వారు సాధించిన ఘనతలే వీటిని సూచిస్తాయన్నాడు. సీనియర్ ఆటగాళ్లయిన ఈ ఇద్దరూ మిగిలినవారికి స్ఫూర్తినిస్తారన్నాడు. భారీ స్కోర్లుచేయకుండా ఆపేందుకు మావ్యూహాలుంటాయని, త్వరగా ఔట్‌చేస్తేనే దాదాపు మాకు మ్యాచ్‌పై పట్టు ఉంటుందని, ఒక్కోసారి వాళ్లిద్దరూ క్రీజులో ఉంటే ఆపడం చాలాకష్టమేనని జోరూట్‌చెప్పాడు. ఇక మూడో టెస్ట్‌తోపాటు నాలుగోటెస్ట్‌కు కూడా కోహ్లీ దూరంగా ఉంటాడన్నది తెలిసిందే. రెండో బిడ్డకు తండ్రి అవుతున్నందున కోహ్లీ తన కుటుంబంతో గడపాలనే నిర్ణయించుకున్నాడు.

## ఇంగ్లండ్ సిరీస్‌లో అయ్యర్‌కు గడ్డుకాలం!



**ముంబయి:** భారత జట్టు స్టార్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్ కెరీర్‌లో గడ్డుకాలం ఎదుర్కొంటున్నాడు. పునరాగమనం తర్వాత ఆసియాకప్‌లో చెలరేగిన అయ్యర్ టెస్టుల్లో మాత్రం అదేజోరుచూపలేకపోతున్నాడు. స్పిన్ స్పెషలిస్టుగా ముద్రపడిన ఈ యంగ్‌స్టర్ వరుసగా నాలుగు టెస్టుల్లో కనీసం ఒక్క అర్ధసెంచరీకూడా కొట్టలేకపోయాడు. దాంతో ఇంగ్లండ్‌తో చివరిమూడు టెస్టుల్లో ఆతడిపై వేటు పడనుంది. వన్డేల్లో దంచి కొడుతున్న అయ్యర్ టెస్టుల్లో మాత్రం తేలిపోతున్నాడు. దక్షిణాఫ్రికా పర్యటన వైఫల్యాన్ని ఇంగ్లండ్ సిరీస్‌లోనూ కొనసాగిస్తూ నిరాశపరుస్తున్నాడు. అయ్యర్ ఇప్పటివరకూ ఎనిమిది ఇన్నింగ్స్‌లో వరుసగా 31,6,0,4 నాటౌట్‌గా నిలిచాడు. 35,12,27,29రన్స్ సాధించాడు. దాంతో ఆతడిపై వేటు వేయాలనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంగ్లండ్‌తో రెండు టెస్టులు ముగియడంతో ఇతర మూడు టెస్టులకు బిసిసిఐ ప్రకటించిన స్క్వాడ్‌లో అయనయర్‌స్థానంలో ఎవరిని ఎంపికచేస్తారో చూడాలి. కోహ్లీ సిరీస్‌మొత్తం దూరం అవుతాడన్న వార్తల్లో రజత్‌పటీదార్‌కు మరొక మ్యాచ్ ఆడేఛాన్స్ ఉంది. గాయం కారణంగా దూరం అయిన కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజాలు ఫిట్‌నెస్‌సాధిస్తే భారత్‌కు బ్యాటింగ్ కష్టాలు తప్పినట్లే. ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్, ఇంగ్లండ్‌లు చెరొక మ్యాచ్‌గెలిచాయి. కీలకమైన మూడో టెస్టు రాజ్‌కోట్‌లో ఈనెల 15వ తేదీ జరుగుతుంది.





## బుమ్రా,ఆండర్సన్‌లు అద్భుత పేసర్లు!

**న్యూఢిల్లీ:** ఇండియన్‌బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఒక అసాధారణ క్రికెటర్ అని రెండో టెస్టులో భారత్; ఇంగ్లండ్‌ప్రధానపేసర్లు ఇద్దరూ చెలరేగిపోఎయారని ఆసీస్ మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్ పేర్కొన్నాడు. బ్యాటింగ్ పిచ్‌పై పేసర్లకు పెద్దగా సహకారం లేనిపరిస్థితుల్లోను 14 వికెట్లు తీయడం ఆశ్చర్యమేనన్నాడు. బుమ్రాగురించి ప్రత్యేకించి చెప్పడానికి మాటలు రావడంలేదని, అతడొక అసాధారణ బౌలర్ అన్నాడు. కేవలం పేస్ బౌలింగ్‌లోనే తన నైపుణ్యం కనిపించడం కాకుంబా బంతిని స్వింగ్‌చేయడంలో దిట్ట అన్నాడు. స్పిన్‌పిచ్‌పైనా రివర్స్ స్వింగ్ రాబట్టి వికెట్లు తీసాడని క్లార్క్ చెప్పాడు. పేస్‌బౌలర్లలో ఒకవయసు వచ్చాక పేస్ తగ్గుతుందని, అలాగే బౌలింగ్ వేసే సామర్థ్యం కూడా కుంటుపడుతుందని, కానీ 41 ఏళ్ల ఆండర్సన్‌మాత్రం ఇప్పటికీ ఉత్సాహంగా బంతులను సంధించడం అభినందనీయం అన్నాడు.
రెండో టెస్టులో దాదాపు 35 ఓవర్లు బౌలింగ్ వేసాడని, ఆతడి కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలను చవిచూసాడన్నాడు. గాయాలబారిన పడినా ఆండర్సన్ బౌలింగ్ దూకుడు ఏమాత్రతం తగ్గలేదని,అ ందుకే ఆతడు ఎంతకాలం ఆడాలనిభావిస్తాడో అప్పటివరకూ కొనసాగాలని ఇంగ్లండ్ తరపునచాలా రికార్డులు సాధించాడని మైకెల్ క్లార్క్ అన్నాడు. బెన్‌స్టోక్స్, బ్రెండన్ మెక్‌కల్లమ్‌కూడా సీనియర్ బౌలర్లకు స్వేచ్ఛనీయాలని సూచించాడు.

## ఐపిఎల్‌కు స్నేహితుడి బ్యాట్‌తో ధోనీ ప్రాక్టీస్


**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2024కోసం ఎంఎస్‌ధోనీ సిద్ధం అవుతున్నాడు. ప్రస్తుతం ఆతడు నెట్‌ప్రా క్టీస్‌లో ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కో లు పలికిన తర్వాత కేవలం ఐపిఎల్‌కే పరిమి తమైన సంగతి తెలిసిందే. కెప్టెన్‌కూల్‌మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుని ఇటీవలే కోలుకున్నా డు. ఇపుడు సాధన ప్రారంభించాడు. ప్రైమ్ స్పోర్ట్స్ అనే స్టిక్కర్ ఉన్న బ్యాట్‌తో ధోనీ నెట్స్ లోప్రాక్టీస్‌చేస్తున్నాడు. దీనితో అభిమానులు ఆకంపెనీ గురించి వెతికే పనిలో పడానడరు. తన చిన్ననాటి స్నేహితుడు పరమ్‌జిత్‌సింగ్‌కు చెందిన స్పోర్ట్స్ షాప్‌ను ధోనీ ప్రమోట్‌చేస్తున్నట్లు తేలింది. కెరీర్‌ప్రారంభంలో ఆతడికి తన స్నేహితులు ఎంతగానో సహకరించారు. తరచూ వారిగురించి ధోనీ చెపుతూ ధోనీ చెపుతుండేవాడు. ఇటీవల చాలాసమయం స్నేహితులతోనే గడిపిన ఫోటోలను షేర్‌చేసుకున్నాడు. 2016లోఒ ధోనీపై వచ్చిన సినిమాలోనూ వారి స్నేహబంధానిన చక్కగాచూపించారు. గత ఏడాది సీఎస్కేను విజయపథంలో నడిపించిన దోనీ మళ్లీఛాంపియన్‌గా నిలపాలనే లక్ష్యంతో బరిలోకి వస్తున్నాడు.





## ఇండియన్ వెల్స్‌కోసం టెన్నిస్‌స్టార్లు పోటీ!





**కాలిఫోర్నియా:** స్టార్ టెన్నిస్ ఆటగాళ్ల నొవాక్ జకోవిచ్, రఫెల్ నాదల్‌లు ఒక మెగా టోర్నీకి సిద్ధం అవుతున్నారు. ఆస్ట్రేలియా ఓపెన్‌లో టైటిల్‌పోరుకు ముందే ఇంటిదారిపట్టిన ఈ ఇద్దరూ ఇండియన్ వెల్స్ మాస్టర్ టోర్నమెంట్‌లో బరిలోకిదిగుతున్నారు. ఆస్ట్రేలియా ఓపెన్ విజేత జన్నిక్ సిన్నర్;యువకెరటం కార్లోస్ అలనకరాజ్‌లు వీరికి గట్టిపోటీ ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. మహిళల విభాగంలో ఆసీస్ ఓపెన్ ఛాంపియన్ అరినా సబలెంక, ఇగా స్వియాటెక్‌లు ఫేవరేట్లుగాపోటీ పడుతున్నారు. ఇండియన్ వెల్స్ టోర్నీ మార్చి 3నుంచి 17వ తేదీవరకూ కాలిఫోర్నియాలో జరుగుతుంది. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో చెలరేగుతాడనుకున్న నాదల్‌గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే వైదొలిగాడు. ప్రస్తుతం స్వదేశంలో కోలుకుంటున్న ఆతడు మళ్లీ రాకెట్ పట్టనున్నాడు. దోహాలో ఫిబ్రవరి 19న జరిగే ఏటిపి 250 టోర్నీలో నాదల్ ఆడనున్నాడు. మరోవైపు ఇటలీ యువకెరటం జన్నిక్ సిన్నర్‌చేతిలో సెమిఫైనల్‌లో కంగుతిన్న జకో విజయంతో టోర్నీని అరంభించాలన్న కసితో ఉన్నాడు. ఇండియన్ వెల్స్‌లో జకెఓవిచ్‌కు మంచి రికార్డు ఉంది. ఆతడు ఆరుసార్లు ఛాంపియన్‌గా నిలిచాడు. అయితే సిన్నర్, అలనకరాజ్‌లు బరిలోకి దిగుతుండటంతో ఈసారి టైటిల్ ఎవరు సాధిస్తారన్న ప్రశ్న నడుస్తోంది.

## టి20ప్రపంచకప్‌కు ఆరోన్‌ఫిచ్ టీమ్ ఎలెవెన్ ఇదే!



**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌కోసం వెస్టిండీస్, అమెరికా సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. జూన్‌ఒకటవ తేదీనుంచి ఈ మెగాటోర్నీ ఆరంభం అవుతోంది. అయితే ఈక్రికెట్ మహాసంగ్రామానికి ఇంకా నాలుగునెలల వ్యవధి ఉన్నప్పటికీ మాజీక్రికెటర్లు అంచనాలు, అభిప్రాయలు ఇప్పటినుంచే మొదలెట్టేసారు. తాజాగా ఆసీస్ మాజీ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ టి20 ప్రపంచకప్‌కు తమ జట్టు ప్లేయింగ్ ఎలెవెన్‌ను ఎంపికచేసారు. పొట్టి వరల్డ్‌కప్‌లో భాగం అయ్యే ఆసీస్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఓపెనర్లుగా డేవిడ్‌వార్నర్, ట్రావిస్ హెడ్‌ను ఎంపికచేసిన ఫించ్ స్టార్ ఆటగాడు స్టీవ్‌స్మిత్‌కు తుదిజట్టులో చోటివ్వలేదు. ఫస్ట్ సెకెండ్ డైన్‌లో మిచెల్‌మార్ష్,గ్లెన్ మాక్స్‌వెల్‌కు చోటిచారు. పిచ్‌పరిస్థితులను బట్టి మార్కస్ స్టొయినిస్, మాత్యూ షార్ట్‌లో ఒకరికి ఛాన్స్ ఇవ్వాలని ఫించ్ అన్నాడు. వికెట్‌కీపర్‌గా జోష్ ఇంగ్లిష్ ఫినిషర్‌గా యువ ఆటగాడు టిమ్‌డేవిడ్‌కు చెఓటిచ్చాడు. ఇక పేసర్ల కోఎటాలో పాట్ కమిన్స్, మిచెల్‌స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్‌లకు చోటు దక్కింది. స్పెషలిస్టు స్పిన్నర్ల కోటాలో ఆడమ్ జంపా ఒక్కడికే చోటు దక్కింది.

# వాణిజ్యం

## 100 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి అదానీ

**ముంబై, ఫిబ్రవరి 8:** అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ మళ్లీ 100 బిలియన్ డాలర్ల సంపద కలిగిన ధన వంతుల జాబితాలో చేరారు. గతేడాది హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత ఆయన సంపద భారీగా కుంగిన విషయం విదితమే. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ జాబితాలో 101 బిలియన్ డాలర్లతో ప్రస్తుతం 12వ స్థానంలో కొనసాగుతున్నారు. గతవారం అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పుంజుకున్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ఏకంగా 130 శాతం వరకు లాభపడింది. ఈ వారంలోనూ ఆ ర్యాలీ కొనసాగుతోంది. 2022లో 150 బిలియన్ డాలర్ల వద్ద గౌతమ్ అదానీ సంపద గరిష్టస్థాయికి చేరుకుంది. అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి. ఆయన సంపద దాదాపు 37.7 బిలియన్ డాలర్లకు పడిపోయింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ల జాబితాలో తొలి 25 మందిలో స్థానం కోల్పోయారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన అదానీ గ్రూప్ ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపడం కోసం పలు చర్యలు చేపట్టింది. రుణ వాయిదాలను ముందస్తుగానే చెల్లించింది. కొత్తగా నిధులను సమీకరించుకుంది. మరోవైపు తమ దర్యాప్తులో హిండెన్‌బర్గ్ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లభించలేదని సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ తేల్చింది. మరోవైపు ఇదే విషయంపై దృష్టిపెట్టిన సెబి 22 అంశాల్లో దర్యాప్తు పూర్తిచేసింది., మరో రెండు అంశాలపై విచారణకు ఆదేశించాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు నిరాకరించింది. సెబి దర్యాప్తుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ అదనపు చర్యలు అవసరం లేదని తేల్చి చెప్పింది. ఈ పరిణామాలతో షేర్లు భారీగా పుంజుకున్నాయి.



## వడ్డీరేట్లు యధాతథం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) రెపోరేట్లను 6.5శాతం వద్ద యధాతథంగా ఉంచింది. ఈ సారి కూడా వడ్డీ రేట్లు యధాతథంగా ఉంటాయని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వివరించారు. రెపో రేటును యధాతథంగా ఉంచడం ఇది వరుసగా ఐదోసారి. అందురూ ఊహించినట్లు ఆర్‌బిఐ నిర్ణయం తీసుకుంది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నేతృత్వంలోని ద్రవ్య విధాన కమిటీ ఫిబ్రవరి 6 నుంచి సమావేశాలు నిర్వహించింది. ఈ సమావేశాలు ఫిబ్రవరి 8న ముగిసాయి. సమావేశ వివరాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాకు వివరించారు. చివరిగా రెపో రేటును ఫిబ్రవరి 2023లో పెంచారు. 6.25 నుంచి 6.5శాతానికి పెంచారు. 'సకాలంలో, స్థిరమైన పద్ధతిలో ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తగ్గించాలనే మా నిబద్ధతను మేము పునరుద్ఘాటిస్తున్నాము' అని ఆర్‌బిఐ గవర్నర్ చెప్పారు. రెపోరేటు అనేది బ్యాంకులకు ఆర్‌బిఐ స్వల్పకాలిక నిధులను ఇచ్చే రేటు. దీనిపై ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుంటుంది. రిటైల్ ద్రవ్యోల్బణం ఇప్పటికీ మధ్యకాలిక లక్ష్యం 4 శాతం కంటే ఎక్కువగా ఉన్నందున ఎంపిసి రేటు నిర్ణయంలో ఆశ్చర్యం లేదని శక్తికాంత దాస్ అన్నారు. భారతదేశ ప్రధాన రిటైల్ ద్రవ్యోల్బణం డిసెంబరులో నాలుగు నెలల గరిష్టస్థాయి 5.69 శాతానికి చేరుకుందని చెప్పారు. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్, ఒక ప్రైవేట్ టెలివిజన్ ఛానెల్‌తో ఇంటరాక్షన్ సందర్భంగా, రేటు తగ్గింపు తక్షణ పరిశీలనలో లేదని తెలిపారు. 'ఈ సమయంలో, రేటు తగ్గింపు అంశం మా టేబుల్‌పై లేదు, అది చర్చలో కూడా లేదు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తీసుకురావడానికి, ద్రవ్యోల్బణాన్ని చురుకుగా కొనసాగించడమే మా దృష్టి అని గవర్నర్ పేర్కొన్నారు.



## మ్యాన్‌కైండ్ ఫార్మా షేర్ల ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 8:** మ్యాన్‌కైండ్ ఫార్మాకు సంబంధించి ఫిబ్రవరి 8న 24 బ్లాక్ డీల్స్‌లో దాదాపు 6.49 మిలియన్ షేర్లు అంటే 1.62శాతం వాటా మారిందని ఒక నివేదిక వెల్లడించింది. డీల్‌కు సంబంధించిన కొనుగోలు దారులు ఎవరు అనేది తెలియరాలేదు. మ్యాన్‌కైండ్ ఫార్మా ప్రమోటర్లు శీతల్ అరోరా, అర్జున్ జునేజా, పూజ జునేజా కనీస పబ్లిక్ షేర్‌హోల్డింగ్ అవసరాలకు అనుగుణంగా కంపెనీలో 1.62శాతం వాటాను విక్రయించాలని నిర్ణయించుకున్నట్లు మనీకంట్రోల్ తెలిపింది. మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అన్ని లిస్టెడ్ సంస్థలు కనీసం 25శాతం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ ఉండేలా చూసుకోవాలి. ఈ బ్లాక్ డీల్‌లో ఒక్కో షేరుకు రూ.2,050ఫ్లోర్‌ధరతో దాదాపు రూ.1,330 కోట్లకు విక్రయించినట్లు తెలుస్తోంది. కోటాక్ మహీంద్రా కేపిటల్, ఐఐఎఫ్‌ఎల్ కేపిటల్ ఈ ఒప్పందంలో సలహాదారులుగా వ్యవహరించాయి. గత ఆరు నెలల్లో మ్యాన్‌కైండ్ ఫార్మా స్టాక్ దాదాపు 20శాతం పెరిగింది. ఫిబ్రవరి 7 నాటికి మొత్తం ప్రమోటర్, ప్రమోటర్ గ్రూప్ షేర్ హోల్డింగ్ కంపెనీ మొత్తం పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ కేపిటల్‌లో 76.5శాతంగా ఉంది. విక్రయం పూర్తయిన తర్వాత, రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం కంపెనీలో మొత్తం ప్రమోటర్, ప్రమోటర్ గ్రూప్ షేర్ హోల్డింగ్ ఇప్పుడు 74.88 శాతానికి తగ్గింది. ప్రస్తుతానికి శీతల్ అరోరా కంపెనీలో 5.27శాతం వాటాను కలిగి ఉండగా, అర్జున్‌కు 2.64శాతం, పూజ జునేజాకు 3.45 శాతం వాటాలున్నాయి.



## డిజిటల్ చెల్లింపుల ధ్రువీకరణకు కొత్త వ్యవస్థ: ఆర్‌బిఐ

**ముంబై, ఫిబ్రవరి 8:** ఏదైనా ఆన్‌లైన్ లావాదేవీ చేసినప్పుడు ఆ పేమెంట్‌ను ధ్రువీకరించడానికి ఓటిపిని వినియోగిస్తుంటాం. దాదాపు అన్నిబ్యాంకులూ ఈవిధానాన్నే అనుసరిస్తున్నాయి. అయితే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా త్వరలో డిజిటల్ చెల్లింపుల ధ్రువీకరణకు మరో కొత్త మెకానిజాన్ని అందుబాటులోకి తేనుంది. డిజిటల్ చెల్లింపుల విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా, ఈ తరహా చెల్లింపులకు మరింత భద్రత కల్పించే ఉద్దేశంతో ఈవిధానాన్ని తీసుకు రానున్నారు. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాల వెల్లడి సందర్భంగా ఆర్‌బిఐ గవర్నర్ ఈ విషయాన్ని తెలియచేశారు. డిజిటల్ చెల్లింపులకు కొన్నేళ్లుగా ఆర్‌బిఐ ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యంగా ఈ తరహా లావాదేవీల భద్రత కోసం అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్‌అథంటికేషన్‌ను బ్యాంకులకు సూచించింది. దీంతో చాలా వరకు బ్యాంకులు ఓటిపి ఆధారిత విధానాన్ని అనుసరిస్తున్నాయి. అయితే సాంకేతికతవృద్ధి చెందుతున్న వేళ పలు ప్రత్యామ్నాయ విధానాలు అందుబాటులోకి వచ్చాయని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపులకు మరింత భద్రత తీసుకొచ్చేందుకు గానూ విధిగా అనుసరించేలా కొత్త ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకొస్తామని చెప్పారు. దీనికి సంబంధించి విడిగా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. డిజిటల్ లావాదేవీలు జరపడానికి ఓటిపికి ప్రత్యామ్నాయ విధానాలను సూచించొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సెన్సెక్స్, నిఫ్టీలకు ఆర్‌బిఐ ఎఫెక్ట్..

### వడ్డీరేట్లపై ఆర్‌బిఐ వ్యాఖ్యలే మూలం

**ముంబై, ఫిబ్రవరి 8:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పరపతి విధాన నిర్ణయాల ప్రభావంతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఊహించినట్లుగానే మరోసారి వడ్డీరేట్లను ఉంచినప్పటికీ, ద్రవ్యోల్బణం విషయంలో గవర్నర్ శక్తికాంత దాస్ చేసిన వ్యాఖ్యలు ఇన్వెస్టర్లను మెప్పించలేదు. ఆర్‌బిఐ నిర్దేశించుకున్న లక్ష్యమైన 4శాతంపైన ద్రవ్యోల్బణం ఉందని చెబుతూనే, వడ్డీరేట్ల తగ్గింపు ఇప్పట్లో ఉండబోదన్న సంకేతాలిచ్చారు. దీంతో బ్యాంకు, ఆటో షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. చివరికి సెన్సెక్స్ 723.57పాయింట్ల నష్టంతో 71,428.43 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 212.55 పాయింట్లు క్షీణించి 21,717.95 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగి సాయి. ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.95 రూపాయలుగా ఉంది.

## ఎడ్‌టెక్ కంపెనీకి లా ట్రిబ్యునల్ నోటీసులు..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఫ్రాన్స్ కంపెనీ పిటీషన్ దాఖలు చేయడంతో బైజూస్ సంస్థ తాజాగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్ (ఎన్‌సిఎల్‌టి) నోటీసులు అందుకుంది. ఫ్రాన్స్‌కు చెందిన టెలీపెర్ఫార్మెన్స్ బిజినెస్ సర్వీసెస్ పిటీషన్ వేయడంతో బైజూస్‌కు నేషనల్ కంపెనీ లాట్రిబ్యునల్ నోటీసులు ఇష్యూ చేసింది. బైజూస్ ఎడ్‌టెక్ కంపెనీ రూ.4 కోట్లు అప్పు పడిందని, దాన్ని తిరిగి చెల్లించడం లేదని ఈ పిటీషన్‌లో టెలీపెర్ఫార్మెన్స్ బిజినెస్ పేర్కొంది. నిబంధనల ప్రకారం నోటీసులపై బైజూస్ రెండు వారాల్లో స్పందించాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా, టెలీపెర్ఫార్మెన్స్‌తో పాటు ఇతర కొన్ని ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలతో 2022 మధ్య వరకు బైజూస్ వ్యాపారం చేసింది. ఈ కంపెనీలు బైజూస్‌కు కాలింగ్ ఏజెంట్‌ల సేవలందించేవి. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా టెలీపెర్ఫార్మెన్స్, కోజెంట్ బైజూస్‌కు నిధులు నిలిపివేసినట్లు తెలిసింది. వడ్డీరేట్లు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు బైజూస్ అమెరికా విభాగం ఆల్ఫా 2021లో టెర్మ్‌లోన్ బీ తీసుకుంది. అయితే కంపెనీ500మిలియన్ డాలర్ల మొత్తాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఇతరఅనుబంధ సంస్థలకు బదలాయించిందని, రుణ చెల్లింపులను వేగవంతం చేయాలని రుణదాతలు అమెరికాలోని డెలావేర్ కోర్టును గతంలో ఆశ్రయించిన విషయం విదితమే. దీన్ని న్యాయస్థానంలో సవాలు చేసిన బైజూస్, రుణ దాతలతో వివాదాన్ని పరిష్కరించుకునే ప్రయత్నాల్లో ఉంది.





## నిరంతర ఉల్లంఘనల వల్లే పేటిఎంపై ఆంక్షలు: ఆర్‌బిఐ

**ముంబై, ఫిబ్రవరి 8:** పేటిఎం వ్యవహారంపై ఆర్‌బిఐ తొలిసారి స్పందించింది. ఈ విషయంలో వ్యవస్థాగతంగా ఎలాంటి లోపాలు లేవని, కేవలం తరచూ నిబంధనలను ఉల్లంఘించటం వల్లే చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. అయితే ఏ విషయంలో నిబంధనలను పాటించలేదనేది చెప్పడానికి మాత్రం నిరాకరించారు. ఆర్‌బిఐ బాధ్యతాయుత నియంత్రణ సంస్థ అని దాస్ అన్నారు. వివిధ కంపెనీలతో పరస్పర అవగాహనతో పనిచేస్తుందని తెలిపారు. నిబంధనలు అమలు చేయడానికి తగినంత సమయం ఇస్తామని చెప్పారు. సమస్య తీవ్రతను బట్టే చర్యలు ఉంటాయని తెలిపారు. వ్యవస్థాగత స్థిరత్వం, కస్టమర్ల ప్రయోజనాల పరిరక్షణ కోసమే పేటిఎంపై ఆంక్షలు విధించామని చెప్పారు. ఆర్థిక రంగంలో వచ్చే వినూత్న ఆవిష్కరణలకు మద్దతునివ్వడానికి ఆర్‌బిఐ ఎప్పుడూ కట్టుబడి ఉందని, దాంట్లో ఎలాంటి అనుమానం లేదని దాస్ స్పష్టం చేశారు. పేటిఎం విషయంలో వివిధ వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని, త్వరలోనే వాటికి సమాధానాలు చెబుతామని వెల్లడించారు. ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో పేటిఎంకు చెందిన వివిధ వ్యాపార సంస్థలపై నియంత్రణ సంస్థలు దృష్టిసారించాయి. వివిధ అంశాల్లో నిబంధనలను పాటిస్తున్నాయా, లేదా అని తనిఖీ చేస్తున్నాయి. తాజాగా ఈ సంస్థకు చెందిన వెల్త్ మేనేజ్‌మెంట్ విభాగం 'పేటిఎం మనీ'పై 'సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్' సమీక్ష ప్రారంభించింది. కెవైసి నిబంధనలేమైనా ఉల్లంఘించిదేమో పరిశీలిస్తోంది. రెండో రోజు విరామం తర్వాత పేటిఎం షేర్లు మళ్లీ గురువారం నష్టాల్లోకి జారుకున్నాయి. బిఎస్‌ఇలో 9.99 శాతం క్షీణించి రూ.447.10 వద్ద లోయర్ సర్క్యూట్‌కి చేరాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.28,300 కోట్లకు పడిపోయింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14